Sri A. Madhava Rao :- That can be only seen from the press report, Sir.

Mr. Speaker :- Let him read that press report.

Sri K. Govinda Rao :- The Press report says :

"The P. T. I. adds : 'The Court granted on usual terms interim stay against recovery of further tax from the petitioners under the impugned Act".

Sri A. Madhava Rao :- The matter is contested on the ground that the Act itself is invalid.

Mr. Speaker :- That is what the party affected says. They may make a number of allegations. But I am, at this stage, concerned only with the order of stay given by the Supreme Court. The Supreme Court has directed that the recovery of tax shall not be made. That is all. To that extent, they granted stay...

Sri A. Madhava Rao :- If I am not inconveniencing ..

Mr. Speaker :- Certainly not.

Sri A. Madhava Rao :- I wish to make one submission. A nt was raised that the original enactment itself was invalid. It ; on that ground that stay was granted.

Mr. Speaker :- He is going too far. They have not given / finding that the original Act was invalid.

Sri A. Madhava Rao :- Once that finding is given, there is question of appeal at all.

Mr. Speaker :- Interim stay is given. It does not mean at the Court has given any finding or presumed a certain thing to : illegal. It does not mean that. Pending final decision of the Court, iey gave a certain interim order. No finding has been given. No ɔinion has been expressed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, సుప్రీంకోర్టు Interim stay rder యిచ్చిన తరువాత దానిని affect చేయడానికి మనం లెజిస్లేషను తీసుకువస్తే ారికిఉన్న అధికారానికి విరుద్ధముగా తీసుకువచ్చినట్లుకాదా ?

Mr. Speaker :- This House has nothing to do with that stay ›rder. It is for the Government to obey that order or carry out that ›rder of the Supreme Court. It is for them not to collect the tax as :ontemplated in that order. But so far as this House is concerned, the Supreme Court has not given any finding or expressed any ɔpinion.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇక్కడ ఉన్న పాయింటు యేమిటంటే అర్డినెన్సు యెందుకు తీసుకు వచ్చారు ?

They went to the Supreme Court. They find some difficulty on account of the stay order.
స్టే ఆర్డరు ప్రకారం గవర్నమెంటు హాండ్సు పై అయిపోయినవి. వాటిని యాజ్ చేసుకొనడానికి వారికి అట్లా ఉండగా యితరులనుండి వసూలు చేసుకోనడానికి ప్రయత్నం చేశారు. సుప్రీంకోర్టు యేదయితే స్టే యిచ్చిందో దానిని disobey చేస్తున్నామన్నమాట.

Mr. Speaker :-There is no question of defying that order of the Supreme Court at all. Government shall not collect as long as that order is in force.

శ్రీ పి. తిమ్మారెడ్డి ;—అధ్యక్షా, 19 ఫ్యాక్టరీలు పేచేస్తే ఒక్క ఫ్యాక్టరీ 15 లక్షలు 64-65 నుండి యివ్వకుండా డిలేయింగు టాక్టిక్సు అనుసరిస్తున్నారు. ముందు హైకోర్టుకు పోయినారు వసూలు చేయకుండా స్టే చేయాలన్నారు. హైకోర్టు అవకాశం యివ్వలేదు. సుప్రీంకోర్టుకు పోయినారు. మన హైకోర్టు రిఫరుచేసినట్లు ఉంది. 5 లక్షలరూపాయలు కట్టినారు. గవర్నమెంటుకి న్యాయంగా రావలసిన

డబ్బును కట్టకుండా సైము గెయిన్ చేయదానికి ఆ ఫ్యాక్టరీవారు బాధలుపడుతున్నప్పుడు గౌరవసభ్యులు వారిని సపోర్టుచేయడం బాగులేదు.

Sri Vavilala Gopalakrishnaiah :- It is absolutely wrong. వారికి ఆ భయం అక్కరలేదు. మొత్తం వసూలుచేయాలని చెబుతాము. కాని రీగలుగా వసూలు చేయాలని అంటున్నాము. సుప్రీంకోర్టును సబ్కాంటెంటు చేయదానికి తెచ్చినట్లు అర్థం అవుతుంది.

Mr. Speaker :- Why is he thinking like that ? One ordinance was issued. Is it not ?

Sri P. Thimma Reddy :- Those dues are not under this ordinance.

Mr. Speaker :- Another thing I am told is this is with regard to Khandasari sugar factory. The other one is with regard to sugar factories.

శ్రీ టి. నాగిరెడ్డి : ...జడ్జిమెంటులో యే క్లాజునైతే యింప్లిమెంటు చేయవద్దని అన్నారో ఆ క్లాజునే extend చేస్తున్నాము.

Mr. Speaker :- The Sugar Factories Act is entirely different from the present Bill, I suppose.

Sri T. Nagi Reddy :—The Act is the same. We are amending that particular section which is now covered under stay order. That particular section in the same Act is sought to be amended now so as to add a few more sugar factories within its purview. That is what the amending Bill seeks to do.
Ofeourse, authority ఉందా లేదా ఆ order మనకు apply అవుతుందా లేదా అనే టటువంటిది legal point of view కాకపోవచ్చు, కావచ్చు. As legislators here our duty should be .... కాని యిక్కడ లెజిస్లేటర్సుగా మనం దీనిని పాసు చేసి, యింటరిం స్టే ఆర్డర్సు యిచ్చిన తరువాత పాసుచేసినదానిని మరల జడ్జిమెంటు సందర్భంలో కొట్టివేస్తే అప్పుడు మనం బాధపడేదానికంటె రెండుమూడు నెలలు వెయిటుచేసి వచ్చే అసెంబ్లీ సెషనులో తీసుకువస్తే వచ్చిన నష్టం ఏమిటి ?

Why be in a hurry? Is the Government going to be in such a crisis that if it is not passed here and now, there is going to be a huge volconic explosion either here or outside.

*Sri Vavilala Gopalakrishnaiah:*–The Andhra Pradesh Khandesari, Sugar (amended) Licencing order 1963 లో Rule 125 of Defence of India Rules క్రింద చేశారు. చేసిన తరువాత వసూలు చేసినప్పుడు యిబ్బంది వచ్చింది. ఖండసారికే కాకుండా షుగరుకేనుకు కూడా సంబంధం పెట్టడంవల్ల దానిని మెవాయిడు చేయడానికి హైకోర్టుకు వెళ్ళారు. వారిదగ్గర వసూలుచేయడానికి హక్కు సంపాదించి పూర్తిగా వసూలుచేయండని చెబుతున్నాను. తరువాత ఆంధ్ర ప్రదేశ ఖండసారి, షుగరు అమెండింగు లైసెన్సింగు ఆర్డరు 1966 షుగరుకేను కంట్రోలు ఆర్డరు తీసుకువచ్చారు. దానిని డిఫెన్సు ఆఫ్ ఇండియా అక్టుక్రింద రాలేదు. ఇంకొక

ఆర్డరు చేశారు. దాని ఫలితం ఏమిటంటే సుప్రీంకోర్టుకు వెళ్ళారు. వెళ్ళినప్పుడు యేమయినది? ఖండసారిమీద పెట్టుకొనడానికి వీలులేదన్నారు. దానిని అట్లాగే ఉంచి వసూలు చేయలేము కనుక వేరే వసూలు చేయడానికి యెనెంబ్లింగు ఆర్డినెన్సు తీసుకు వచ్చారని క్లియరుగా కనిపిస్తున్నది. అందువల్ల Defence of India Rules చెల్లలేదు.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు):—ఆంధ్ర షుగరు మిల్సు, తణుకువారు వేసిన వ్యాజ్యంలో మన గవర్నమెంటును రెస్పాండెంట్సుగా స్టే యిచ్చినప్పుడు గవర్నమెంటుకు నోటీసు వచ్చినది. దానిలో 21వ సెక్షనును చాలెంజి చేశారు. అది unconstitutional గా నిర్ణయించాలని కోరారు. కోరినప్పుడు దానిపైన డిస్కషనులోకి పోవడం బాగుండదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : I have understood. The parties have filed a petition before the Supreme Court challenging the validity of the Act itself. Pending a decision, the Supreme Court granted a stay. The party concerned is challenging the validity of the very Act itself. The title of the Act is the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act of 1961. Perhaps, they challenged it in the High Court. That was dismissed. They went in appeal to the Supreme Court. When they filed a petition they obtained stay. That is the position. They are challenging the validity of the Act.

Sri K. Brahmananda Reddy :—But that has nothing to do with this Bill.

శ్రీ వై. వెంకటరావు:— Parent Act 1961 లో pass చేయబడినది. ఇది అమెండుమెంటు sugar factories కి వున్నదే ఖండసారి యూనిట్సుకు extend చేయడనికి కొన్ని sections ను amend చేసేది ఈ బిల్లు.

When the parent Act is challenged in the Supreme Court, it is not fair to discuss this Bill at this stage.

Mr. Speaker :-I am not prepared to agree. No where has the Supreme Court said that this Assembly or Legislature shall not proceed with the consideration of the Amending Bill, nor have they expressed any opinion that the Act is invalid. The parties have filed a petition challenging the validity of the Act. The Supreme Court must hear the parties and give its decision. Till then we are not concerned with what the Supreme Court is going to do. The question now is whether this House can proceed with this Bill or not. My opinion is that this House can proceed with the Bill.

Sri K. Govinda Rao :-Legally speaking, it mey be so.

Mr. Speaker :-That is what I am saying. The only point is whether this House can proceed with the Bill. The Supreme Court has not given any direction prohibiting this House from proceeding with this Bill. At a later stage, the Supreme Court might hold that Act is invalid and might hold also that this Act too is invalid. But we do not know what time the Supreme Court takes. If they hold that the whole Act is invalid, along with that, this also goes.

Sri K. Govinda Rao :–There is only one point. Government may by notification levy a tax at such rate . .

Mr .Speaker :–Let us not go into merits, Mr. Govinda Rao.

శ్రీ కె. గోవిందరావు: — ఈరెంటికి పదజాలము ఒకటే అధ్యక్షా, ఏ operative sections పైన stay order ఇచ్చారో ఆ sections నే తీసుకొని బిల్లుగా తీసుకుని వచ్చాము. Legal గా అవకాశము వున్నప్పటికి ఇది పూర్తి అయ్యేవరకు వేచి వుండడము చాల మంచిది. సుప్రీమ్‌కోర్టుపట్ల కొంత గౌరవము, లక్ష్యము చూపించ డానికి పనికివస్తుంది అని చెబుతున్నారు.

Mr. Speaker :–I have nothing to say about it. I am only concerned whether we can proceed with the Bill or not.

Sri T. Nagi Reddy :–We are also concerned not only with legalistic character, but as responsible members of the Legislature we have to consider whether we have to postpone discussion of a particular issue in the interests of the House and also the people till a decision is taken.

శ్రీ పి. తిమ్మారెడ్డి: — ఇందులో పెద్ద ప్రమాదమేమీ లేదు అధ్యక్షా. గవర్న మెంటును కొంచెము ఆడించేదానికి అవకాశము వున్న మనుష్యులు ఒక కోర్టు కాదు అంటే ఇంకొక కోర్టుకు పోయి బాధపడుతూవుంటే వారి బాధగురించి మనము ఇక్కడ బాధపడ్డము ఎందుకు.

శ్రీ టి. నాగిరెడ్డి: — వారి బాధను ఇతరులకు extend చేస్తున్నారు కాబట్టి మా బాధకాని extend చేయకుండా వదిలిపెడితే మాకు బాధలేదు. Will the Minister please agree that he will not extend it to others? I am prepared to come to an agreement on that with the Government, Sir.

*Sri Vavilala Gopalakrishnayya:*—I take objection to it, Sir. వారిదగ్గర డబ్బును వసూలు చేసుకోలేక వీరు బాధపడితే మమ్మలను ఏమీ చేయ మంటారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి: — డబ్బు ఇవ్వకుండా evade చేసేవారికోసము వారు కోర్టుకుపోయి బాధపడుతూవుంటే మనకు ఏమి వచ్చింది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — వారు evade చేయకుండా full powers తో వెళ్ళాలని మేము చెబుతున్నాము. వారి నెవరినో మేము రక్షించడానికి మాట్లాడు తున్నాము అంటారేమిటి?

Mr. Speaker :— I do not think Mr. Nagireddy would have meant anything against any of them. If I have understood correctly, some interested parties have gone and filed a petition because they have got to pay heavily–Rs. 30 lakhs or so. So far as those things are concerned why should this House unnecessarily worry itself ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — వారి సంగతి మేము అడగడము లేదు. వారిదగ్గర వసూలు చేయండి. వసూలు చేయాలనే ఉద్దేశ్యముతోనే Act ను pass చేసుకొన్నాము.

Mr. Speaker :—Anyhow I do not think he means anything against any of the members.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆయనను అంటున్నానని ఆయన కూడ అనడము లేదు అధ్యక్షా. బాధపడ్డాము evade చేసే మనిషికోసముకాదు. ఏదో కోర్టు కోసము అంటున్నారు. కోర్టు సంగతి ఇక్కడ తీసుకుని రావలసిన అవసరము లేదు.

Mr. Speaker :—He is interested in this House doing things properly.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందాక పార్టీ కోసమని, ఇప్పుడు కోర్టు కోసమని అంటున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అపొజిషన్ పార్టీ ప్రతిదానికి opposition చెప్పక House time కొంచెము జాగ్రత్తగా వాడుకోవాలని నా మనవి. వారు చేసినదానిలో ఏదైన గొప్పతనము వుంటే హైకోర్టు కొట్టివేయడము ఎందుకు ? వారు చెప్పిన దానిలో సత్యము వున్నదో లేదో తెలుసుకొనేదానికి కోర్టు స్టే ఇస్తుంది. పార్టీలకు అవకాశము ఇస్తుంది. అంతమాత్రాన కోర్టు దీనిని కొట్టి వేస్తారని presume చేయవలసిన అగత్యము ఏమి వచ్చినది.

Mr. Speaker :—They never said that. What they are suggesting is, that it may be better to postpone th. Bill till the Supreme Court decision is given. Since the matter is pending with the Highest Court in the Country, why not we postpone till the decision of that Court is given, they ask.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, Court stay order యిచ్చిన పెత్తను పైన మరల ఒక చట్టము చేస్తే తరువాత మరల కోర్టు కొట్టి వేస్తే అది మనకు ఏమి గౌరవము.

Mr. Speaker :—Supposing the Supreme Court strikes down that the whole Act or some provisions are invalid : ultimately, when this Bill also is passed, perhaps it may also become infructuous.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తాము చెప్పినది కాదని అనడము లేదు. అధ్యక్షా. అట్లాంటివి అనేకము జరుగుతూ వుంటాయి. ఇది చాలా కట్టుదిట్టముగా వుంది. మన హైకోర్టులో చాలవరకు వాదించుకొన్నారు. ఇక్కడ పెద్ద జడ్జీలు వున్నారు. ఈ case లో substance లేదని కొట్టివేస్తే మరల సుప్రీమ్ కోర్టుకు పోయారు. బహుశ వారు పెద్ద వారు కాబట్టి పోయివుండవచ్చు స్టేటు గవర్నమెంటు నుంచి ఏమైన బోగట్టా వుంటే చెప్పమని అవకాశము యిచ్చినట్లు వుంది. ఎన్ని writs వేసినా వెంటనే stay ఇవ్వడము జరుగుతుంది. అంతమాత్రాన case కొట్టి వేస్తారని అనుకొనడము భావ్యము కాదేమో

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, నష్టములేదని వారు అన్నారుకాని నష్టమువుంది. చట్టమును చేసే హక్కు మనకు వుంది. ఆ చట్టము లోపభూయిష్టముగా వున్నదంటే

it is a reflection on the House. ఆ మేరకు నష్టముకాదని అంటారా? ఈ చట్టానికి origin ఏది?

Mr. Speaker :–I do not agree with him in regard to one thing.

If the Acts passed by the House are struck down, why should he consider it as a reflection on the House ?

Sri P. Subbaiah :–Certainly. Such Acts are piling up.

Mr. Speaker :–The Supreme Court may commit a mistake and they may themselves rectify it. In a number of cases the Supreme Court has given decisions and later they themselves changed them. That means they themselves realise that they committed a mistake which they wanted to rectify. What I am concerned is that we should not take it as a reflection on the House. Even the Lok Sabha might commit mistakes. What the Minister says is, he is confident that it is not likely to be set aside; the Supreme Court may hold it invalid. We need not, however, anticipate the decision of the Supreme Court. At this stage, we are only concerned with the issue whether this House can proceed with the consideration of the Bill.

Sri P. Subbaiah :— My point is, inadevertently we may commit some mistakes, knowing full well that a stay has been issued in the Supreme Court.

Mr. Speaker :— We are not doing anything against the stay order.

Sri P. Subbaiah: Supposing subsequently the appeal is upheld?

Mr. Speaker :—When a stay order is granted, you know the other side is not given the opportunity. It is an exparte order : secondly, they would not have heard the parties at length. As a matter of routine stay is given. The Supreme Court has not bestowed any attention on it fully nor have they heard the parties and given any opinion,

Sri P. Subbaiah : A stay is granted..

Mr. Speaker :—Prohibiting the Government with collection of arrears of tax.

శ్రీ వై. వెంకటరావు :—మంత్రిగారు హైకోర్టులో కొట్టివేస్తే సుప్రీంకోర్టులో దాఖలు చేసి stay తెచ్చుకున్నారని చెప్పారు? సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానం దానిలో వుండే constitutional bench తో senior Judge ను appoint చేస్తారు. ప్రైమాఫేసీ కేస్ వుంటే తప్ప యూజువల్‌గా స్టే ఇవ్వరు దానిలో 35 లక్షలు రికవరీ చేయకుండా స్టే ఇచ్చినట్లు మనకు న్యూస్ కాలంవల్ల తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో ఈ డిసిషన్ చేయటం మంచిది కాదు.

Mr. Speaker :—He is also a lawyer. If he goes through the proceedings it is not very clear, their Lordships, the Judges of the Supreme Court have not considered the matter at all. It is simply said that the Supreme Court granted a stay.

శ్రీ వై. వెంకటరావు:—దీనిలో 35 లక్షలు రికవరీ వున్నప్పుడు ప్రైమాఫేసీ కేసు వుంటే తప్ప స్టే ఇవ్వరని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—స్టే వచ్చినప్పుడు డబ్బు కలెక్టు చేయకూడదని వుంటే ఆ సెక్షన్ క్రింద గవర్నమెంటు ఆ పవర్ ఎక్సర్‌సైజ్ చేయకూడదని అర్థం. కనుక ఎమెండ్‌మెంటుకాని, ఎమెండింగ్ బిల్లు కాని ఆ సెక్షనుకు సంబంధించి చేసేటప్పుడు గవర్నమెంటు దాని క్రింద మారుస్తున్నాయి కాబట్టి అంతవరకు ప్రొహిబిటెడ్ అని మనం కన్సిడిర్ చేయవచ్చునని నా అభిప్రాయం.

Mr. Speaker :—Now, I call upon the Minister for Agriculture to move for the first reading of the Bill.

Sri P. Thimma Reddy :—I beg to move:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of supply and Purchase) Amendment Bill. 1967. be read a first time"

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, మన రాష్ట్రంలో ఖండసారి ఫ్యాక్టరీస్ దాదాపు 90 కి లైసెన్సులు ఇచ్చాము. దానిలో 56 కమీషన్ చెశారు. యింకా 34 రావలసి వుంది. కొన్ని ఫ్యాక్టరీలు షుగర్ ఫ్యాక్టరీల జోన్స్‌లో వున్నాయి. అందువల్ల ఇద్దరికీ క్లాష్ వస్తున్నది. దానిని రెగ్యులేట్ చేయవలసి వుంది. ఈ areas లో కూడా వసూలు చేయబడ్డ డబ్బు నుండి రోడ్లు ఇతర సౌకర్యాలు కలుగ చేయాలనే ఉద్దేశం వుంది. తరువాత, ఖండసారి ఫ్యాక్టరీల నుండి వచ్చే షుగర్‌ను కూడా డిస్ట్రిబ్యూషన్‌లో కంట్రోలు చేస్తే దేశంలో పరిస్థితి బాగుంటుందని ఈ బిల్లు ప్రవేశపెట్టబడిందని మనవి చేస్తున్నాను.

[Mr. Deputy Speaker in the Chair]

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, మొత్తం మీద ఈ బిల్లు ప్రవేశపెట్టారు. నేను మొట్టమొదట మనవిచేయదలచుకొన్నది మనం అనేకమైన చట్టాలను ఈ మధ్యకాలములో చేయటం, చేసిన చట్టాలు. తొందరపడి సరైన, న్యాయబద్ధమైన, క్రమబద్ధమైన పద్ధతిలో pass చేయకపోవడం వల్ల ఒక్కొక్క చట్టాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టి వేయటం, మళ్ళీ న్యాయ అన్యాయాలు విచారించకుండా అదే తొందరలో తిరిగి ఇటువంటి చట్టాలు చేయటం మంచి సాంప్రదాయం అని నేను అనుకోవడం లేదు. ఇంతకుముందు ఎడిషనల్ ఏసెస్‌మెంటుయాక్టు పాస్ చేసినప్పుడు దానిపై సుప్రీంకోర్టు ఫైనల్‌గా తీర్పు ఇచ్చిన తరువాత కూడా వారి డిసిషన్‌ను డైరెక్టుగా కాకపోయినా ఇన్‌డైరెక్ట్‌గా వైలేట్ చేస్తూ 1171 ఫసలి చెల్లించాలని 6 రోజులలోపు ఆ orderను రివైజ్ చేసుకోవటం జరుగుతుంది. షుగర్ కేన్ లెవి గురించి ఒక చట్టం పాస్ చేశాము. తరాలు వాటికి సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు చేయటంవల్ల ఆర్బిట్రరీగా చేయడంవల్ల హైకోర్టులో క్వాష్ చేయటం దానిపై స్టే ఇవ్వటం జరిగింది. మరి లా డిపార్టుమెంటు ఏవిధంగా చేస్తున్నదో నాకు తెలియటం లేదు. న్యాయమైన పద్ధతిలో క్రమమైన పద్ధతిలో వాటిని తయారుచేసుకొనే

ఆచారం ఈ ప్రభుత్వానికి లేకపోవటం శోచనీయమని మనవి చేస్తున్నాను. ఏవైనా consideration లోకి వచ్చింది. యింకా దానిలో చాలా కాంప్లికేషన్స్ వున్నాయి. ఇంతకుముందు షుగర్ ఫ్యాక్టరీలు, దానికి ఎవరూ పెద్ద అబ్జెక్షన్ పెట్టలేదు. దానికి దీనికి తేడా లేదని తిమ్మారెడ్డిగారు చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు. అది నిజం కాదు. ఖండసారి యూనిట్స్‌కు, ప్రిన్సిపిల్ యాక్టులో వున్న స్కోప్ పెంచి ఖండసారి యూనిట్స్ ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నారు. ఖండసారి యూనిట్స్ ఏ విధంగా ప్రారంభమయ్యాయో మనందరకూ తెలుసు. ఒక చిన్న పరిశ్రమగా, కుటీరపరిశ్రమగా ఖాదీబోర్డు ఆశీస్సులతో ప్రారంభమైన పరిశ్రమ. పెద్దపెద్ద షుగర్ ఫ్యాక్టరీలలోని పంచదారకు ఇస్తున్న మినిమమ్ ప్రయిస్, మాగ్జిమమ్ ప్రయిస్ ఫిక్స్‌చేయటం రైతులిచ్చే షుగర్ కేన్‌కి ఇచ్చే మినిమమ్ రేటు వీటికి ఇవ్వటంలేదు. ఆ కారణంవల్ల దానికి దీనికి చాలా తేడా వుంది. ఇవి చిన్నచిన్నవి. కొన్నిచోట్ల లాభం వచ్చినమాట వాస్తవమే. అయినా కొన్నిచోట్ల లాభం రావటంలేదు. మూసుకొని వెళ్ళిపోయిన ఘటనలు వున్నాయి. మా జిల్లాలో అనేక యూనిట్స్ ప్రారంభించి economic గా లేకపోవటంవల్ల అమ్ముకొన్న ఘటనలు వున్నాయి. ప్రస్తుతం అక్కడక్కడా లాభాలు వస్తున్నమాట నిజమే. కాని సరైన నిలకడలో సాగుతాయనే నమ్మకం లేకపోవటంవల్ల కొన్నిచోట్ల మినిమమ్ ప్రయిస్ ఇవ్వడంలేదు.. మినిమమ్ ప్రయిస్‌కు తక్కువ ఇస్తున్నారు. టన్నుకు 40 రూ.లు చెల్లిస్తున్న ఘటనలు లేకపోలేదు. అటువంటి సందర్భంలో ఈ tax వేయటం న్యాయమా? వచ్చేలాభాల్లో తగ్గించుకొనడానికిబదులు, రైతులకు ఇచ్చే Maximum Price తగ్గించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తారు. ఇది సమస్య. Sugar Factories కి, ఖండసారి units ని అన్నిటిని కలపటం ఎంతమాత్రం సరిఅయినది కాదని అనుకొంటున్నాను. ఒకమెట్టు ముందుకువెళ్ళి-Section 3 లో ఒక విచిత్రమైన definition యిచ్చారు. Wells తీసుకువచ్చి దీనిలో కలిపారు. Well means a unit engaged in or ordinarily engaged in the manufacture of Rob or Sugar and capable of handling not less than 5 Metric Tons of Sugar cane per day for that purpose. దాని అర్థం ఏమిటి? ఈ Rob అంటే ఏమిటో Dictionary అంతా వెదికినా దొరకలేదు. తర్వాత తెలుసుకొంటే, U. P. లో ఎక్కడో, sugar cane juice. అంతా వండిన తర్వాత, ఒకరకం అయిన తేనెలాగా వచ్చేదానిలోంచి sugar తయారుచేసే ఆచారం వాళ్ళకు ఉంది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఎక్కడా కనబడదు. గర్ అని పెట్టారు. ఒక రైతు ఒక చిన్న power crusher కొనుక్కొని, రోజుకు 5 టన్నులు ఆడుకొని బెల్లం తయారు చేసుకొంటాడు. అటువంటివి మన రాష్ట్రంలో కొన్నివేలు ఉండవచ్చు. వాటి సంఖ్య ప్రతిరోజు పెరుగుతున్నాయి. అటువంటి బెల్లం తయారుచేసుకొనే రైతులకు sugar factories ఖండసారి units లలో పెట్టి, power crusher తీసుకువచ్చి, 4 రోజులు పోయిన తర్వాత, carts తో బెల్లం వండుకొనేదానినికూడా కలిపే ప్రమాదం ఉంది. అటువంటిది జరిగే ప్రమాదం కూడా ఉంది. ఎక్కడికి ప్రారంభించారు. ఎక్కడికి వెడుతున్నారు. ఎంత staff ని తెచ్చుకొన్నారు. అసలు యిది practical ఏనా? ఖండసారి unit సమస్యేకాదు. దానిని మీరు extend చేసి, ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు దీన్ని తీసుకువచ్చి, ఈ tax impose చేయడానికి

ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ఎవరికోసం, దేనికోసం చేస్తున్నారు. ఇది సత్యమైనది కాదని అంటున్నాను. 4, 5 రైతులుకలిసి, power crushers కొనుక్కొనే పరిస్థితులు ఉన్నాయి. 10 H.P. To 20 H.P. Meter పెట్టుకొని, Rice Mill పెట్టుకొని కాలక్షేపంచేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ రకం అయిన tax వేసి, Sugar cane levy గాకుండా, additional assessment గాకుండా అదనంగా చెరుకు పండించే రైతుకు, టన్ను ఒక్కంటికి 3 రూపాయలు వేస్తున్నారంటే, దీన్ని అర్థం చేసుకోవడానికి వీలులేకుండా వుంది. ఈ వసూలుచేస్తున్న డబ్బు ఏమి చేస్తున్నారో మనకు 10 సంవత్సరాలనుంచి అనుభవంవుంది. ఇంతకుముందు Sugar cane cess వుంది. దానినే మార్చి Purchase Tax అని వేస్తున్నారు. Sugar Factory area చుట్టూ వున్న గ్రామాలకు రోడ్లు నిర్మాణం చేయడానికి ఈ డబ్బు వసూలుచేస్తున్నాం అని చెప్పారు. కాని ఈ వేళ ఏమి చేస్తున్నారు. వసూలుచేసినదానిలో చాలాభాగం General Revenue లో కలిసిపోవటంవల్ల, Sugar Factory రోడ్లకుగాని, తదితర అవసరాలకుగాని ఏ మాత్రం ఇవ్వకపోవటం, ఈ 10 సంవత్సరాలనుంచి జరుగుతోంది. ఈ శాసనసభలో గొడవ జరిగిన తర్వాత, కొద్దిగా ఎక్కువ చేయటం జరిగిందితప్ప, అది Sugar Factory area లో సగంకూడా ఖర్చుపెట్టటం జరగలేదు. ఈ ఖండసారి units బిల్లును తీసుకువచ్చి, బెల్లంవండే రైతుమీదకూడా వేసి, లేనిపోని బాధ కలుగజేస్తున్నారు. ఒక గానుగమీద ఎంత crush చేశారని చెప్పి, ఒక Officer బయలుదేరుతాడు. ఎన్ని టన్నులు చేశాడో, రైతు ఎక్కడ account వేస్తాడు. దానికోసం ఎంతమంది Officers ను వేయదల్చుకొన్నారు? Establishment charges క్రింద ఎంత అవుతుంది. ఇది feasible అవునో, కాదో ఆలోచించవలసిందని మనవిచేస్తున్నాను. Legal గా చూచినప్పుడు, మనయొక్క సాంప్రదాయాలకు, Supreme Court వైఖరి, వారు ఇచ్చిన stay order కి యిది పూర్తి వ్యతిరేకంగా వుండటం మొదటితప్పు. ఖండసారి units తో, Sugar Factories తో కలపటం రెండవతప్పు. ప్రతిగ్రామంమీద, ప్రతి రైతుమీద additional గా tax వేయడం మూడవతప్పు. అందుచేత యిది ఏ విధంగా అయినా సరిఅయినది కాదని, దీనిని నిరాకరించాలని కోరుతున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):—అధ్యక్షా, చెరుకు సమస్య పైన కొన్ని విషయాలు మనవిచేస్తాను. చెరకుఅభివృద్ధి దినదినానిగి తగ్గిపోతున్నది. ఈ సంవత్సరం చాలా ఫ్యాక్టరీలలో కృషికూడా తగ్గిపోయింది. చెరకు రైతుకు కావలసిన సదుపాయాలు సన్నగిల్లటమే దానికి ముఖ్యకారణం. ముఖ్యంగా రైతుకు ధర గిట్టుబాటు కావటంలేదు. కనీసం మణుగుకి 2-4-0 ధర నిర్ణయించాలి. అంటే టన్నుకి రూ, 65/- అయినా నిర్ణయం చేసి, దిగుబడిపైన 9.2 Point Recovery పైన వచ్చిన లాభాన్ని రైతుకు పంపకంచేసే విధానం. అంటే Bonus విధానాన్ని కూడా అమలుపర్చాలి. తర్వాత చెరకు ఉత్పత్తిచేసే రైతుపై హెచ్చు పన్నులు వేస్తున్నారు. రైతుకు ఆ పన్నులు భరించడం కష్టంగా వుంది. మరియు రైతుకు ఎరువులు సరిగా supply కావటంలేదు. దానివల్లకూడా పంటకు చాలానష్టం జరుగుతోంది; చెరకు పండించే రైతుకు అప్పులు ఇవ్వడానికి ప్రతి Sugar Factory కి

ఒక Society ఏర్పాటుచేయవలసి వుంది. ఇటువంటి సౌకర్యాలన్నీ లోపించటంవల్లనే చెరకు ఉత్పత్తి చాలావరకు దెబ్బతింటున్నది. ఈ సౌకర్యాలన్నీ కలుగజేయాలని, గౌరవనీయ వ్యవసాయశాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారికి మనవిచేసుకొంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సాపురం): —అధ్యక్షా : Sugar cane బిల్లు మొత్తం మీద చూచినట్లయితే, ఖండసారి units ని దెబ్బ తీస్తున్నట్లు స్పష్టంగా కనబడుతోంది. మన రాష్ట్రంలో Sugar Factory లు 19 ఉన్నాయి. 2, 3 సంవత్సరాలనుంచి, ఇవి అన్ని తీవ్ర సంక్షోభంలో పడిన విషయం అందరూ అంగీకరించిన విషయం. చెఱకు ఉత్పత్తి చేసిన రైతులుకు ఏ విధమైన సౌకర్యాలు కలుగజేయాలన్నది స్పష్టం. 2, 3 సంవత్సరాలలో జరిగినపరిస్థితులు చూచినట్లయితే బెల్లం ఆడించుకొనే రైతాంగానికి ప్రోత్సాహం లేదన్నది స్పష్టంగా కనబడుతోంది. 2 సంవత్సరాల క్రితం బెల్లంధర విపరీతంగా పడిపోవటం. తద్వారా, బెల్లంవ్యాపారం సంక్షోభంలో పడిన విషయం అందరికి తెలుసు. బెల్లపు ధర control పెట్టి, సక్రమమైన రేటు ఇచ్చి, చెరకు రేటును పెంచి, బెల్లపు వ్యాపారానికి సక్రమమైన సౌకర్యం ఇవ్వలేదు. ప్రభుత్వం యొక్క విధానం చూచినట్లయితే, చెరకు ఉత్పత్తి ధర నష్టానికి జరుగుతోంది. ఇంతకుముందు కాంగ్రెస్ సభ్యులు చెప్పినట్లు, ఈ వేళ కష్టబడి పెట్టుబడిపెట్టి చెరకు పండించిన రైతాంగానికి, factory కు తీసుకువచ్చిన తర్వాత టన్నుకి 45 రూ॥ ముట్టజెప్పుతున్నారు. అది ఏ మాత్రం గిట్టుబాటు అయిన ధరకాదు. కనీసం టన్నుకి 70 రూపాయిలు అయినా ఇవ్వాలి. ఉత్పత్తి చేసిన చెరకు ధర పెంచకుండా, ఫ్యాక్టరీలలో తయారైన పంచదారకు ధర పెంచుతూ అధికంగా ఫ్యాక్టరీ యజమానులకు లాభం చేకూర్చే విధానంగానే ఈ ప్రభుత్వ విధానం కనబడుతోంది - అదే రకంగా ఫ్యాక్టరీ ఆవరణలో వున్నటువంటి సరుకును చెరకు ఫాక్టరీ area లో ఉన్నటువంటి చెరకు ఫాక్టరీకి వీలున్నటువంటి నిర్బంధాలు కూడా తీసుకురాలేదు. లేకపోవటంవల్ల కొన్ని సందర్భాలలో రైతులు నిర్బంధాలకు గురౌతున్నారు. చెరకు ఫాక్టరీ ఆవరణలో రైతులు వందలాది బండ్లతో చెరకును తీసుకురావడం ఎడ్లకునీడ లేకను, తూకాల సందర్భంలో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయి. Permit issue చెయ్యడంలోకూడా అనేక అన్యాయాలు జరుగుతున్నాయి. అనేక విధాల రైతులు మోసానికి గురిఔతున్నారు. ఆ విషయాలను జాగ్రత్తగా పరిశీలించవలసిన అవుసరంవుంది. చెరకు రైతుకు యిస్తున్నటువంటి ఎరువులు సక్రమంగా అందడంలేదు. రైతుకు package scheme క్రింద ఒక ఎకరానికి కొద్దిగా ఒకటి రెండు కిలోల అమోనియా యిచ్చినప్పటికీ అది ఏ మాత్రం చెరకుకు సరిపోక, సక్రమంగా అందక బ్లాకు మార్కెట్టులో కొనుక్కోవలసిన అవసరం ఏర్పడుతోంది. ఎరువును చెరకు రైతుకు యిచ్చేందుకు, అప్పులు యిచ్చేందుకు, ధరలు పెంచడం ద్వారాను, సరియైన ఎరువులు సరియైన రేటుకు కావలసినంత సరఫరా చెయ్యడం కొరకు, సరియైన ప్రోత్సాహం యిచ్చుటకుగాను ఈ amendment లో లేవు. పైగా చెరకు కొనుగోలుమీద 3½ రూ॥ల పన్ను maximum యివ్వాలని తీసుకురావడం చాలా విచారకరం. Supreme Court Stay orders యిచ్చినప్పటికీ మంత్రివర్యులు దాన్ని కాలదన్ని తిరిగి బిల్లును ప్రవేశ

పెట్టారు. 3½ రూ॥లు చాలా దారుణమని తీవ్ర వ్యతిరేకం తెలుపుతున్నాను. 3½ రూ॥లకు తగ్గించి ఒక రూపాయి పెడితే బాగుంటుందని అభిప్రాయపడుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, రైతుబాంధవుడు అనుకున్న తిమ్మారెడ్డి గారు ఈ చట్టాన్ని తీసుకువస్తారని ఊహించలేకపోయాను! ఎందుకంటే ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు రాష్ట్రప్రభుత్వాలు యింతకుముందు అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా విరుద్ధం. పెద్దపెద్ద Sugar factories బిల్లు కండసారిని పన్ను నుండి మినహాయించాలని యిండియా ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నుకున్న విధానం. దాన్ని కాదని Sugar factory. కండసారి బలహీనం చెయ్యడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నం చేస్తోంది. దీన్ని ప్రభుత్వం పూర్తిగా గ్రహించిందో లేదో, బహుశః గ్రహించేవుంటుంది. అవసరం కొద్దీ ఈ చట్టం తెస్తున్నారని అనుకొంటున్నాను. ప్రధానంగా ఎందుకు రైతు నష్టపోతున్నారని ఆలోచిస్తే రైతు విపరీతంగా నష్టపడుతున్నారు. ఎకరానికి 40 టన్నులు పండుతూ వుంటే 3½ రూ॥ల పన్ను వేస్తారు. ఎకరానికి 140 రూ॥లు రైతు నుండి వసూలు చేస్తున్నారు. రైతు యింతవరకు కూడా Sugar factory కి cane తీసుకువెళ్ళుటకు Transport charge ఇవ్వాలి. అక్కడ Sugar factory పోటీ కండసారాయి గ్రామాల్లో లేకుండావుంటే వారు తక్కువ వేసి వ్యాపారం చేసేవారు, లాభసాటిగా Transport charges అవిలేకుండా బలవంతంగా తక్కువధరకు Sugar factory కి అమ్మించాలనే ప్రయత్నంతో పట్టుదలతో పెట్టుబడిదారులకు సహాయం చెయ్యాలని, చూస్తున్నారు. క్రిందివారికి సంరక్షణలేదనే విషయం స్పష్టపడుతోంది ఈ చట్టంవల్ల. రైతుకు జరిగే నష్టం అది. నిరుద్యోగం దేశంలో పెరుగుతోందని - విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాప్రాంతం గానీ, పోతే మన తిమ్మారెడ్డి గారు వచ్చినటువంటి చిత్తూరుజిల్లాప్రాంతం వెనక్కు తిరిగి ఆలోచిస్తే ఎంతమంది నిరుద్యోగులు కాబోతున్నారో ఈ చట్టవల్ల వారు వుహించుకోవచ్చు. రైతుకు జరుగుతున్న నష్టం అది. పనిపాటలు చేసుకునే గ్రామీణులను నిరుద్యోగులను చేసి పెట్టుబడిదారులకు కొంత సహాయకారిగా వుండవచ్చు. దానికోసం చిన్నచిన్న units ను పెద్ద units బలహీనం చెయ్యడంకాదా! మనం అనుకొన్న సామ్యవాద సమాజాన్ని ఎన్నుకున్న ధోరణిలోలేదవి మనవి చేస్తున్నాను. బెల్లం ధరలు పెరుగుతున్నాయి. గ్రామంలో అశేషప్రజానీకం తిరిగి అచవంగా పెట్టవలసివస్తుంది అన్నమాట. బెల్లానికి చెరుకు లభించకపోతే పంచదార ఫాక్టరీలకు చెరకు లభించి, కండసారాకు లభించక పోతే, వారి దయాదాక్షిణ్యాలకు ప్రజలందరూ పంచదార కొరకు చూడాలన్న మాట. ఈ చట్టంయొక్క స్వరూపాన్ని అర్థంచేసుకుంటానికి ప్రయత్నం చేసినప్పటికీ కూడా (పెట్టుబడిదారులకు). గ్రామంలోని రైతులకు చిన్నచిన్న పెట్టుబడిదారులకు చిన్నచిన్న వ్యాపారస్తులకు వారందరికి బలహీనపరచేదిగావుంది అంతకంటే ఇందులో ఏమీ లేదు. ముఖ్యంగా రైతు బాంధవుడు రైతు యోగక్షేమాన్ని చూసే తిమ్మారెడ్డిగారు - ఏదో గవర్నరు ఆర్డినెన్సుగా తీసుకురావచ్చు. చేర్పులు ఏమి మార్పులు ఏమి మంచి ఏమిటో చెడ్డ ఏమిటో పునఃపరిశీలన చేసి ఆలోచించవలసిన అవసరం వుందని

స్పష్టముగా నివేదిస్తున్నాను. మనం మొదటగా రావడంతో మొదటి బహుమతిగా తిమ్మారెడ్డిగారు రైతులందరికి అందచేస్తున్నారు. రైతులు అందరు, దేశంలోని వారందరు అనుకొంటున్నారు. దయచేసి తిమ్మారెడ్డి గారు పునరాలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. కాదంటే వారి వెనుక వుండటం తప్పదు అనుకుంటాను.

శ్రీ సి. వెంకటరత్నం (సంపర) :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చెరకు సరఫరా కొనుకోలు amendment బిల్లు సందర్భంలో ఆ amendment ను ఆమోదిస్తూ ముఖ్యంగా ఈ చెరకు ఉత్పత్తిచేసే రైతులకు చెరకు ఫాక్టరీలో రైతులు పడుతున్న యిబ్బందులు కొన్ని చెప్పదలచుకొన్నాము. చెరకు ఫాక్టరీకి తీసుకుపోయినటువంటి చెరకు రైతు ప్రతి ఒక్కరు-ఉదాహరణకు - పిఠాపురం ఫాక్టరీ విషయంలో చెబుతున్నాను. చెరకు తాను తీసుకువెళ్ళినటువంటి వారు 12 గంటలు దాటినగానీ గారేజిలోకి తీసుకోవడం జరగదు. ఒక్కొక్కప్పుడు రెండుమూడు రోజులు వుండిపోవడం జరిగింది. దానివల్ల అక్కడవుండే చెరుకులో వుండే రసం తగ్గిపోవడం, రైతుకు బరువు తగ్గిపోవడం జరుగుతోంది. రైతులు అవస్థలు పడుతున్నారు. ఎడ్లకు నీడవుండక, త్రాగడానికి నీళ్ళులేక lighting ఏర్పాట్లు లేవు. చెరకు ఉత్పత్తి చేసే ఎకరానికి 40-50 రూపాయలు కదుతూ చెరుకు ఉత్పత్తి చేస్తున్న రైతు సమస్యలు తీర్చడానికిగాను చెరకు area లో ముఖ్యంగా చెరకు ఫాక్టరీ వారు పూనుకోవడంలేదు. అందువల్ల క్రమబద్ధమైనచట్టం ఏర్పాటుచేయ్యడం మంచిది. ఈ మధ్య పిఠాపురం కిర్లంపూడి ఫాక్టరీలో జరిగింది. కార్మికులకు మేనేజిమెంటు వారికి మధ్య ఏర్పడిన తగాదాలవల్ల జూన్ 19 తేదీన ఫాక్టరీని ఒక నెలరోజులు మూసివేశారు. ఆ సందర్భంలో 40, 50 వేల టన్నుల చెరకు పాడైపోయినది. అలాంటి సందర్భాలలో ముఖ్యంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. మార్చి నెలలో తిరిగి open చేశారు గానీ రైతుకు ఏమి చేశారని అడుగుతున్నాను. అటువంటి సందర్భాలు యిక ముందురాకుండా చేయాలనికోరుతున్నాను. కండసారి విషయంలో చిన్నచిన్న పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి తలపెట్టిన ఈ చట్టాన్ని తీసుకొచ్చినందుకు శ్రీ తిమ్మారెడ్డిగారిని అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):—Supreme Court యిచ్చినటువంటి stay order పెట్టి factory వారికే రక్షణ యిస్తుందని సభ్యులు అడగినప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ఎందుకు దానిపైన ప్రస్తావన చేస్తారని చెప్పారు, కాని ఈ బిల్లులో వున్న ఉద్దేశాలనుచూస్తే పెద్ద factory వారికి చూపించేదానికి మాత్రమే ఈ బిల్లును తీసుకువచ్చారనేటటువంటిది అర్థం అవుతుంది. కాన మన ఆంధ్రదేశంలో కండసారి ఫ్యాక్టరీలు చాలా తక్కువ. వాటి capacity ఎంతో, వాటి సంఖ్య ఎంతో తెలియదు. అవి ఏ విధంగా నడుస్తున్నాయో తెలియదు, అటువంటి పరిస్థితులలోపెట్టి ఫ్యాక్టరీలు దెబ్బతింటున్నాయని, Competition తగ్గించడానికి ఈ బిల్లును తీసుకు వస్తున్నామని అన్నారు, కాని ఏ విధంగా కండసారి ఫ్యాక్టరీలు పెద్ద factories యొక్క Sugar production ను దెబ్బ తీస్తున్నాయో అర్థం కావడం లేదు. నాకుతెలినంతవరకూ ఫ్యాక్టరీలవల్ల Sugar production ఎక్కువ అవుతున్నదని యింకా production ఎక్కువచేయమని రైతులను encourage చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తు

న్నాను. మన ఆంధ్రదేశంలోవున్న Sugar factories లో ఎక్కువ భాగం Co-operative basis పైన గవర్నమెంటు ఆదీనంలోను వున్నాయి. బోధను Sugar factory, ఆముదాలవలస, చిత్తూరులో ఉన్న ఫ్యాక్టరీలు ఈ రోజున నష్టం మీద నడుస్తున్నాయి. వారికి సీజను అంతాకూడా చెఱకు లేకుండా పోతున్నది. కాని ప్రైవేటు రంగంలోవున్న తణుకు, ఉయ్యూరు ఫ్యాక్టరీలకు సీజను అంతా చెఱకు దొరుకు తున్నందువల్ల అవి లాభాలు సంపాదిస్తున్నాయి. బోధను Sugar factory కి నష్టం లేక పోయినప్పటికి పెట్టుబడికి తగ్గ లాభం రావడం లేదు. కాబట్టి కండసారి Sugar factories competition వల్ల, లేక మరి యే కారణాలవల్ల నష్టంవస్తుందనే విషయాన్ని మనం దీర్ఘంగా ఆలోచించవలసి ఉంటుంది. తరువాత గవర్నమెంటు యాజమాన్యంలో ఉన్నవి, Co-operatives యాజమాన్యంలో వున్నవి ఎందువల్ల సక్రమంగా పనిచేయడం లేదు, ఎందువల్ల నష్టం వస్తున్నది, ఎందువల్ల వాటికి Cane సరిగ్గా దొరకడం లేదో ఒక సమీక్షచేసి దానిపైన చర్చచేయవలసి వుంటుందని ముఖ్య మంత్రిగారు Statement యిచ్చినట్లు జ్ఞాపకం, కనుక Supreme Court యిచ్చిన Stay order దృష్ట్యా ముఖ్యమంత్రిగారు Statement దృష్ట్యా ఈ బిల్లును వాయిదా వేస్తే బాగుంటుంది, యిక పోతే కండసారి ఫ్యాక్టరీల production, capacity ఎంత వున్నప్పటికి 3½ రూపాయలు levy వేయాలని ప్రభుత్వం సూచించింది. 40 టన్నుల నుంచి 100 టన్నుల వరకూ ఉత్పత్తి చేసే factories ఉన్నాయి, 5 టన్నులు ఉత్పత్తి చేసే factories వున్నాయి. 5 టన్నులు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలకుకూడా levy వేస్తే వారికివచ్చే ఉదాయం ఎంత అనేటటువంటిది ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ levy అంతాకూడా రైతులపైన, consumer పైన పడుతున్నది కాబట్టి ఉత్పత్తిని దృష్టిలోపెట్టుకుని ఆలోచించాలని కోరుతున్నాను. కాబట్టి Sugar cane production దానిపైన ఆధారపడే రైతులను యిద్దరిని సమీక్షచేసి ఒక నిర్ణయానికివస్తే బాగుంటుందనే సలహా చెపుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ బిల్లులోనున్న objects and reasons చూసినట్లయితే to lessen the unhealthy competition of the Kandasari Units in the State with the Sugar factories అనే సూత్రంపైన ఈ బిల్లు తీసుకురాబడింది. నా ఉద్దేశ్యంలో దీని తాత్పర్యం ఏమిటి అంటే కండసారి units పనిచేయకుండా Sugar factories కు అందులో బలమైన సంస్థలకు అవకాశం కలుగ జేయాలని. Unhealthy competition sugar factories కాని కండసారి units కాదని నా ఉద్దేశం. అంతేకాకుండా Sugar అత్యవసరమైన యిప్పటి పరిస్థితులలో free competition వుండేటట్లు చూడడం చాలా అవసరం. అదీకాకుండా బలమైన పెద్దపెట్టుబడిదారులు తమ చేతుల్లో పెట్టుకున్న Sugar factories కు నష్టం లేకుండా చేసి చిన్నవాళ్లపై ఒత్తిడితెచ్చి వారు రాణించకుండా చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించ బడ్డది. అందుచేత మంత్రిగారు అసలు ఈ బిల్లునే తీసుకురాకూడదు, తీసుకువచ్చిన తరువాత నిజంగా ఈ కండసారి Units economic units గా వున్నవా లేవా అనే విషయాన్ని House ముందు చెప్పడానికి సాహసించలేదు. అందుచేత చిన్న చిన్న సంస్థలు చిన్నవాళ్ళు పరిశ్రమలు లేవదీస్తే వారిని పురిటిలోనే దెబ్బకొట్టే పంథాలో ఈ

పన్నును విధించడం మంచిదికాదు. అదేకాకుండా ఈ ప్రథమ సమావేశంలో చిన్న వాళ్ళపై ఈ విధంగా పన్నును విధించడం సవ్యమైనదికాదని మనవిచేస్తూ దీనిని నేను oppose చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—కండసారి units అనేదానికి includes a bell అన్నారు. ఆ Bell అంటే పాకం పట్టేటటువంటిది అనే అభిప్రాయం. ఆందులో Sugar కానటువంటిదికూడా మిగతా States లో ఒక Act లో వున్నవి. అంటే గవర్నమెంటువారి చేయి దాంట్లో ఎంత దూరం extend చేయాలో అంతచేయడానికి దానిలో వీలువుంటుంది. రెండవది Owner యొక్క definition కి సంబంధించి 'entrusted' అనేది ఉంది. మామూలుగా రైతుదగ్గర తన మనిషివుండి అతనుచూస్తూ వుండమని చెప్పేదానికి వర్తిస్తుందని అనిపిస్తుంది. Technical గా court కు వెళ్ళినపుడు యివన్నీ వస్తాయి. అది ఏదో పెద్ద factory అయినట్లయితే అక్కడ Articales of association వుంటేదానిలో Managing directors అనేవారికిలేకపోతే యింక ఎవరికైనా powers delegate చేస్తే ప్రయోజనం లేదు. అందువల్ల దాన్ని మార్చవలసిన అవకాశం వుంది, తరువాత రైతులకు వ్యవసాయంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నందువల్ల దెబ్బతినిపోతున్నారు. అటువంటప్పుడు 5 టన్నులు అనేటటువంటిది పెడితే వచ్చే లాభం ఎక్కువగా ఉండదు. అటువంటి లాభం లేనటువంటి పని వారు చేసినప్పుడు గాంధీ plan క్రింద లేకపోతే మిగతావాటిక్రింద 1961 వ సంవత్సరములోదీన్ని తీసుకురాకుండావుంటే 7 సంవత్సరాల్లో విపరీతమైన నష్టాలుగాని, లాభాలుగాని ఏమైనా ఉన్నాయేమో ఆలోచించకుండా సూచించడం కొంచం శోచనీయం అవుతుంది. ఎందువల్లఅంటే యిది రైతులకు supplemental గా వుంటుంది. కేవలం రైతులుగా వుండేటటువంటివారు కొంతమంది వుంటారు. మిగతావారు supplemental గా తీసుకోడానికి వీలు వుంటుంది. ఆ సందర్భందృష్ట్యా దీన్ని మార్చవలసిన అవసరం ఉంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ మొదలిబాబు పరాంకుశం (ఉనుకూరు);—అధ్యక్షా, చెఱకు కొనుగోలు క్రమబద్ధీకరణ చట్టం అని దీనికి పేరు చక్కగా పెట్టారు. Sugar factories కు కండసారి ఫ్యాక్టరీలను పోటీ నివారణకోసం ఈ చట్టం తేబడిందని చెప్పారు. కాని కండసారి ఫ్యాక్టరీలు కొంటున్నటువంటి చెఱకుకు టన్నుకు 3½ రూపాయలు పన్ను వేసినంతమాత్రాన పోటీ నివారణ జరుగుతుందా అనే సందేహం కల్గుతున్నది. యిలాంటి పోటీ నివారించాలంటే అసలు కండసారి ఫ్యాక్టరీలకు లైసెన్సులు యిచ్చేటప్పుడు పరిమితం చేయాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అసలు కండసారి ఫ్యాక్టరీలు రైతులు యిస్తున్న చెఱకుకు ధర అంటూ నిర్ణయంలేదు. Sugar factories లకు యిస్తున్నటువంటి చెఱకుకు టన్నుకు 1959 నుంచి 1960 అని ప్రభుత్వం నిర్ణయించింది. కండసారి ఫ్యాక్టరీ యజమానులు తమ చిత్తంవచ్చినట్లు ఈరోజున మన రాష్ట్రంలో టన్నుకు 40 రూపాయలుమాత్రమే చెల్లిస్తున్నారు. అటువంటప్పుడు ఒక control ధర నిర్ణయించకుండా 3½ రూపాయలు పన్ను కిస్తే కండసారి ఫ్యాక్టరీ యజమానులు ఆ 3½ రూపాయలు మినహాయించి టన్ను చెరకు 35 రూపాయలకో కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల కండసారి

ఫ్యాక్టరీలకు చెరకు యిస్తున్నటువంటి రైతులకు ఆదాయం తగ్గి నష్టం కలుగుతుందని మంత్రిగార్కి మనవిచేస్తున్నాను. తరువాత రోజుకు 5 టన్నులుమాత్రమే crusher చేస్తున్న crusher మీద మీరు పన్ను విధించడం సముచితంగా లేదు. మీదుమిక్కిలి supreme court stay order యిచ్చి వుంటే మీరు ఆతురతతో యిలాంటి చట్టాలు సవరణలు తీసుకురావటంగాని ప్రజా అభిప్రాయం తీసుకోకుండా court తీర్పు వస్తేతప్ప వినము అనే దీక్ష మానుకుని యిలాంటి చట్టాన్ని రైతాభిమానిమైన తీసుకురావడం న్యాయం కాదని నేను తమద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (బాన్‌స్వాడ):—అధ్యక్షా, ఈ సమావేశంలో మన ఆహారశాఖామంత్రి యిలాంటి చట్టాన్ని తీసుకురావడాన్ని నేను అభినందిస్తున్నాను. చాలామంది సభ్యులు యిది రైతులకు చాలా నష్టం కల్గిస్తుందని అంటున్నారు. కండసారి ఫ్యాక్టరీ crush చేసేదానిపై 3½ రూపాయలు పన్ను వేసి ఆ ధనంతో రైతులకు కావలసిన రోడ్డు మొదలైన సౌకర్యాలకు ఖర్చుపెడతామంటే ఎందుకు నష్టం వస్తుందో నాకు అర్థం కాదు. పెద్ద ఫ్యాక్టరీలలో బస్తాకు 36 రూపాయలు Central Government excise duty, 5 రూపాయలు State Government purchase tax వేస్తున్నారు. అంటే 30 టన్నులు అయ్యే ఎకరానికి మొత్తం 1200 రూపాయలు పన్ను ప్రభుత్వానికి వస్తుంది. తరువాత నిజామాబాదులో 12 కండసారి ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటిలో 10 ఫ్యాక్టరీలకు ప్రతి సంవత్సరం 2, 3 లక్షల లాభాలు వస్తున్నాయని కీర్తి వున్నది. నిజంగా కండసారి ఫ్యాక్టరీ యిస్తున్నటువంటి ధర చాలా తక్కువ. దానికి Central Government ద్వారా ఒక ధర నిర్ణయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత Central Government వేస్తున్న 36 రూపాయలు excise duty ని తగ్గించి రైతులకు యింకా ధర పెంచాలనే తిమ్మారెడ్డిగారు యిచ్చిన statement చాలా ఆకర్షణీయంగా వుంది. అది రైతులకు చాలా ఉపయోగంగా వుంటుంది. ఈ levy 8½ రూపాయలు Centre విధిస్తున్న 36 రూపాయలు excise duty, state విధిస్తున్న 5 రూపాయలు యివన్నీ కలిపితే sugar cane research పై ఖర్చుపెట్టడానికి చాలా ఉపయోగపడుతుంది. ఈమధ్య నిజామాబాదులో 50 టన్నులు అవుతుంది అనుకున్నది 10 టన్నులు అయింది. అప్పుడు U. P. కాన్పూరు మొదలైన దేశంలో వున్నటువంటి అనేక Research stations నుంచి శాస్త్రవేత్తలను పిలిపించి పరీక్ష చేయించినప్పటికి ఫలితం దక్కలేదు. మనం research మీద పెట్టే డబ్బు చాలా స్వల్పముకాబట్టి యింకా ఎక్కువ డబ్బును దానిక్రింద ఖర్చుపెట్టాలని కోరుతున్నాను. గత 4 సంవత్సరాలక్రిందట రైతులకు bonus వుంది. ఎవరో యజమాని Central Government bonus యిమ్మనిచెప్పినదానిమీద Court కు వెళ్ళాడు. అది public రంగంలో యింకా తేలనికారణంచేత బోధను factory mangement వారు bonus యివ్వడంలేదు. కాబట్టి రైతులు వెంటనే bonus యిప్పించాలని, చెఱకు ధరను పెంచాలనీ కోరుతూ ఈ 3½ రూపాయలు పన్ను వేసినా రైతులకు సౌకర్యాలు కలుగ జేయడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, కండసారి ఫ్యాక్టరీపైన ఈ పన్నులు విధించడం చాలా అక్రమమని నేను భావిస్తున్నాను. తరువాత, మా నిజామాబాదుజిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ Sugar cane పండించే జిల్లా. శ్రీనివాసరావుగారు నిజామాబాదులో 12 కండసారి ఫ్యాక్టరీలు ఉన్నాయని అందులో 10 ఫ్యాక్టరీలు 4, 5 లక్షలు లాభాలు సంపాదిస్తున్నాయని రైతులవద్దనుంచి చాలా తక్కువధరకు కొంటున్నారని చెప్పారు. కాని ఈ సంవత్సరం టన్ను 110 రూపాయలకు కొన్నసంగతి వారికి తెలియకపోవచ్చు. మన Agricultural Department ను అడిగేతే తెలుస్తుంది. 6.5% recovery వస్తుందని. పెద్ద ఫ్యాక్టరీలలో 9.2 recovery వచ్చేచోట 6.5 వచ్చింది. వాళ్ళ ఎట్లా 6 లక్షలు 5 లక్షలు సంపాదిస్తారో నాకు అర్థం అవడంలేదు. 90 licences issue అయితే 60 ఫ్యాక్టరీలే production లోకి వచ్చినాయి అని మంత్రిగారు సెలవిచ్చారు. ఆ 60 లో ఎన్ని loss పైన నడుస్తున్నాయో శ్రీనివాస రావుగారికి తెలియకుండా ఉండవచ్చు. కాని ఈ ఫ్యాక్టరీలు అన్నీ loss లో నడుస్తున్నాయని నా అభిప్రాయము. నిజామాబాదులో 40 టన్నులు పండేది 10, 15 టన్నులవరకే ఎకరానికి వచ్చినది. ఎందుకంటే pest వచ్చినది. అయితే ప్రభుత్వం చర్యలు తీసుకున్నాగాని అది ఎట్లా నివారణ చేయాలనే యోచన ఉన్నది. మంత్రిగారు దానిని నివారణ చేయటంకొరకు ఏమైన ప్రయత్నం చేస్తున్నారా, ఇప్పుడు ఏదైతే tax విధిస్తున్నారో ఆ ప్రకారం మాకు ఎక్కువ చెఱకు పండించే దాని కొరకు fertilizers యివ్వడంలేదు. Fertilizers లేనందువల్ల కూడ దెబ్బతినిపోతున్నది. pest fertilizers లేకపోవడం ఈ రెండు కారణాలవల్ల productionఎక్కువ కావడంలేదు. దానివల్లనే ఈ సంవత్సరం చెఱకు ఉత్పత్తి చాల తగ్గిపోయింది Sugar industry చాలా దెబ్బ తింటున్నది. మరలా tax వేయడంవల్ల ఖండసారి దానిలోకూడ తగ్గిపోతుందని నేను భావిస్తున్నాను. మేము ఏది మాట్లాడనా మంత్రిగారు పెట్టినదానిని బలపరచవలసివస్తుంది కనుక దీనిని బలపరుస్తూ నేను విరమించుకుంటున్నాను.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం):—అధ్యక్షా, ఖండసారి units మీద విధించేపన్ను అనేక క్రొత్తసమస్యలను ఉద్భవింపచేస్తుంది. పెద్దఫ్యాక్టరీలకు రక్షణ కలుగజేయడంకోసం ఈ బిల్లు తీసుకువచ్చినట్లుగా బిల్లులోనే చెప్పబడింది. పెద్ద ఫ్యాక్టరీలకు రక్షణ కలుగజేయాలన్నప్పుడు వాటిని దృష్టిలోపెట్టుకోకుండా చిన్నచిన్న ఖండసారి ఫ్యాక్టరీలకు ప్రభుత్వం ఎందుకు licence యిచ్చినదో అర్థంకావడంలేదు. సామర్లకోట Sugar Factory కి సంబంధించిన area లో 4 ఖండసారి ఫ్యాక్టరీలకు licence యిచ్చినది. ఆ ఫ్యాక్టరీయొక్క ఉత్పత్తికి అధికంగా సహాయంచేయాలి, ఆ ఫ్యాక్టరీకి ఎక్కువ చెరకు సరఫరాకావాలి అనేటట్లయితే యిన్ని ఖండసారి ఫ్యాక్టరీలకు ఒక ఫ్యాక్టరి area లో licences యిచ్చి ఉండవలసిందికాదు. చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలనే అభిప్రాయంతో మాత్రమే ఖండసారి ఫ్యాక్టరీలకు licences యిచ్చినది. ఖండసారి ఫ్యాక్టరీలను ప్రోత్సహించాము అని చెప్పి ప్రభుత్వం మొదటివాటికి excise duty లేకుండా చేసినది. తరువాత కొంత excise duty వేసినట్లు తెలుస్తున్నది. చెరుకు కొనుగోలు పన్నుకూడ వాటికి విధించేటట్లుగా ఇప్పుడు ఈ బిల్లు తీసుకువచ్చినది. పెద్ద ఫ్యాక్టరీలకు రక్షణకలుగజేయాలి అనుకున్నప్పుడు ఆ ఫ్యాక్టరీలకు చెరుకు పూర్తిగా సరఫరాకావాలి అనుకున్నప్పుడు ఆ ఫ్యాక్టరీలయొక్క crsuhing capacity ని పెంచేదానికి ప్రభుత్వం సహాయపడి ఆ ఫ్యాక్టరీకి కేటాయించ

బడిన area లో పండించే రైతులయొక్క చెరుకునంతా ఆ factory గ్యారంటిగా తీసుకొనేటటువంటి రక్షణ రైతులకు కలుగజేయవలసిన అవసరం ఉన్నదనే విషయం కూడ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఇదివరకే విధించబడినటువంటి sugar cane cess తో వసూలుచేస్తున్న కొనుగోలుపన్ను ఎన్నిలక్షల రూపాయలు వసూలుఅవుతున్నదో ఏ ఏ factory area లో ఎంతెంతడబ్బు ఖర్చుపెడుతున్నారో యింతవరకు తెలియడంలేదు. సామర్లకోట factory కి సంబంధించినంతవరకు ఆ ఫ్యాక్టరీమీద ప్రతిసంవత్సరము 6 లక్షలు $7\frac{1}{2}$ లక్షల రూపాయలు వస్తూఉంటే ఆ ఫ్యాక్టరీ area లో ఉండే రోడ్లకు ఏమాత్రం ఖర్చుపెట్టడంలేదు అనేవిషయంకూడ ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. రోడ్ల అభివృద్ధికోసం ఈ పన్ను విధించాము అని మొదట చెప్పబడింది. కాని అందుకు ఉపయోగించబడకుండా కేవలం ప్రభుత్వం యొక్క ఖజానాకు జమకట్టుకొని వినియోగించుకుంటోంది అనేవిషయంకూడ ఈవేళ అర్థంఅవుతున్నది. ఈవేళ పెద్దఫ్యాక్టరీలకు రక్షణ కలుగజేయాలనే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిన బిల్లువల్ల అనేక క్రొత్తసమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇది 5 టన్నులు కనీసం crush చేసేదానికి వర్తించేటట్లుగా ఈ బిల్లులోఉన్నది. ఒక crusher పెట్టుకొన్నా రైతు రోజుకు 10, 11 టన్నులవరకు crush చేసేదానికి వీలుఉన్నది. ఆ చిన్నచిన్న crushers కు కూడ పన్నుపడి భారం అయ్యేదానికి అవకాశంఉన్నది. అందువల్ల ఈ crushers ఏవైతే crush చేస్తున్నాయో వాటిని దీనిలో మినహాయించేఅవకాశం కల్పించేదానికి ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను. ఫ్యాక్టరీలకు రక్షణ కలుగజేసే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిన ఈ సందర్భంలో రైతులకు కూడ రక్షణగాఉండి చిన్నచిన్న crushers పెట్టుకొని ఆడుకొనే రైతులమీద ఈ పన్ను భారం పడకుండా చూడవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. బుచ్చిరామయ్య (కొవ్వూరు):—అధ్యక్షా, క్రొత్తగాపెట్టినబిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. బలహీనులకు protection యివ్వాలని బలవంతులకు protection యివ్వనవసరములేదనే విషయం మనరాజ్యాంగంలో ఉన్నది. అదేసిద్ధాంతాన్ని తీసుకున్నట్లయితే పెద్దఫ్యాక్టరీలకు protection యివ్వడం చాల అన్యాయం అని నేను మనవిచేస్తున్నాను. ఖండసారి ఫ్యాక్టరీలు అంటే అనేకమైన స్థానికపరిస్థితులను అనుసరించుకొని అక్కడఉండే రైతులమీద ఆధారపడి, ఆ ఫ్యాక్టరీయొక్క రేటుమీద ఆధారపడి వారి స్వశక్తిమీద చేయాలిగాని వేరే చేయడానికి వీలులేదు. పెద్ద factory ల యొక్క protection కోసం ఖండసారి ఫ్యాక్టరీలను పెద్ద ఫ్యాక్టరీలతో సమానమైన rules వర్తింపచేయడం చాల అన్యాయమని నేను మనవిచేస్తున్నాను. చాగల్ Sugar Factory ఉన్నది. ఆ చుట్టుపట్ల కొన్ని ఖండసారి ఫ్యాక్టరీలు ఉన్నాయి. చెఱకు చాగల్ ఫ్యాక్టరీ తీసుకొని పరిస్థితిలో ఈ ఖండసారి ఫ్యాక్టరీలు లేకపోతే చెరుకు delivery కాక రైతులు అనేకకష్టాలుపడి చాల నష్టపడే పరిస్థితి ఏర్పడిఉండేది. కాబట్టి ఖండసారి ఫ్యాక్టరీకి protection యివ్వాలి. పెద్ద ఫ్యాక్టరీగురించి చిన్న ఫ్యాక్టరీలకు protection లేకపోవడం చాల అన్యాయమని మనవిచేస్తున్నాను. పన్నుల విషయంలోకూడ ఖండసారి ఫ్యాక్టరీలకు pro'ection ఇచ్చి పండిన చెఱకు పంటలో పెద్దఫ్యాక్టరీకి, చిన్నఫ్యాక్టరీకి competition పద్ధతి చేసినట్లయితే రైతుకు benefit

అవుతుందిగాని చిన్నమిల్లులకు పెద్దఫ్యాక్టరీలయొక్క rules ను apply చేసి ఆవిధంగా ఖండసారి ఉద్యమానికి దెబ్బతీయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను Manures చెరుకుపంటఅంటే చాల costly అయినవ్యవసాయం. ఈవ్యవసాయానికి సరైన time లో manures supply చేయకపోయినట్లయితే రైతుకు చాలదెబ్బతగులుతుంది. సరైన కాలంలో చెఱకుపండించే రైతుకు manures supply చేయనట్లయితే చాలకష్టపడవలసి వస్తుందని మనవిచేస్తున్నాను. మా జిల్లా package scheme కు సంబంధించినది, ఆంధ్రరాష్ట్రంలో అన్నిజిల్లాలకంటే మాజిల్లాకు manures ఎక్కువ supply అవుతాయి. కాని రైతులకు ఎప్పుడూకూడ సరైన time లో అందడంలేదని మనవిచేస్తున్నాను. ఈ విషయంలోకూడ వ్యవసాయమంత్రిగారు శ్రద్ధతీసుకొని చెరుకుపండించే రైతులకు సరైనహామీ వచ్చేపద్ధతిన ఈ చట్టాన్ని సవరించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి (పీలేరు) :—అధ్యక్షా, Section 3 లో ఈ amendment చెరుకు ఉత్పత్తి దారులనుండి ప్రభుత్వము నామనిర్దేశము చేయు 9 మంది వ్యక్తులు అని ఉన్నది. జిల్లా జిల్లాకు ఉత్పత్తిదారుల యొక్క సమస్యలు వేరు వేరుగా ఉంటున్నాయి. ఆ సమస్యలన్నీ ప్రభుత్వం వారి దృష్టికి తేవడానికిగాని లేకపోతే ఆ కమిటీలో చర్చించుకోవడానికి గాని వీలుగా ఉండడానికి 9 నుంచి 17 మంది వ్యక్తులు ఉత్పత్తి దారుల నుంచి నామనిర్దేశం చేయడానికి మంత్రిగారు ఆలోచన చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం: ఈ tax వేయడంలో ఆలోచించాలి; ఈ సంవత్సరం కరువు కాటకాలతో చెరుకు పెద్ద పెద్ద షుగర్ మిల్సుకే రాలేదు. ఖండసారీ షుగర్ యూనిట్సుకు అంతకంటె ఎక్కువ లభించ లేదు, కనుక ఈ పన్ను రేపు సంవత్సరం నుంచి అమలు తేవడంలో మంత్రిగారు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. విజయ నరసింహారాజు (అత్తిలి):—అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన యీ బిల్లును ఆమోదిస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. సౌకర్యాలు కలుగజేయ డానికే పన్నులు విధిస్తున్నారుగాని చిన్న ఫాక్టరీస్‌కు తక్కువ విధించాలి. ముఖ్యంగా ప్రభుత్వం వారు గుర్తించవలసినది రైతుల సమస్య. మా జిల్లాలో వరి పండించిన వానికి ఉన్నంత లాభసాటిగా షుగర్‌కేను పండించిన వానికిలేదు, చెరుకు పండించుటకు ఒక్కొక్క ఎకరానికి 1 వెయ్యి; 1200 లు దాదాపు ఖర్చు అవుతుంది. 25,30 టన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుంది. రేటు చూస్తే రు. 57 లు మాత్రమే ఉన్నది. దీనిని బట్టిచూస్తే వరిసాగులో 20,25, బస్తాల పంటకు వచ్చిన ఆదాయం చెరుకులో రావడం లేదు. టన్నుకు రు. 65, 70, ల వరకు ధర పెంచడం, సెంట్రల్ గవర్నమెంటుకు రికమెండ్ చేసి రైతును ఎక్కువగా ప్రోత్సహించడం చేస్తేగాని షుగర్ మిల్సు ఆడటం సంభవించదు. ఇప్పుడు బెల్లంకు ఉన్నంత ధర పంచదారకు లేదు. అందువల్ల ఫాక్టరీకి చెరుకు రావడం లేదు. ఈ పన్నులు విధించకుండ రోడ్లు వగైరా సౌకర్యాలకు అవకాశం ఉండదు. కాని పెద్ద ఫ్యాక్టరీలకు ఏ విధంగా వేయాలో, యీ ఖండసారీ ఫ్యాక్టరీలకు ఏ విధంగా వేయాలో జాగ్రత్తగా ఆలోచించి

తగురీతిగా వేయాలి. Private Sugar factories, Co-operative Sugar factories ఉన్నవి. Co-operative Sugar factories విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపించవలెనని మనవిచేస్తున్నాను Officers కూడ private factories కి యిచ్చినంత సదుపాయం Co-operative factories కి యివ్వటం లేదు. Co-operative factories కు ఎక్కువ చెరకు వచ్చి తక్కువ ఉత్పత్తి కావడానికి కారణం విచారించి తగు చర్యలు తీసుకొని, ఉత్పత్తి పెంచేందుకు తోడ్పడాలి. Co-operative factories అంటే ప్రజలు పెటుకొన్నవి. Private factories యిద్దరు, ముగ్గురు లక్షాధికారులతో, కోటీశ్వరులతో పెట్టినవి. Co-operative factories విషయమై తగు శ్రద్ధ చూపించనిచో అవి వెనుక పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం తగు శ్రద్ధ చూపమని వినయ పూర్వకముగా కోరుతున్నాను. రోడ్ల విషయంలో కూడ sugar cess లో నుంచి factory ప్రాంతానికి చాలా డబ్బు వస్తోంది. కాని ఆ డబ్బు ఏ రకంగా పరిణమించిందంటే ఏ పరిషత్తుకు కూడ ఆగ్రాంటు యిచ్చి, చేయమంటే వారు ఫ్యాక్టరీకి సంబంధించిన రోడ్లు వేయలేదని మనవిచేస్తున్నాను. ఫ్యాక్టరీకి ముఖ్యమైన రోడ్లు వేయడం జరుగలేదు. అది కూడ ఫ్యాక్టరీ యజమానికి రెకమెండేషన్ అధికారం యిచ్చి పరిషత్తు ఆ రెకమెండేషన్ ప్రకారం చేయాలిగాని, పరిషత్తు యిష్టమొచ్చినట్లు చేస్తే ఆ డబ్బు ఫ్యాక్టరీకి, ఏమైన అయితే చెరుకు రూపేనా యిచ్చాడో అతనికి ఆ సదుపాయం జరగడంలేదు. ప్రభుత్వం యిది జాగ్రత్తగా ఆలోచించి రైతుకు సదుపాయాలు కలిగేలా చూడాలని కోరుతూ యీ బిల్లు ఆమోదిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వొబ్బిలిశెట్టి రామారావు (విజయ నగరం):—అధ్యక్షా, దీనిని వ్యతిరేకిస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ఇవతల పన్నులు వేసినప్పుడు అవతల పండించే రైతుకు గాని, వినియోగ పరిచే వ్యక్తికి గాని ఏ విధంగాను భంగం రాకుండ చేయడం ఒక విధానం. లేదా ప్రస్తుతం ఉన్న ధరలను పెరుగనివ్వకుండా, ఆహార వస్తువులు ఎక్కువ ఉత్పత్తి అయ్యేట్లు చేయడం. ఈ రెంటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏదైనా బిల్లును పెట్టుతోందా అనేది పరిశీలించాలి. ఈ 3½ Purchase tax వేసినప్పుడు సహజంగా మిల్లు వారుగాని, వర్తకుడుగాని, కొన్నప్పుడు రైతుకు యిచ్చే ధరలో 3½ తగ్గించుకొని కొనడం సహజం. దానివల్ల రైతుకు తను అనుకొన్న రేటుకంటే తక్కువవస్తోంది. ఇక కొన్నటువంటి ఫ్యాక్టరీ దారు యివన్నీ కలుపుకొని తనకు గిట్టుబాటు రేటు ఎక్కువగా పెట్టి అమ్మడం సహజం, దానివల్ల వినియోగదారునకు ధర ఎక్కువ అవుతున్నది. చిన్న ఇండస్ట్రీస్ అనేవి ప్రోత్సహిస్తాము. రైతుకు మిగతా కూలి నాలి చేసుకొనేవారికి సహాయం చేస్తామనేటటు వంటి ప్రభుత్వ ఆశయానికి దెబ్బ తగులుతోంది. ఉత్పత్తి చేసే వానికి, పండించే వానికి కూడ ప్రోత్సాహం ఉంటే తప్ప, లేకపోతే దానివల్ల నిరుత్సాహ పడుతారు, పెద్ద మిల్లులో తయ్యారయ్యే పంచదారను విదేశాలకు పంపి దావవల్ల exchange సంపాదించడం కోసం, లేకపోతే కంట్రాక్టు సప్లయి చేయడం కోసం, ఎక్కువగా రవాణా చేసినప్పుడు మనకు యిక్కడ కావలసినటువంటి సప్లయి, ఆహారానికి సంబంధించి దీనిని ప్రోత్సహిస్తే తప్ప లేకపోతే మళ్ళి దీని కొరత కూడ ఏర్పడదానికి

అవకాశం ఉంటుంది. కాబట్టి యీ రకమైన బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు బాగా ఆలోచించి చేయాలి. వినియోగదారునకు గానీ పండించే వారికి గాని నష్టం రాకుండా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ బిల్లు రైతాంగానికి ఉపయోగకరంగా ఉన్నట్లు కనబడుటలేదు. పంచదార మిల్లులు కొన్ని పబ్లిక్ రంగములో ఉన్నవి. కో-ఆపరేటీవ్ సెక్టార్‌లో కొన్ని ఉన్నవి. ప్రయివేటు యాజమాన్యం క్రింద కొన్ని ఉన్నవి. ఇప్పటికే షుగర్ ఫ్యాక్టరీస్ క్రింద చెరుకుపండించే రైతులు ఇక్కట్లపాలు అవుతున్నారు, కష్టనష్టాలకు గురిఅవుతున్నారు. చెరుకు mature అయిన తర్వాత ఫ్యాక్టరీస్‌కు తీసుకవెళ్లడానికి permits కావాలి. Mature అయిన తర్వాత పర్మిట్సు యివ్వకపోతే dryage క్రింద కొంత పోతుంది. రికవరీకి తక్కువ వస్తోంది. బందరుపోయే రోడ్డుమీద ఉయ్యూర్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద చెరుకు తీసుకపోయిన బండ్లు వరుసగా మైలు, మైలున్నర దూరము పొడుగున ఉండి వైట్‌చేస్తూ ఉంటాయి. ఈ షుగర్ ఫ్యాక్టరీసు నిర్మాణానికి ఒక కోటి రూపాయలు అవుతుంది. ఖండసారి యూనిటుకు 10 లక్షలు అవుతుంది. దీనికి Small Scale Industries క్రింద ప్రభుత్వం కూడ aid యిస్తుంది. ఈ పంచదార ఫ్యాక్టరీస్‌కు, ఫ్యాక్టరీ జోన్సు అని create చేశారు. ఆ జోనులో ఉన్న రైతులు తప్పని సరిగా ఆ ఫ్యాక్టరీకే చెరుకు సప్లయి చేయాలి. దానివల్ల రైతులు యిక్కట్లకు గురిఅవుతున్నారు. అలా కాకుండ ఖండసారి మిల్సు ఏర్పాటు చేస్తే రైతాంగానికి అనువుగా ఉంటుంది. Mature cane తయ్యారు అయినప్పుడు తీసుకువెళ్లి సప్లయి చేసే అవకాశం ఉంటుంది. ఖండసారి యూనిట్సును encourage చేసి రైతులకు అటువంటి సౌకర్యం కలుగజేయాలని మనవి చేస్తున్నాను.

Sulphur దొరుకుటలేదు. అది bleaching కు అవసరం. Foreign exchange యిబ్బంది వలన అది దొరకటంలేదు. Sulphur తెప్పించి, ఈ యూనిట్సును ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని మనవి చేస్తున్నాను. పంజాబ్‌రాష్ట్రంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ బాగా అభివృద్ధిచేశారు. అలాగే మన ప్రభుత్వం కూడ అభివృద్ధిచేసి, రైతులకు నిండైన ప్రోత్సాహం కలుగజేయాలి. మెట్రిక్ టన్నుకు మూడున్నర రూపాయలు పర్చేజ్‌టాక్సు విధిస్తామని ఆ డబ్బుతో ఆ రైతాంగానికి ఉపయోగపడేటట్లు పనులు చేస్తామని అంటున్నారు. విధించటం జరుగుతున్నదిగాని, రైతులకు పనులుమాత్రం జరగటంలేదు. ఖండసారి యూనిట్సు ఓనర్సు రైతుల దగ్గరనుండి తక్కువధరకు కొనటం జరుగుతున్నది. ఆ విధంగా రైతాంగం నష్టపడుతున్నది. కనుక వ్యవసాయశాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లు రైతాంగానికి అంత ఉపయోగకరంగా లేదని మనవి చేస్తున్నాను. నేను వారి దృష్టికి తెచ్చిన సూచనలు వారు సానుభూతితో పరిశీలిస్తారని అనుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. వెంకటరామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు రైతులకు అంత ఉపయోగపడేలాగా లేదని మనవి చేస్తున్నాను. ఇప్పటికే రైతులపై సుగర్ పంటమీద అధికమైన పన్ను విధిస్తున్నారు. ఖండసారి

ఫ్యాక్టరీలకు పోయే కేన్‌మీద కూడ పన్ను విధిస్తున్నారు, అది సరైన పద్ధతికాదు. శ్రీకాకుళంజిల్లా, పార్వతీపురం తాలుకాకు సంబంధించి 4 ఖండసారి ఫ్యాక్టరీలు ప్రభుత్వంవారు ఇచ్చి ఉన్నారు. ఇపుదు రెండే పనిచేస్తున్నాయి. ఆ రెండు ఫ్యాక్టరీలకు కూడ ఇప్పటికే సరైన కేన్ లభించటం చాలా దుర్లభంగా ఉంది. అవి ఒక నెల మాత్రమే పనిచేయటం జరుగుతున్నది. పార్వతీపురం తాలూకా గరికుమిల్లిలో ఒక ఫ్యాక్టరీ ఇచ్చారు, దానికి దగ్గరలో బొబ్బిలి తాలూకా గ్రామానికి ఇంకో ఫ్యాక్టరీ ఇచ్చారు. ఈ రెండింటి దూరము రెండు మైళ్లు మాత్రమే. ఈ సుగర్ ఖండసారి యూనిట్స్‌కు పోటీ పద్ధతిమీద పర్మిట్స్ ఇవ్వటంజరిగింది. అది నివారించ వలసినదిగా మనవిచేస్తున్నాను. ఇపుడు పార్వతీపురం తాలూకాలో పనిచేస్తున్నటువంటి ఆ రెండు ఖండసారి సుగర్‌మిల్లులు ఒకనెల సీజన్‌కూడ పూర్తిగా జరగటం చాలా కష్టంగా ఉంది. దానివల్ల యజమానులు ఇబ్బంది పడుతున్నారు. ఒక తాలూకాలోనే 4 ఖండసారి ఫ్యాక్టరీలు ఉన్నందువల్ల అక్కడి రైతులు కేన్ సప్లయిచేయలేక పోతున్నారు. దానికితోడు పార్వతీపురం తాలూకానుండి చెరకు కొంత, అక్కడకు దగ్గరలో ఉన్న పెద్ద ఫ్యాక్టరీ సీతానగరం వెళ్ళే పరిస్థితి ఉంది. ఆ రేట్స్‌కూడ పెద్ద ఫ్యాక్టరీలకు, ఖండసారి ఫ్యాక్టరీలకు డిఫరెన్స్ ఉంది. అదికూడ ప్రభుత్వం వారు పరిశీలించి, ఖండసారి ఫ్యాక్టరీలకు పెద్ద ఫ్యాక్టరీలకు ఒకటే రేటు నిర్ణయించ వలసినదిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు పైకి కనుపించినంత గంభీరంగా లోపలలేదు. ఎకనమిక్స్ రెండు రకాలుగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దేశం మెత్తంలో ఉన్న ప్రొడక్షన్‌లో ఎంత పర్సంటేజ్ రిటరన్ రావటానికి ప్రయత్నించాలి — అన్నది ఒక వైపున ఉంది. రెండవవైపున ఇండివిడ్యువల్‌గా కాటేజ్ ఇండస్ట్రి నడుపుతున్న వారి ఇండివిడ్యువల్ ఎకానమీ కూడ స్టడీ చేయవలసి ఉంది. ఈ రెండూ సమన్వయంచేసి ఆలోచిస్తే, యీ ఖండసారిమీద వేసిన పన్ను బెల్లంమీద, ఇతరవాటిమీద కూడ వేయటానికి ప్రయత్నం చేయటం బేసిక్‌గా తప్పు. ఆబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఖండసారి మీద వేస్తున్నామని అంటూ — దాంతోబాటు బెల్లాన్ని కూడ దీనిలో కలిపారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— దానిని గురించి ఖండసారి ఫ్యాక్టరీవారు నా దగ్గరకు రిప్రజెంటేషన్ వచ్చారు. ఆ బెల్లము — అన్నది (గర్ అన్నది) రిమూవ్ చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—బెల్లంవారు బయటపడ్డారు కొంతవరకు ఫరవా లేదు. నిజామాబాదులో ఒక ఖండసారియూనిట్ ఉన్నది. దానికి గవర్నమెంట్ కాటేజ్ ఇండస్ట్రిక్రింద డబ్బుయిచ్చారు. ఆడబ్బు అంతా ఎంతమింగాలో అంతమింగగా, మిగిలిన దాంతో అక్కడ ఒక ఖండసారియూనిట్ పెట్టారు. వారిని, గ్రామాలలో ఉన్న చిన్న ఖండసారియూనిట్స్ వారిని — ఇద్దరిని ఒకటే లెక్కకట్టి, ఆ ఇద్దరిమీద సమానంగా వేస్తామంటే—ఇది — ఈక్విటీదృష్ట్యా, వాళ్ళ ఎకనమిక్స్ దృష్ట్యా - చాలా పొరపాటు.

5 మెట్రిక్ టన్నులు మినిమమ్ పెట్టి–అంతకు మించినదానిమీద వేస్తామంటున్నారు. అది చాలదు. కనీసం 100 టన్నులు అయినా ఉంచితేగాని వారికి ఉపయోగపడదు. అసలు 30 టన్నులు పెడితేగాని అతడికి ప్రయోజనంరాదు. లేకపోతే నష్టపడుతాడు. దీని ద్వారా మనం తీసుకొంటున్న డబ్బు జనరల్ ఫండ్‌లోకి పోతున్నది. ప్రతిఫలవా యీ డబ్బు వారి ప్రయోజనాలకొరకే ఖర్చు పెడతామని అంటారుగాని – ఇది జనరల్ టాక్స్ క్రింద వసూలుచేయబడి, జనరల్‌ఫండ్‌లోకి పోతున్నది. మొదలు యీ పని చేసింది యివాళ ఫుడ్‌మినిస్టర్‌గా యీ బిల్లు తెచ్చినటువంటి తిమ్మారెడ్డిగారే. అంతకు ముందు ప్రత్యేకంగా సుగర్‌కేన్ సెస్సు ఉండి–ఆ డబ్బు ప్రతేక్యంగా సుగర్‌ఫ్యాక్టరీల ఏరియాలలో రోడ్స్‌కు ఖర్చు పెట్టాలని ఉండేది. ఆ డబ్బుకూడ జనరల్‌ఫండ్‌లో ఎందుకు కలపకూడదని చెప్పి–దీనిలో కలిపివేశారు. కాబట్టి, యీ బిల్లుకు సంబంధించిన ఆర్థికవ్యవహారాలు వివరంగా అన్నీ స్టడీ చేయటానికి యీ బిల్లును సెలక్ట్ కమిటీకి వేస్తే బాగుంటుంది. మొదలు – ఇది మనీబిల్లా, ఆర్డినరీబిల్లా – అన్నది స్పీకర్‌గారు చెప్పాలి. నా కంటెన్షన్ ఏమిటంటె–ఇది మనీబిల్లు. టాక్స్ అని వ్రాశారు. లెవీ అని చెప్పి–తప్పించుకొందామన్నా–(ఇదివరకు కాశేశ్వరరావు గారు లెవీ టాక్స్ కాదని రూలింగ్ ఇచ్చారు.) యీ బిల్లులో టాక్స్ అని వ్రాశారు. టాక్స్‌బిల్లు ఎప్పుడూ మనీ బిల్లు అవుతుంది. మనీ బిల్లు అయితే గవర్నర్‌గారి పర్మిషన్ ఉన్నదా అన్న ప్రశ్న వస్తుంది. గవర్నర్‌గారు చేసిన ఆర్డినెన్స్‌యే ఇపుడు బిల్లుగా వచ్చింది కాబట్టి, వారి పర్మిషన్ ఉంది అనవచ్చును.

సుగర్‌కేన్‌ను దీనికి వాడినందువల్ల అసలు మొత్తం ప్రొడక్షన్‌లో వచ్చే నష్టాన్ని మనం ఎట్లా సర్దుకొంటాము? అసలు ఇపుడే ప్రొడక్షన్ తగ్గింది, సుగర్ కేన్ తక్కువ పండుతున్నది అని అనుకొంటున్నాము. దీనికి రిటరన్ 4 పర్సెంట్, 5 పర్సెంట్‌కన్నా రాదని ఇందాక రామచంద్రారెడ్డి గారు చెప్పారు. అవతల తొమ్మిదిన్నర పర్సెంట్ వచ్చేదానికి–ఇపుడు మనం 4 పర్సెంట్‌కే దీనిని తీసుకొన్నట్లయితే, మొత్తంగా దేశంలోఉన్న ఉత్పత్తిలో సుగర్ ఎంత దెబ్బతింటుంది? ఇక్కడ ఉన్న కాటేజ్ ఇండస్ట్రీస్, మిక్సెడ్ ఎకానమీ – రెండూ ఆలోచించినపుడు క్రిందవున్న కాటేజ్ ఇండస్ట్రీస్‌వారు ఏమౌతారు అన్న ప్రశ్నవచ్చింది. ఇవన్నీ ఆలోచించినప్పుడు అసలు యీ బిల్లు కరెక్ట్‌కాదని చెబుతున్నాను. ఒకవేళ యీ బిల్లు తేదలచుకొంటే–అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించటానికి దీనిని సెలక్ట్ కమిటీకి వేయాలని కోరుతున్నాను. మే నెలవరకు దాని పరిశీలన పూర్తిచేయవచ్చును గాబట్టి – యీ ఆర్డినెన్స్ లాప్స్ కావలసిన అవసరం ఉండదు. కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్‌చేయాలని కోరుతున్నాను. బెల్లమును మినహాయించినందుకు వారికి అభినందనలు తెలపాలి. ఎవరు సగం పేరు చెబితే–ఆ సగంపేరు వాడతారు. ఇందులో బెల్–అన్నారు. అంటే ఏమిటో తెలియదు. గర్ కూడ అట్లాగే వచ్చింది. గుడము అన్నది సంస్కృతము. హిందిలో గుడ్ అన్నారు గుడ్ గుర్ అయింది. చివరకు గర్ అయింది. అట్లాగే బెల్లానికి కూడ బెల్ - అని అన్నారేమోనని నాకు అనుమానంగా ఉంది, ఏమైనా యీ బిల్లును సెలక్ట్‌కమిటీకి రిఫర్‌చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ప్రభుత్వంవారి పాలసీ ఏమిటో అర్థంకాకుండా ఉంది. ఎందుకంటే — It seems to be running in so many contradictions that we are not able to catch the central point. వారి బడ్జెట్ చూస్తే — అందులో ఉన్నటువంటి ప్రతిపాదనలన్నీ ఒక రకంగా ఉంటాయి. కాని తద్ వ్యతిరేకమైన చట్టాలన్నీ మన నెత్తిన పడుతూవుంటాయి. అగ్రో ఇండస్ట్రీస్ పెట్టాలని వారి పాలసీ, వారి అభిప్రాయము. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌చేయాలి అని మన బడ్జెట్‌లో వాటికి ఎమౌంట్ దిక్కు లేకుండా కేటాయిస్తూవుంటాము. తర్వాత విలేజ్ ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలని డోల్స్ పేరుతో ఇస్తూవుంటాము. కాని ఇక్కడ వాటన్నింటిని కేన్సిల్ చేసే బిల్లు ఒకటి తెచ్చి, యీ టేబుల్‌మీద పెడతాము. అసలు యీ ప్రభుత్వంవారి పాలసీ ఏమిటో నేను కనుక్కోవాలని అనుకొంటున్నాను. ఒక విషయానికి మాత్రం నేను ప్రభుత్వాన్ని అభినందించాలి. దేనికి మేము దీనిమీద పన్ను వేస్తున్నాము అంటే—చిన్న చిన్న units అన్నీ కలిసి పెద్ద పెద్ద units మీద దాడిచేస్తున్నాయి, మేము వాటిని రక్షించడానికి చిన్న units మీద దాడి చేస్తున్నాము అని statemant of objects and reasons లో clear cut గా చెప్పారు. Government policy clear cut గానే ఉన్నది. A Government which represents the monopolists and the landlords can never come to the rescue of the smaller interests. అది inevitable phenomena. ఆ phenomena ను చాల clear cut గా గవర్నమెంటు వారు చెప్పారు. It is to lessen the unhealthy competition of Kandasari units in the State of sugar factories. competition లో ఉన్నది Sugar factories కాదు. ఖండసారి units వచ్చి వీటిని మింగి వేస్తున్నాయట. ఈ మింగడానికి వీరు అడ్డుపడుతున్నారు. దానికిగాను ఖండసారి units ను మేము ఖూనీ చేయదలచుకున్నాము అని బయలుదేరారు వీరు. ఇదంతా చూస్తుంటే నాకు ఏమి అనిపిస్తున్నదంటే - మనందరికి తెలుసు. జైళ్లల్లో రేపో ఎల్లుండో ఉరిశిక్ష పడుతుంది, ఇక ఉరితీసివేస్తారు అనగా వాడినిపిలిచి నాయనా, నీకేమైన కోరికలువుంటే చెప్పు, ఏమేమి తినాలని నీకు యిష్టం వున్నదో చెప్పు పెట్టిస్తాను. ఎల్లుండి నిన్ను చంపేస్తాను అంటారు. అట్లాగే మన ప్రభుత్వంవారు చిన్నచిన్న units ను కాపాడడానికి పెద్ద commissions ఏర్పాటు చేస్తారు. committees ఏర్పాటుచేస్తారు. వాటికి డబ్బు కేటాయిస్తారు, వాటికి పంచుతారు. దేనికి అంటే ఈ దినం పంచుతాము, రేపు చంపేస్తాము అని. అది ఒక policy గా సాంప్రదాయంగా వీళ్ళు పెట్టుకొన్నట్లుగా వున్నది. లేకపోతే వాళ్ళ policy కి విరుద్ధమైన చర్యను ప్రభుత్వం ఈ రూపంలో sudden గా తీసుకువచ్చి పెడుతుందని నేను అనుకోను, అందులో తిమ్మారెడ్డిగారు, వారు, ఖాది కమిషన్‌లో ఒకసారి పని చేసినవారు. రైతుల తరపున చిన్నతరహా ఉత్పత్తిదారుల తరపున మాట్లాడుతూ వుండేవారు. ఈ దినం పెద్దవాళ్ళ తరపున వచ్చి మాట్లాడి వాళ్ళను రక్షించడానికి కంకణం కట్టుకొని ముందుకువచ్చి ఈ బిల్లు ప్రవేశపెట్టారు అంటే నాకు ఆశ్చర్యంగా వున్నది. ఇది పన్నుల చట్టంకాదు అని మనం ఎవరము చెప్పడానికి వీలులేనటువంటి చట్టం. ఇది పన్నుల చట్టం అని చెప్పలేదు కాబట్టి Joint Select Committee కి పంపించాల్సిందని నేను ఒక amendment యిచ్చాను. ఇది పన్నులచట్టం అవునా

కాదా అని తీర్పు చెప్పవలసింది స్పీకరుగారు. ఇది పన్నుల చట్టం అయితే దీనికి గవర్నరుగారి ఆమోదంవున్నదా? Ordinance pass చేసినంత మాత్రాననే ఆమోదం ఉన్నదని మనం ఇట్లా తీసుకోడానికి వీలు వుంటుందని నేను అనుకోను. There must be a specific reference to the Speaker that this is a Money bill and therefore it has to be taken as a Finance Bill. అటువంటిది ఏదైన ఉన్నదోలేదో స్పీకరుగారు తెలియచేయాలి. Money Bill అయ్యేటట్లయితే Taxation Bill అయ్యేటట్లయితే దీనిని మనం జాగ్రత్తగా ఆలోచించి ఏరూపంలో Select committee . . .

Mr. Speaker:–It has been obtained.

Sri T. Nagi Reddy:–So, shall we take it as a taxation bill.

Mr. Speaker:–Yes.

Sri T. Nagi Reddy:–In which case the Governor has begun very well.

Mr. Speaker:–For the information of the House, let me read out the recommendation of the Governor: Date 17–4–67. "In pursuance of clause 1 of Article 207 of the Constitution of India, I, Pattam Thanu Pillai, Governor of Andhra Pradesh, hereby give my recomendation to the introduction in the Andhra Pradesh Legislative Assembly of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill 1967."

శ్రీ టి. నాగిరెడ్డి:—ప్రభుత్వంవారు చాల చక్కగా క్రొత్త ఎన్నికలు తరువాత వారి పద్ధతిని ప్రవేశపెట్టారు. We are very glad.

Mr. Speaker:–In the Statement of Objects and Reasons, it is said "..It is proposed to amend the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act, 1961, so as to provide for the Levy of tax.." so, it is clear even from the statement of objects and reasons.

Sri T. Nagi Reddy:–Tax is to be levied on the sugarcane used, so on and so forth. నేను Joint Select Committee కి పంపమని యిచ్చిన amendment is it in order? Finance Bill అయ్యేటట్లయితే పోవడానికి వీలులేదు అనుకుంటాను.

Mr. Speaker:–No.

Sri T. NAGIREDDY:— Therefore that becomes out of order. చిన్న చిన్నవాళ్ళ మీద పన్నులు వేసే సాంప్రదాయాన్ని ఎన్నికలు అయిపోయిన ఒక నెల లోపలనే ప్రవేశపెట్టి ప్రభుత్వంవారు తమ నిజస్వరూపాన్ని ప్రదర్శించినందుకు నేను తప్పని సరిగా అభినందించాల్సిన అవసరం ఉన్నది. అది సహజంగా నాగి policy లలో ఉండే లక్షణమేనని నేను అనుకుంటున్నాను. ఈ బిల్లు మొదటి clause నుంచి తుది clause వరకు opposition లో ఉన్న మేము తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నది. అన్ని రకాలుగా యిది అనవసరమైన బిల్లు అని మా అభిప్రా

యము. Sugar ఎక్కువగా produce చేయాలనేటట్లయితే యిది పద్ధతి కాదు. ఖండసారి production reduce చేసి దానిని నాశనం చేసి sugar యొక్క ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉన్నదని నేను అనుకోవడం లేదు, దానికి తగువైన regulations గాని, తగిన విధంగా ఉత్సాహపరిచే సూచనలుగాని లేక plans గాని అమలుజరిపేటట్లయితే దేశంలో అవసరమైన sugar ఉత్పత్తిని అధికం చేయగలరు. దానికిగాను యింకొకదానిని ఉరి తీయవద్దని, దానిని నాశనం చేయవద్దని నేను ప్రార్థించ దలచుకొన్నాను. ఎప్పటికప్పుడు దేశంలో చిన్న చిన్న వృత్తులవాళ్ళందరు in the natural course of things, పోవలసినవి పోతూనే ఉన్నాయి.

Handloom Industry ఎంత క్షీణదశలో ఉన్నదో మనం విన్నాము. దానికి ప్రభుత్వంవారు తీసుకొన్న చర్యలేగాక, natural గా వచ్చే పరిణామాలు కూడ చూస్తే దానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అటువంటి పరిణామాలే దీనికి ఉన్నాయని నా అభిప్రాయము. అయితే తొందరపడి దానిని నాశనం చేయాలని తీసుకొనే చర్యలకు నేను వ్యతిరేకం. అటువంటి చర్యలు తీసుకోవడం వల్ల దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. దేశంలో చిన్న వృత్తిదారులు నాశనం అవుతారు. దేశంలో పెద్ద పెద్ద వాళ్ళకు రక్షణ యిచ్చి, చిన్నవాళ్ళు నాశనమైపోయే దుర్గతికి ప్రభుత్వం పాలుపడచేస్తున్నది. అందుచేత ఈ బిల్లును మేము అన్నివైపుల నుంచి తీవ్రంగా వ్యతిరేకించాలని నిర్ణయించుకున్నాము.

Mr. SPEAKER :—Now, I request the Minister to reply to the points raised during the discussion.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— అధ్యక్షా ! దాదాపు 20 మంది సభ్యులు చక్కని సలహాలు యిచ్చినారు. గవర్నమెంటును అభినందించినారు. నన్ను అభినందించినారు. అందుకు వారికి ప్రత్యేకంగా నా నమస్కారములు అర్పించుకుంటున్నాను. రైతులు అనేవారిని నేను ఉన్నచోట ఏ యిబ్బంది వచ్చినా వాళ్ళను నేను రక్షించుకుంటాను అనే మాటను చాలమంది చెప్పినందుకు నేను కృతజ్ఞుణ్ని. ఆ రకంగా రక్షించుకోగలనని ఈ సందర్భంలో కూడ మనవి చేస్తున్నాను. పన్నులు వసూలు చేసినా దానిని మళ్ళీ ప్రజలకే ఖర్చుపెడతారనే సంగతి కూడ అందరికి తెలిసినదే. ఒక స్నేహితులు ఈ పన్నులో నుంచి ఖండసారి factory areas ను కూడ develop చేయాలి అన్నారు. చక్కని సలహా. రెండవది మిత్రులు research చాల అవసరం అని చెప్పారు. ఖండసారికి సంబంధించి నేను వినడంలో U. P. లో 8.5% వస్తుంది. మనది చాల తక్కువగా ఉన్నది. అలాంటి research station యిక్కడ పెడితే బాగా ఉంటుందని ఖండసారి ఫ్యాక్టరీవాళ్లు చెప్పినారు. ఇంవాక ఉపన్యసించిన మిత్రులు కూడ చెప్పినారు. అది ఎంతవరకు వీలు ఉంటుందో చూద్దాము. అసలు ఖండసారి return $\frac{1}{2}$% ఎక్కువ అయినా అది కొన్ని వేలు లక్షల క్రిందికి మనకు ఉపయోగంగా ఉంటుంది. ఖండసారి ఫ్యాక్టరీలను encourage చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యము. ఇంతా చూచుకుంటే మన state లో 3 లక్షల ఎకరాలపైన చెరుకు క్రింద ఉంటే sugar factories, ఖండసారి units గాని దానిలో 1/3 కంటె ఎక్కువ cover చేసినట్లు కనపడదు. ఇంకా రెండు లక్షల ఎకరాలు ఉన్నవి. పెద్ద ఫ్యాక్టరీలుగాని

చిన్న ఫ్యాక్టరీలుగాని ఏర్పాటుచేసుకునేదానికి చెరుకు పండించే రైతుకు గిట్టుబాటు ధరలు ఉన్నాయా అవన్నీ యిప్పుడు చెప్పడం అప్రస్తుతమేమో పెద్ద ఫ్యాక్టరీలను కాపాడుకోవాలి. చిన్న ఫ్యాక్టరీలను కాపాడుకోవాలి. ఈ రెండింటికి సంబంధం లేనివాళ్ళు బెల్లం ఉత్పత్తిచేసే రైతులను కూడ కాపాడుకోవాలి. బెల్లం ధర ఈ దినం హెచ్చుగా ఉన్నది. దానివల్లనే factory లకు cane తక్కువ వస్తున్నది. కొంత మంది జ్ఞానులు చెపుతున్నారు. బెల్లం ధర పడిపోయేదానికి మార్గాలు ఏమి ఉన్నాయో చూడండి, ఆ విధంగా చేసేటట్లుఉంటే factory లకు చెరకు వస్తుంది అంటున్నారు. ఇంకా కొంతమంది విజ్ఞులు చెపుతున్నారు. చక్కెర కంటె బెల్లంతింటేనే ఆరోగ్యంగా ఉంటుంది, బెల్లం తినేటట్లు చేస్తే బాగా ఉంటుంది. రేపు ప్రొద్దున చక్కెర లేదు అనే వాళ్ళకు బెల్లం యిస్తే బాగా ఉండదా అనేవాళ్లు కొంతమంది ఉన్నారు. అవన్నీ controversial problems. నేను కేంద్రప్రభుత్వానికి మనవి చేసుకున్నాను. చెరకు ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. చెరకు ధర పెంచకుండా ఉన్నందువల్ల ఫ్యాక్టరీలకు వచ్చే చెరకు తగ్గిపోతుంది. బెల్లం ధర తగ్గించుదామని రైతును షుక్కులు మూసి వీటి ధర తగ్గించి cane అంతా factory లకు వచ్చేటట్లు చేయాలనే ఆలోచన కొంతమందికి ఉన్నది. వారితో నేను ఏకీభవించలేకుండా ఉన్నాను.
వారితో నేను ఏకీభవించలేకపోతున్నాను. ఇది కాస్త అడ్జస్టుమెంటుకు సంబంధించినది మాత్రమే. ఒక చిన్న విషయం యిక్కడ గమనించాలి. కొన్ని చోట్ల ప్రభుత్వం ఖాండసారి ఫ్యాక్టరీస్‌కు పర్మిషన్స్ యిచ్చింది. దానితో అక్కడ వున్న యితర ఫ్యాక్టరీస్‌కు వీటికి కొంత క్లాష్ రావడం జరిగింది. క్లాష్ అంటే మరేమీ లేదు— ఒక రైతు పది పదిహేను మైళ్లు కేన్ బండి మీద వేసుకునో, మరొక రకంగానో ఫ్యాక్టరీకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తే అతనికి అదనంగా కొంత బాడుగ ఖర్చు అవుతుంది. లేకపోతే స్థానికంగా వుండే ఖాండసారి ఫ్యాక్టరీస్‌కు గనుక యిస్తే నాలుగు రూపాయిలు తక్కువ అయినప్పటికి వెంటనే డబ్బు చేతికి వస్తుంది. బాడుగ ఖర్చు తప్పుతుంది. ఇటువంటి పరిస్థితి వుంది. ఇది రైతుకు కొంత గిట్టుబాగుగా కూడా వుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :— అందువలన నష్టమేమి వుంది ? ఆవిధంగా చేయడంలో తప్పేమి వుంది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నేనూ దానిని సపోర్టు చేస్తున్నాను. ఈ విధమైన చిక్కులు కూడా వున్నాయి. వాటిని పరిష్కరించాలంటే ఏకరేజిని పెంచాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇంక యిందులో చిక్కేమి వుంది ? చిక్కు ఎప్పుడు వస్తుందంటే అవతల షుగర్ ఫ్యాక్టరీకి యిస్తానన్న తరువాత యిక్కడ అమ్ముకుంటే వస్తుంది తప్ప, ఆ విధమైన కమిట్‌మెంటు లేనప్పుడు యిక్కడ అమ్ముకోవడానికి అభ్యంతరం ఏమి వుంటుంది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— షుగర్ వాడకంలో సభ్యులకు అనుభవం ఎక్కువ తప్ప, ప్రొడక్షన్‌కు సంబంధించి అనుభవం తక్కువ. నేననేది గోపాలకృష్ణయ్య

గారిని దృష్టిలో పెట్టుకుని అనడం లేదు. జనరల్ పరిస్థితి అది ఇది అని చెబుతున్నాను. అందువలన ప్రాక్టికల్‌గా యిందులో వున్న యిబ్బందులేవిటో చెబుతాను. ఉదాహరణకు దోఛన్ షుగర్ ఫ్యాక్టరీ తీసుకోండి. కొన్ని లక్షల టన్నులు క్రష్ చేస్తుంది. ప్రక్కనే ఖాండసారి ఫ్యాక్టరీస్ వొచ్చాయి. అందువలన షుగర్ ఫ్యాక్టరీకి వొచ్చే కేన్ ఖాండసారికి పోయే అవకాశం వుంది. అందువలన యిక్కడికి రావలసిన, వీరికి కావలసిన క్వాంటిటీ తగ్గే అవకాశముంది. అందువలన కేన్ పండించి ఏకరేజ్‌ని పెంచినట్లయితే యీ యిబ్బంది తప్పుతుంది. మొన్న మన ముఖ్యమంత్రి గారు అంటున్నారు. 'ఏమో చేస్తున్నానంటున్నావు, ఏమి చేస్తున్నావు? కాల్వలపై ఆధారపడే భూములలో కాల్వలలోగనుక నీళ్లు లేకపోతే యిబ్బంది అవుతుందిగదా, అందువలన బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ ఏర్పాటు చేస్తే పరిష్కారమవుతుందిగదా యీ సమస్య' అన్నారు. వారిచ్చిన సలహా తప్పనిసరిగా అనుసరించవలసినదే. దీనివలన చాలాచోట్ల బోర్‌వెల్స్ పడే అవకాశముంది. బొబ్బిలి, శీతారామపురం సంగతి మీకు తెలుసు. అది డ్రైకేన్, శ్రీకాకుళంలో వుండేవారు వర్షంపై ఆధారపడుతూ వుండడం వలన యీల్డ్ తగ్గుతూవున్నది. బోర్‌వెల్స్ అక్కడ పడుతున్నది. అయితే సామాన్యమైన రైతు తీసుకోవడం కష్టం. ఏదో రాజాగారు ఒకటి రెండు ఏర్పాటు చేసినట్లుగా కనబడుతున్నది. రాబోయే కాలంలో బోర్‌వెల్స్ ద్వారా నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని మనవి జేస్తున్నాను. అన్ని భూములను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. చెరకు ఏరియాను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని కూడా యీ సందర్భంలో మనవి జేస్తున్నాను. అనుభవం వున్నవారు, లేనివారు అంతా కూడా రైతు సమస్యలకు సంబంధించి చాలా ఆతృత చూపుతున్నారు, చాలా సంతోషం. రాబోయే కాలంలో నాకు, ప్రభుత్వానికి యీ విషయాలలో తగు సహాయపడితే పదేపదే నమస్కారాలు అర్పిస్తానని మనవి జేస్తున్నాను. రాజకీయాల దృష్టితోగాకుండా, నిజంగా రైతు అభివృద్ధికి వీరంతా కృషి చేస్తే నేను చాలా సంతోషిస్తాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— రాజకీయాలు లేని పాలసీ అంటూ లేదు. రాజకీయాలు లేక రైతు అభివృద్ధి అంటూ వుండదు. అందువలన రాజకీయాలను, రైతు అభివృద్ధిని తెగకొట్టి ఏదో చేద్దామనుకొంటే మొత్తం పోతుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— రైతుకు నష్టంవచ్చే విధంగా యీ రాజకీయాలను అందులో చొప్పించకూడదు.

ఇంక దీనికి మినిమం ప్రైస్‌ఫిక్స్ చేయాలనేది వుంది. ఈ ఫ్యాక్టరీస్ మూడు నాలుగు మాసాలు క్రష్‌చేసి మిగతా కాలమంతా ఖాళీగా వుంటున్నాయి. పర్మిషన్స్ యిదివరకు కొంత ఆలస్యంగా జరుకుతూవుండేవి. యికముందు అటువంటి ఆలస్యం వుండదని వారెప్పుడు క్రష్ చేయదలచుకున్నా పర్మిషన్ యిస్తామని చెబుతున్నాను. ఆ నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నది. ఇంక మెన్యూర్స్ ఆ యా ఏరియాన్‌కు గవర్నమెంటు నుండే డైరెక్టుగా డిస్ట్రిబ్యూట్ చేయడానికి ఏర్పాటు చేసుకున్నాం. పెద్ద ఫ్యాక్టరీస్‌కు, యీ ఫ్యాక్టరీస్‌కు కూడా మినిమం ప్రైస్ 46

రూపాయిలు అన్నారు. ధరలు ఎప్పుడు ఎట్లా వుంటున్నది గోవిందరావు గారికి తెలుసు. అందువలన యీ సంవత్సరం ధర మనస్సులో పెట్టుకోవద్దు. రెండేళ్ల క్రిందట బెల్లం ధర పడిపోయినప్పుడు దానిపై పది పదిహేను రూపాయిలు తగ్గించి ఫ్యాక్టరీ వారు తీసుకున్న విషయం తమకు తెలుసు. అందువలన, దానికి కూడా ధర నిర్ణయించడం జరిగింది.

శ్రీ కె. గోవిందరావు :— ఖాండసారి యూనిట్స్‌లో మినిమం ప్రైస్ గ్యారంటీ చేసి యిస్తున్నారా ? ఇప్పటికి 40 రూపాయిలు యిస్తున్న కేసెస్ కొన్ని వున్నాయి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఈ సంవత్సరమే నోటిపై చేశారు. వెంటనే అసలు జరిపితే కూడా రైతులు కొంత యిబ్బంది పడతారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— కొవ్వూరు తాలూకా చాగల్లు ఫ్యాక్టరీలో టన్నుకు 63 రూపాయిల చొప్పున యిచ్చారు. ఈ సంవత్సరం 73 రూపాయిలకు పెంచారు. పెంచినా, జనవరి ఫస్టునుండి మాత్రమే యిస్తాము అంటున్నారు. నవంబరు నుండి యివ్వము అంటున్నారు. దీనిపై ప్రభుత్వమేమైనా చర్య తీసుకుంటుందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అది పెద్ద ఫ్యాక్టరీకి సంబంధించినదనుకుంటాను. గౌరవ సభ్యులు నన్ను ప్రత్యేకంగా కలుసుకోండి, నేను కనుక్కొని చెబుతాను. ఇది చాలా చిన్న బిల్లు. ఖాండసారికి సంబంధించిన రైతాంగానికి తోడ్పడాలనే సదుద్దేశముతో తీసుకువస్తున్నటువంటిది. దీనివలన అయినా యీ విషయాలన్నీ నలుగురికి తెలుస్తాయని ఉద్దేశం. ఇంక, ఒకటి రెండు చిన్న విషయాలను కూడా యిందులో పొందుపరిచాము, గర్ అని రేబ, అని, బెల్ అని. పల్చగా వుండే పాలను పోగుగాచేసి అమ్ముతూ వుంటారు. ఆ పంటను బెల్ అంటారు. ఇది మనకు లేదు. ఉత్తర హిందూస్థానంలో వుంది. రాబోయే కాలంలో యిక్కడ కూడా యీ పద్ధతి వచ్చినప్పుడు అప్పుడు ప్రత్యేకంగా చట్టం చేయనవసరం లేకుండా యిందులోనే పొందుపరుస్తున్నాం.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఇమీడియేట్‌గా చట్టం కాకపోతే ఆర్డినెన్స్ రద్దు అయిపోతుందనే భయమేమీ లేదు, అందువలన సెలెక్టు కమిటీకి పంపి విపులంగా యోచిస్తే వచ్చే నష్టమేమిటి ? ప్రభుత్వానికి వున్న అభ్యంతరం మేమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇందులో అంత విపులంగా పెద్దగా చర్చించవలసినదేమీ లేదు. చాలా చిన్న బిల్లు.

శ్రీ టి. నాగిరెడ్డి :— మంత్రిగారు చాలా మంచివారు, ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967 be read a first time".

The motion was adopted.

Sri P. Thimma Reddy :—Sir; I beg to move "That the Andhra Pradesh Sugarcanec (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967 be read a second time".

Mr. Speaker :—Motion moved.

There are three amendments given notice of one, by Sri T. Nagi Reddy that the Bill be referred to a Joint Select Committee; the second by Sri Vavilala Gopala Krishnayya and others that the Bill be referred to a Select Committee, and the third, that the Bill be circulated for elicting public opinion.

Sri K. Brahmananda Reddy :-In view of the observation made by you, Sir, the amendment of Sri T. Nagi Reddy that the Bill be referred to a Joint Select Committee need not be moved.

Sri T. Nagi Reddy :—I do not move my amendment.

Sri Vavilala Gopalakrishanayya :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967, be referred to a Select Committee".

Mr. Speaker :—Amendment moved.

Sri Y. Venkat Rao :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supyly and Purchase) Amendment Bill, 1967 be circulated for elictng public opinion".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Sugarcane (Ragulation of Supply and Purchase) Amendment Bill 1967 be circulated for elicting public opinion'.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967 be referred to a Select Committee".

The amendment was declared negatived.

Sri T. Nagi Reddy :— I press for a division, Sir.

The House then divided.

Ayes—50. Noes—85. Neutals Nil.

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967 be read a second time".

The motion was adopted.

CLAUSE 2.

Mr. Speaker :—The question is:

"That clause 2 do stand part of the Bill:"

The motion was adopted.

Clause 2 was added to the Bill.".

CLAUSE 3

Sri K. Govinda Rao :—Sir, I beg to move :

"In sub-clause (kkk) for the words includes a bel', substitute the words 'does not include a bel".

Mr. Speaker :— Amendment moved.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, సెలక్టు కమిటీకి రిఫర్ చేయడం చాలా ఉచితము. ఈలోపున ఏదో కొంత జరుగుతూవుంటే సుప్రీం కోర్టునుంచి—ఇది వుండేది లేనిదీ తేలిపోతుంది. ఇది చాలా ముఖ్యమైన బిల్లు. సింపుల్ అని ఎంత చెప్పినప్పటికీ కూడా ముఖ్యమైన బిల్లు. ఖండసారీ యూనిట్స్ ఏ విధంగా ఫంక్షను చేస్తున్నాయో, వాటి ప్రాఫిట్స్, లాస్ ఏ విధంగా వుంటున్నాయో డిఫరెంట్ ఏరియాలలోని ఖండసారీ ప్లాంట్స్ చూచిన తరువాత ఒక నిర్ణయం చేసుకుంటే మంచిది. ఈలోపుగా సుప్రీం కోర్టు కూడా ఒక నిర్ణయం యిస్తుంది. ప్రథమ పాదంలోనే అశుభంతో ప్రారంభించకుండా మంచి చెడ్డలు ఆలోచించుకోడానికి కొంత టైము తీసుకోవడం మంచిది.

శ్రీ టి. నాగిరెడ్డి :— మాకు ఒక బిల్లు యిచ్చినప్పుడు దాని ఎకనమిక్స్‌కు సంబంధించిన సమాచారం మా ముందు పెట్టకపోతే మాకు ఎట్లా తెలుస్తుంది? They get the information from their Secretaries. How are we to pass the Bill without knowing the information ? మేము స్టడీ చేయడానికి వీలుగా—సెలక్టు కమిటీకి పంపితే తెలుసుకోడానికి అవకాశం వుంటుంది.

Sri P.Thimma Reddy :— I am always available to all friends and all parties.

శ్రీ టి. నాగిరెడ్డి :— అయితే దీనిని నాలుగవ తేదివరకు పోస్టుపోన్ చేయించండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— దీనిని అయిపోనివ్వండి, తరువాత కూడా మనం మాట్లాడుకొని ఆలోచించుకోవచ్చు. క్లాజు 3లో రెండవ లైనులో రాబ్ ఆర్

గర్ అని వుంది. గర్ అనేది తీసేస్తే గోవిందరావు గారి అమెండుమెంటుకు సరి పోతుంది _ సర్దుబాటు అవుతుందనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :— అది గవర్నమెంటు అమెండుమెంటుగా యివ్వండి.

Mr. Speaker :— The question is :

"Delete sub-clause (iii) of clause 3."

The motion was negatived.

Mr. Speaker :—The question is :

"In sub-clause (kkk) for the words 'includes a bel' substitute the words 'does not include a bel'."

The motion was negatived.

Sri P. Thimma Reddy :—I beg to move :

"In new clause (u) to be substituted by clause 3 of the Bill, the words 'or gur' shall be omitted."

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is:

"In new clause (a) to be substituted by clause 3 of the Bill the words 'or gur' shall be omitted."

The motion was adopted.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, (kk) అనే క్లాజులో gur or both అనేది తీసివేయాలని నా అభిప్రాయము.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది అక్కడ ఉండవలసివస్తుంది.

Sri T. Nagi Reddy:—That is why I said, when once he has removed 'or gur' from sub-clause (a), in the course of things, naturally అది అట్లా వదలిపెట్టడానికి వీలులేదు. అవి తీసివేసినతరువాత ఇదికూడా తీసివేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే అది consequential అని మేము అనుకుంటున్నాము. గవర్నమెంటు అట్లా అనుకోదనే భయం మాకు వున్నది. ఏదయినా సమయం వస్తే మిగతావికూడా include చేయాలనే ఉద్దేశ్యం వారికి ఉంటుందని మాకు తెలుసును. యిది ఎందుకు consequential కాదో explain చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:—After removing the words 'or gur' whatever amendments are necessary they may carry out.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఒక చిన్నమనవి. ఖండసారి పోయేటప్పటికి Rab తో చేయవచ్చును, చెరకుతో చేయవచ్చును. When you process in Khandasari; you may process into juice, process into rab and process into Khandsari also.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఖండసారి డెఫినిషనులో బెల్లాన్ని వదలి వేస్తామని అన్నారు. ఖండసారి బెల్లం కాదని ఒప్పుకున్న తరువాత యిప్పుడు బెల్లం తయారుచేయడానికి ఎట్లా సంబంధం వుంది? అంగీకరించినదానికి వెనక్కుపోయారు.

శ్రీ కె. గోవిందరావు:—ప్రోసెస్‌లో ఖండసారి బెల్లంలోంచి తయారుచేయడం లేదు. Juice లోంచి తయారుచేస్తారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అక్కడ gur, rab sugarcane juice వీటి అన్నింటి నుంచి తయారుచేయవచ్చును. This is not concerned with cane.

Sri T. Nagi Reddy:—But it is concerned with production of gur. For the purposes of tax, we have removed 'gur'. Khandsari sugar can be made from cane juice, gur or jaggery.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ విధముగానే వారి అభిప్రాయం tax కి మాత్రమే వదలిపెట్టామంటే అది definitions లో clear గా వ్రాయాలి. లేకపోతే ఖండసారికి వేస్తూ advantage తీసుకుని బెల్లానికికూడా వేయడానికి వీలవుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఉచ్చరించడంలో అందరు సభ్యులు తప్పుతున్నారు. ఘర్ అంటున్నారు. ఘర్ అంటే యిల్లు. గుర్ అనాలి.

శ్రీ కె. గోవిందరావు:—పైన గుర్ తీసివేసిన తరువాత క్రిందకూడా గుర్ తీసివేయాలి. గుర్‌నుంచి ఖండసారి షుగర్ తయారుచేయడంలేదు. Juice నుంచి, Rab నుంచి తయారుచేస్తున్నారు. It is only from juice. It does not make sense. It would not be proper drafting.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—తెలియనిదానిని technicians చెప్పినప్పుడు అందరము ఒప్పుకోవడం మంచిది, గడచిన రోజులలో ఈతబెల్లం, తాటిబెల్లం వేసి చక్కెర చేసిన రోజులున్నాయి. ఖండసారి షుగర్ చేసిన రోజులున్నాయి. ఆ process కు ఖర్చు ఎక్కువ అవుతుంది. బెల్లంనుండి ఖండసారిచేస్తారు. చేయడానికి అవకాశం వుంది. కాని యిక్కడ చేయడంలేదు. చేసేకాలం రావచ్చు. దానిగురించి టెక్నికల్‌గా మాట్లాడవలసిన అగత్యంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టెక్నికలుగా మాట్లాడడం లేదు. ఇందాక House లో చెప్పారు. బెల్లానికి అన్వయించదని చెప్పారు. మీ ముందే చెప్పారు.

Sri K. Brahmananda Reddy :—They may kindly see that this is a definition of Khandasari sugar. It is not as though gur is going to be exempted from tax. It is only a definition of what is Khandasari sugar. What my colleague has said in reply to the query is perfectly clear.

Mr. Speaker :—We have only agreed for the removil of the word 'gur' from sub-clause (a). Now, clause (kk) reads :

" 'khandasari sugar' means sugar produced by open pan process in a khandasari unit from sugarcane juice, or from rab or gur or both, containing more than eighty per cent sucrose"

It is not a consequential amendment. I shall now put amendment No. 6 to vote. The question is :

"Add the following sub-clauses after sub-clause (n) of the principal Act.

"(o) 'Khandasari sugar' means sugar produced by open pan process in a khandasari unit from sugarcane juice, or from rab or gur or both, containing more than eighty per cent sucrose."

" (p) 'Khandasari unit' means a unit engaged or ordinarily engaged in the manufacture of khandasari sugar and includes a bel."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 3, as amended, do stand part of the Bill."

The motion was declared adopted.

A division was demanded.

The House then divided thus.

Ayes 83; Noes 46; Neutrals: Nil.

The motion was adopted:

Clause 3, as amended, was added to the Bill.

CLAUSES 4 to 6

Mr. Speaker :—The question is :

That 'Clauses 4 to 6 do stand part of the Bill."

The motion was adopted.

"Clauses 4 to 6 were added to the Bill:

CLAUSE 7

Sri K. Govinda Rao :—I beg to move :

"In sub-clause (I-A) of clause 7 for the words 'three rupees and fifty paise' substitute the words 'one rupee'."

Mr. Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—I beg to move:

"For sub-clause (iii) (a) of clause 7 substitute the following :

'any new factory for a period of not exceeding three crushing seasons and any khandasari unit for a period of not exceeding five crushing seasons'."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ కె. గోవిందరావు:— చాల simple amendment అధ్యక్షా. దీని effects ఎట్లా వుంటాయో తెలియని సందర్భములో ఒకేసారి 3½ రూపాయలు వేసే దానికన్నా అది ఒక రూపాయకు తగ్గిస్తే మంచిదని నా మనవి.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఈ చట్టముయొక్క ప్రధాన ఉద్దేశ్యము వారు చెప్పినట్లుగా sugar cane to be made available to the vaccum pan sugar factories for increased production of sugar, and to lessen the unhealthy competition of the Khandsari units in the State with sugar factories.. ఇవి ప్రధాన ఉద్దేశ్యాలు. వీటికి సంబంధించిన పరిస్థితులలోనే ఈ levy of taxation వస్తోంది. Levy of taxation is not important in the objects and reasons. The important factor is to create certain conditions for increased production of sugar and to lessen unhealthy competition. యిది ముఖ్య కారణమైనపుడు ఇంత పెద్ద మొత్తము tax వేస్తేనే ఆ situation ని create చేయ గలుగుతాము అనుకొనే ఈ tax వేశారా? ఈ ఉద్దేశ్యాన్ని అధిగమించిన tax ఒకటి వేసి చక్కని కారణము చూపెట్టి to reimburse your economy to reimburse your resources అనేది ప్రధాన కారణమా అని అడుగుతున్నాను. If the first reason as has been enunciated in the Statement of Objects and Reasons is correct, we would request Government to seriously consider our amendment because our amendment does not come in the way of your objects and reasons.

శ్రీ పి. తిమ్మారెడ్డి: —అధ్యక్షా, వారు చెప్పినది బాగానే వుంది. మేము 3½ రూపాయలు వేస్తామని చెప్పలేదు. పరిస్థితులు బాగావుంటే 3½ రూపాయలు అనేది ఉద్దేశ్యము గిట్టుబాటుగావచ్చే రకముగా వుంటే ఈ డబ్బు ఇతరత్రా ఉపయోగించడం జరుగుతుంది. ప్రజల ఉపయోగముకోసమే అని మనవిచేస్తున్నాను. దీనిని పెద్ద తప్పుగా చూడవలసిన అగత్యములేదని మనవిచేస్తున్నాను. ఈ డబ్బు ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరిచేదానికి, ప్రత్యేక సౌకర్యాలు చేసేదానికి, research ఏర్పాటు చేయ డానికి ఖర్చుపెట్టబడుతుంది. అన్నీ కాగితాలపైన వ్రాసుకొనడము అంటే కష్టము అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:—అక్కడువున్న area అభివృద్ధికి ఉపయోగిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఆ ఏరియా ప్రజలు అని కాదు. అన్నింటికి ఉపయోగిస్తాము.

Mr. Speaker :—The question is :

"In sub-clause (1-A) of clause 7 for the words 'three rupees and fifty paise' substitute the words 'one rupee.'"

The amendment was negatived.

శ్రీ టి. నాగిరెడ్డి: — అధ్యక్షా, ఇందులో వారికి కష్టము ఉండకూడదు. ఒక చిన్న unit 3 సంవత్సరాలు పనిచేయవచ్చు. తరువాత చేతకాక మూసివేయవచ్చు. చిన్న units ని రక్షించడానికి ఓపిగా ఉండేదానికి 3 సంవత్సరాలు వరుసగా crush చేసినదానినిగాక 5 సంవత్సరాలు వరుసగా work చేసినవాటిమీద ఈ కార్యక్రమాన్ని అమలుజరపడములో వచ్చిన నష్టము నాకు కన్పించడములేదు. కనీసము ఆ రక్షణ అయినా చిన్న units కి ఇవ్వవచ్చునుకదా. The minimum that we are asking is to give a little more scope for smaller units to live, and not die.

శ్రీ పి. తిమ్మారెడ్డి: — ఒప్పుకొనడములేదు.

Mr. Speaker:— The question is:

'For Sub-clause (iii) (a) of clause 7 substitute the following:

'Any new factory for a period of not exceeding three crushing seasons and any kandasari unit for a period of not exceeding five crushing seasons.''

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"That clause 7 do stand part of the Bill."

The motion was declared adopted.

A division was demanded.

The House then divided thus.

Ayes 84; Noes 46; Neutrals: Nil.

The motion was adopted.

Clause 7, was added to the Bill.

CLAUSE 8

Sri C. V. K. Rao.—I am not moving my amendments.

Sri Y. Venkat Rao:— I beg to move:

(1) "Delete the proviso in sub-clause (1) of Section 21."

(2) "In sub-clause (2) of Section 21, delete the words 'appellant has been ... against the proposed order.' "

(3) "In sub-clause (1) of Section 21 for the words' appeal to such authority as the Government may by notification appoint in this behalf' substitute the words 'appeal to the Government'."

Mr. Speaker:— Amendments moved.

Sri Y. Venkat Rao:— Section 21 (1) reads:

"The Government may, by notification, levy a tax at such rate not exceeding five rupees per metric tonne as may be prescribed on the purchase of cane required for use, consumption or sale in a factory."

Sub-clause (2) reads: "The Government may, by notification, remit in whole or in part such tax " Parent act క్రింద tax levy చేసే అధికారము గవర్నమెంటుకు వున్నట్లు కనిపిస్తున్నది.

Proviso ఏమిటంటే provided that the authority so appointed shall not be inferior in rank to the authority by which the tax was levied. Appeal చేయబడే authority levy చేసిన authority కన్న పెద్దది అయి వుండాలి.prvoiso అట్లా read చేస్తున్నదికాని parent act క్రింద tax levy చేసేఅధికారము గవర్నమెంటుకు వున్నట్లు కన్పిస్తున్నది. Condradiction వున్నట్లు కన్పిస్తున్నది. కనుక proviso తీసివేస్తే బాగుంటుందని నా మనవి.

Mr. Speaker: — The question is:

"In sub-clause (1) of Section 21 for the words 'appeal to such authority as the Government may by notification appoint in this behalf' substitute the words 'appeal to the Government'".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"Delete the proviso in sub-clause (1) of Section 21."

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"In sub-clause (2) of Section 21, delete the words 'appellant has been ... against the proposed order'."

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"That Clause 8 do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 was added to the Bill.

CLAUSES 9 & 10

Mr. Speaker:—The question is:

"That Clauses 9 and 10 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 9 and 10 were added to the Bill.

CLAUSE 2

Mr. Speaker.—The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 1

Mr. Speaker:—The question is:

"That Clause I do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

PREAMBLE

Mr. Speaker:—The question is:

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri P. Thimma Reddy:—I beg to move:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967, be read a third time."

Mr. Speaker:—Motion moved.

శ్రీ టి. నాగిరెడ్డి:— అధ్యక్ష్యా, ప్రభుత్వానికి మెజారిటీ వుందికాబట్టి బిల్లును pass చేసుకొంటారు. కొంచెము time తీసుకొని పాస్‌చేసివుంటే బాగుండేది. చాల bureaucratic గా అమలు జరిపి చిన్న చిన్నవాటిని అన్నింటిని నేను అనుకున్న పద్ధతిలో నాశనము చేయడానికి తోడ్పడడానికి బదులు వాటి రక్షణకు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారని అనుకొంటున్నాను. పెద్ద units కి, చిన్న units కి రక్షణ కల్పిస్తామని మంత్రిగారు హామీని యిచ్చారు. అది నీమాత్రము సాధ్యమో జీవితంలో నాకు కన్పించలేదు. వారికి కన్పిస్తుందేమో అయినా చిన్న units పైన కొంచెము మనస్సు పెద్దదిగా పెట్టి వాటి రక్షణకు పూనుకొంటారని ఆశిస్తున్నాను. దీనిని ఈ సమయంలో తీసుకొనిరావడము ప్రభుత్వానికి హుందాతనము కాదని మరొకసారి తెలియజెప్పవలసిన అవసరము వుంది. ఈ చట్టము చాల చెడ్డది అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, మంత్రిగారు ఈవిషయంలో కొంతవరకైనా రీజనబుల్‌గా ఉంటారనుకొంటున్నాను. కనీసం వసూలు అయిన టాక్సును ఆ ప్రాంతం అభివృద్ధికి, రిపేర్చికి వినియోగిస్తామని చెప్పారు. చెప్పినదానికికూడా వారు నిలబడి ఉండకపోతే జనరల్‌టాక్స్‌లో కలపడం న్యాయం కాదు. అసలిది మరో ప్రశ్నా క్వశ్చనబుల్ పరిస్థితిలో వుంది. ఏమౌతుందో తెలియదు. ఈ పరిస్థితిలో రీజనబుల్‌గా వుంటారని మేము అనుకొన్నాము. వారు మంత్రిగా లేనప్పుడు చెప్పిన ఉపన్యాసాలు వేరు, మంత్రి అయింతర్వాత చెబుతున్న వుపన్యాసాలు వేరుగా ఉన్నాయి. అందువల్ల ఈ బిల్లును మేము బలపర్చలేకుండా వున్నాము.

మిస్టర్ స్పీకర్:— మంత్రి అయినతరువాత రెస్పాన్సిబిలిటీలు యెక్కువ అయ్యాయి.

శ్రీ పి. తిమ్మారెడ్డి: — అంపకాల సమయంలో చెప్పినట్లు చెప్పారు. చిన్నవారి, పెద్దవారి రక్షణకు తోడ్పడుతామని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—The question is:

" That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase ) Amendment Bill, 1967 be read a third time"

The motion was declared adopted.

A division was demanded

The House then divided thus:

Ayes ... 82; Noes ... 47; Neturals .. Nil

The motion was adopted

## THE ANDHRA PRADESH APPROPRIATION ( VOTE ON ACCOUNT ) BILL, 1967

## THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1967

Sri K. Brahamananda Reddy :—I beg to move :

(1) " That the Andhra Prdesh Appropriation ( Vote on Account ) Bill, 1967, be read a first time "

(2) " That the Andhra Pradesh Appropriation Bill, 1967 be read a first time "

Mr Speaker :—Motions moved. ( Pause ) Discussion may proceed on both the Bills simultaneously

శ్రీ వి. పాలవెల్లి (చోదవరం):— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వోట్ ఆన్ ఎక్కౌంట్, సప్లిమెంటరి డిమాండ్స్, ఎప్రోప్రియేషన్ బిల్స్ మూవ్ చేశారు. అయితే ఈ బిల్స్‌ను రూపొందించడంలో ప్రధానలోపాలు కన్పిస్తున్నాయి. ఈ చర్చ కాలాన్ని వినియోగించడంకూడా చాలా లోపభూయిష్టంగా వుందని మనవిచేస్తున్నాను. నాలుగునెలల కాలానికి 70 కోట్ల రూపాయల విలువగల ఓట్ ఆన్ ఎక్కౌంట్‌కు మూడురోజుల చర్చకు అవకాశంఇవ్వబడింది. మూడుమాసాలకు 56 కోట్ల రూపాయలు వుండే సప్లిమెంటరి గ్రాంట్స్‌కు 30 నిముషాలుకూడా ఇవ్వకపోవడం చాలా అన్యాయంగా కన్పిస్తోంది. గవర్నమెంటు ఈరకంగా ఎక్కువమొత్తాలను ప్రజలతాలూకా దృష్టినికాని, శాసనసభ్యుల దృష్టినికాని ఆకర్షించకుండా తప్పించుకొని తొందరగా ఎక్కువమొత్తాలను శాంక్షన్‌చేసుకొనే పద్ధతి కన్పిస్తోంది. ఇది చాలా విచారించవలసిన విషయం. సప్లిమెంటరి ఎస్టిమేట్సుపై కూడ సరైనచర్చకు అవకాశం ఇస్తే ఈ పొరబాటును గవర్నమెంటు చేయటానికి అవకాశంవుండదని నేను భావిస్తున్నాను. సప్లిమెంటరి డిమాండ్స్‌లో షుమారు 56 కోట్ల రూపాయలు వుంది. హరియానా రాష్ట్రం బడ్జెటు అంత వున్నట్లు కన్పిస్తోంది. ఈ సప్లిమెంటరి ఎస్టిమేట్స్‌లో హెవీ మొత్తాలు కోరడం జరుగుతున్నది. ఇది గర్హించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. ఈ విధంగా సప్లిమెంటరీ ఎస్టిమేట్సు ప్రవేశపెట్టినప్పుడు గవర్నమెంటు కనీసం 5 పర్సెంటుకు మించకుండా వుండాలనే నియమాన్ని పెట్టుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి పన్నులు వేయటమే ఆచారంఅయినట్లు కన్పిస్తోంది. ఎక్కువమొత్తాలను కోరడం, ఆ మొత్తాలను వినియోగించకపోవడం తద్వారా దేశంలో లోటుబడ్జెటును సృష్టించడం, ఇంతడబ్బుకావాలి, దీనిని సేకరించడంఎలా, ప్రజలనుండి ఎలారాబట్టాలి అని పరిశోధించే పన్నుల

కర్మాగారంగా ప్రభుత్వం ఎక్కువడబ్బు ప్రజలనుండి పన్నులరూపంలో రాబటటానికి ముందుగానే ఎక్కువమొత్తాలను కోరడం జరుగుతున్నది. ఆ కోరినమొత్తాలను వినియోగించలేని పరిస్థితిలో కూడా వుంది. అది ఈరోజు మన టేబుల్‌పైన పెట్టిన ఆడిటు రిపోర్టు చూస్తే మనకు అర్థమవుతుంది.

(Mr. Deputy Speaker in the Chair)

ఇంత అక్రమమైన పద్ధతిలో అన్యాయమైన రీతిలో ప్రజలనుండి పన్నులను పిండటానికి ప్రభుత్వం పూనుకొంటున్నది. అదే ప్రభుత్వ లక్ష్యమేమో అని అనుమానించవలసిన పరిస్థితిగా వుంది. 1967 వ సంవత్సరం ఆడిట్ రిపోర్టు 106 వ పేజీలో చూస్తే మనకు కన్పిస్తుంది. హెడ్స్ ఆఫ్ స్టేటు, మినిస్టర్స్ అండ్ హెడ్‌క్వార్టర్స్ స్టాఫ్‌కు ఒరిజినల్ గ్రాంటు 272.13 లక్షలు అయితే దానిమీద సప్లిమెంటరి 18.64 లక్షలు కోరారు. మొత్తం 290.77 లక్షలు అయితే ఖర్చుపెట్టింది 267.56 లక్షలు మాత్రమే. ఒరిజినల్ గ్రాంటులో కోరిన 272.13 లక్షలే ఖర్చుకాలేదు. ఆమొత్తాన్ని ఖర్చుపెట్టకుండా అదనంగా ఇంకా కోరడం జరిగింది. అలాగే డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్ అండ్ మిసిలేనియస్ చూస్తే ఒరిజినల్ గ్రాంటు 764.24 లక్షలు అయితే సప్లిమెంటరి గ్రాంటు క్రింద 66.81 లక్షలు కోరితే మొత్తం 831.05 లక్షలు అయితే అసలు ఖర్చుపెట్టింది. 730.66 లక్షలు మాత్రమే. అంటే అసలు ఒరిజినల్ గ్రాంటుకూడా ఖర్చుకాలేదన్నమాట అటువంటప్పుడు ఎక్కువమొత్తం కావాలని కోరడం అనవసరం. అలాగే ఎడ్యుకేషన్‌చూస్తే ఒరిజినల్ గ్రాంటు 3131.74 లక్షలు అయితే సప్లిమెంటరి గ్రాంటు 3.20 లక్షలు అయితే అసలు ఖర్చుపెట్టింది 2769.55 లక్షలు. ఎగ్రికల్చర్‌కు ఒరిజినల్ గ్రాంటు 777.58 లక్షలు అయితే సప్లిమెంటరి గ్రాంటులో 29.45 లక్షలు కోరగా ఖర్చుపెట్టింది 652.05 లక్షలే. ఈవిధంగా ప్రభుత్వం అదనంగా కోరడం, అదనంగా కోరినదానిని అవసరులకు వినియోగించకపోవడం జరిగింది. ఇక రెండవ విషయంచూస్తే జైల్స్‌కు ఒరిజినల్ గ్రాంటు 73.79 లక్షలు అయితే సప్లిమెంటరీ గ్రాంటుక్రింద 5.60 లక్షలు కోరగా మొత్తం 79.39 లక్షలలో 76.98 లక్షలే ఖర్చుపెట్టారు. ఇంకా 3.31 లక్షలు మిగిలిపోయింది. ఒకచోట అనవసరంగా కోరడం, రెండోచోట ఎంతఖర్చు అవుతుందో సరిగా అంచనాలేకుండా ఎక్కువఅంచనాలు వేసుకొని ఎక్కువడబ్బు ప్రజలనుండి రాబట్టుకోవడం ప్రభుత్వ వ్యవహారంగా కన్పిస్తోంది. బడ్జెటు వేసుకొనేటప్పుడు, సప్లిమెంటరి డిమాండ్స్ తయారుచేసుకొనేటప్పుడు నిర్దుష్టమైనఆచారంకాని, శ్రద్ధకాని లేకుండా ప్రభుత్వం ఈరకంగా ఎక్కువగారాబడివి రాబట్టటానికి అవకాశం వుంటుందనే ధోరణిలో వ్యవహరిస్తే అది ప్రమాదకరమైన పరిస్థితికి దారితీస్తుందని మనవిచేస్తున్నాను. నేను నిన్న మనవిచేసినట్లు అనేకమొత్తాలు అనవసరంగా కన్పిస్తున్నాయి. సప్లిమెంటరి బడ్జెటు అంటే ఏవో అనూహ్యమైన ఖర్చులు, మనచేతులకు మించిపోయి, మనఊహలకు మించిపోయి పెరిగినప్పుడు వాటిని మీటు కావటానికి చేసుకొనేఖర్చు, ఆరకంగా కాకుండా మనం ఊహించడానికి అవకాశం వున్న ఖర్చులు, బడ్జెటులో ప్రవేశపెట్టి శాంక్షన్ చేసుకోడానికి అవకాశంవున్నఖర్చులు ఇలా సపమెంటరి గ్రాంట్సులో పెట్టి తమబిలాన్ని ఆసరాగాతీసుకొని ఆమోదాన్ని

పొందటం దుర్వినియోగం చేసినట్లుగా కన్పిస్తోంది. ప్రభుత్వం ఈ దుస్సాంప్రదాయాన్ని దుస్సాహసంతో చేస్తున్నదని మనవిచేస్తున్నాను, కాబట్టి ప్రభుత్వం ఇకపైన నిర్దుష్టమైన విధానాన్ని, నిర్మాణాత్మకమైన విధానాన్ని ఆచరించాలని, సప్లిమెంటరీ గ్రాంట్సు కోరేటప్పుడు 5 పర్సెంటుకు మించకూడదని ఒకసాంప్రదాయం నెలకొల్పితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కనుక ఇకపైన అనవసరంగా కోరడం, అదనంగా కోరడం ప్రభుత్వం వదిలిపెట్టి సవ్యంగానూ, సరైన పద్ధతిలోనూ బడ్జెటునుకాని సప్లిమెంటరి గ్రాంట్సును కాని రూపొందించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Smt. Ramakumari Devi (Madugula) :—Mr. Speaker, Sir, I rise to speak in support of the Appropriation Bills presented by the hon. Chief Minister.

I represent Madugula Constituency which was formed out of 5 Firkas which are very backward. The absence of proper communication facilities is the root cause of this backwardness. There are no proper irrigation facilities. The consecutive drought periods have affected the peoples' economic condition very badly. In summer there is no drinking water in many villages. Lift irrigation schemes were not proposed for this area because 2 substantial dams have been sanctioned for providing irrigation to 70,000 acres of land, But these projects have not been taken up. There are several minor irrigation schemes awaiting execution about which people have been making representations. There is no electricity in even big villages because the rural electrification schemes that were sanctioned could not be executed due to the emergency caused by armed conflict with China and Pakistan.

Sir, I urge that the Government be pleased to take up the Konam reservoir scheme across "Bodderu" at Pedakalyanam. This will irrigate 20,000 acres of land in Tirvolu Firka and provide labour with work. Similarly, the "Marlagummi Project" on the same stream which was also sanctioned to previde irrigation facilities to 10 villages should be taken up. The "Raivada" reservoir scheme, estimated to provide irrigation facilities to 50 villages in Chodavaram and S. Kota Talukas should be executed "Arundel dam", badly in need of repairs since 25 years should be repaired.

Sir, As I said, communications in this area should be improved to relieve the people from their poverty. A road from Madugula to Devarapalli should be laid via Cheedikada, Tiruvolu and Tenugupudi. This road would not only cut short the distance between Madugula and Devarapalli by 30 miles but also would connect the agency areas with commercial, educational and medical facilities. It would help the labour in my area to tide over their crisis.

Rural water supply scheme should be formulated for the area and executed. At present in summer there is no water in many villages.

Rural electrification must be sanctioned to atleast Vepada, Devarapalli, Tiruvolu and Cheedikada-

Sir, being aware that there is paucity of funds I have presented the bare minimum programme that should be taken up in my constituency.

As regards the budget itself the Annual Plan for 1967–68 provides for Rs. 70.26 crores of which Agriculture, Irrigation and Power Projects demand on investment of Rs. 60 crores. The execution of these works would stimulate the economy and bring the people closer to their goal of socialism.

I assure my whole-hearted support for it and full co-operation in its execution.

شری کے۔ رام کشٹو۔ (عادل آباد) - جناب صدر۔ میں اردو میں مخاطب کرنا چاہتا ہوں - کل جب کہ بجٹ پر بحث ہورہی تھی اوسوقت آنریبل چیف منسٹرصاحب نے فرمایا کہ بیاک ورڈ ایریا اضلاع اور تعلقہ جات پر خاص توجہ دیجائیگی - اونہوں نے یہ اوسوقت کہا جبکہ اپوزیشن کی طرف سے یہ اعتراضات کئے گئے کہ یہاں بیاک ورڈ ایریاز ہیں ان پر کوئی توجہ نہیں دیگئی ہے۔ میں عادل آباد ضلع کے تعلق سے یہ عرض کرونگا کہ عادل آباد بھی ایک بیاک ورڈ ایریا ہے۔ پورا ضلع بیاک ورڈ ایریا ہے۔ یہ بات آپ سے چھپی ہوئی نہیں ہے۔ تعلقہ عادل آباد اوٹنور اور بوتھ ان تعلقہ جات میں کسی قسم کا واٹرسورس نہیں ہے۔ یہاں قدرتی وسائل ھی پر پیداوار کا دار و مدار ہے۔ اس سے قبل کی اسمبلی میں بھی عادل آباد تعلقہ کے تعلق سے کہا گیا ہے کہ یہ بیاک ورڈ ایریا ہے۔ یہاں پراجکٹ اور چھوٹے چھوٹے تالاب اور کنٹے بنائے جائیں یہ مطالبہ کیا گیا لیکن ابتک کسی قسم کا کام نہیں کیا گیا - عادل آباد میں سات نالہ پراجکٹ کا اسٹیمیٹ تیار ھوا لیکن اسطرف توجہ نہیں دیجارہی ہے۔ بیاک ورڈ ایریا پر توجہ دینگے کہنے کے باوجود ایسا نہیں کیا جارہا ہے۔ بجٹ کے لحاظ سے مینوسپالیٹیز ہوں یا حکومت مقامی کو مختلف مدات پر جو بجٹ دیا جارہا ہے عادل آباد مینوسپالیٹی نے سلم کلیرنس اور کالونیز کا صرفہ کسطرح کیا گورنمنٹ کو اس کا علم ہونے کے باوجود کوئی توجہ نہیں دیجارہی ہے۔ وہاں کی کونسل کی جانب سے متعدد مرتبہ رزولیوشن روانہ کئے گئے مگر اس پر بھی کوئی توجہ نہیں دیگئی - چیرمن رقم کہا گئے ہیں یا سکریٹری کہاگئے ہیں پتہ نہیں ہے۔ میں عرض کرونگا کہ اس جانب بھی توجہ کرنے کی ضرورت ہے کہ رقم کا جائزا استعمال ہورہا ہے۔ یا نہیں - کئی سال سے کچھ لوگ عادل آباد کے مختلف تعلقوں میں کاشت کرتے آرہے ہیں لیکن ان بے زمین کاشتکاروں کے زمینات کا پٹہ نہیں کیا گیا ہے۔ میں خاص طور پر ایسے اراضیات کی جانب توجہ دلاونگا جہاں جنگلات نہیں ہیں مگر جنگلات والے اون اراضیات کو محصورہ میں شریک کررہے ہیں ان اراضیات کو بے زمین کاشتکاروں کو دیاجانا چاہئے - اس طرح سے ہمارے تین چار فائیوایرپلانس میں ہریجن اور گونڈوں کے کالونیز بنانے کی جانب کوئی توجہ نہیں دیگئی ہے اور اگر کہیں کالونیز بنائے بھی گئے ہیں تو ان کی حالت خراب ہوگئی ہے وہ گھر گر رہے ہیں ٹپک رہے ہیں اسکے لئے بجٹ میں کوئی گنجائش نہیں رکھی گئی ہے۔ میں صدر صاحب کے توسط سے حکومت

کو توجه دلاونگا که وہ ان مسائل کی طرف توجه کرے۔

اتنا کہتے ہوئے میں ختم کرتا ہوں اور شکریہ ادا کرتا ہوں کہ آپ نے موقع دیا۔

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, దేశంలో ప్రతి, 5, 10 సంవత్సరాల కొకసారి economic crisis వస్తూవుంటే, మన రాష్ట్రంలో మాత్రం ప్రతి సంవత్సరం crisis వస్తున్నాయి. Budget వచ్చేటప్పటికి retrenchment ప్రారంభించాం అంటారు. దీనికి అసలు కారణం ఏమిటని ఆలోచించినప్పుడు. All India Level లో 5 సంవత్సరాల కొకసారి crisis వస్తున్నట్లు కనబడుతోంది. మన రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను ఎవరైతే నడుపుతున్నారో, వారు అసమర్థులైనా అయి ఉండాలి, లేక ఉద్దేశ్య పూర్వకంగా చేస్తున్న వారైనా అయి ఉండాలి. 10 సంవత్సరాల నుంచి Finance Department లో Finance Secretary గా ఉన్న ఆయనను తొలగించినట్లయితే, ఆ department కాస్త బాగుపడుతుందని అనుకొంటాం అందువల్ల నేను ముఖ్య మంత్రిగార్ని అడుగుతున్నాను. ఒకే department లో 10 సంవత్సరాలు ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది. ఆ secretary ని తొలగించి వేరే efficient man ని వేస్తే ఏమి నష్టం వస్తుందని అడుగుతున్నాను. మనకు over drafts ఎక్కువ అయినాయని అంటున్నారు. Over Drafts మద్రాసుకు లేకపోవడానికి, మనకు ఉండడానికి కారణం ఏమిటి? మనకు central government గ్రాంటు ఇస్తే, ఆ గ్రాంటును మనం time లో వాడు కోక దానిని loans క్రింద convert చేసి, దానిని Re-imberse Statement పంపించమన్నా. Compliance Report పంపించమని అడిగినా క్రింది నుంచి పై వరకు రాదు. ఆ విధంగా Electricity Department చూసుకొండి, Education Department చూసుకొండి. 10, 11 కోట్ల రూపాయాలు గవర్నమెంటు ఇచ్చిన డబ్బు, ఆ time లోపల ఉపయోగించు కొనక పోయినట్లయితే, Over Draft తెచ్చుకొని, అది convent అయ్యేటప్పటికి అది అప్పు క్రింద మిగిలితే-అది over draft అంటున్నాం. ఈ over draft విషయంలో ఇంకోటి కూడా మనవిచేయాలనుకొంటున్నాను, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలను over drafts అంటున్నదే, నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు ఎంత దుబారా చేస్తున్నారో చెప్పండి, అసలు finances మాట చూడకుండా, మా finance అంటారేమిటి? కేంద్ర ప్రభుత్వం చేతుల్లో మన finances అన్ని బిగించి ఉన్నాయి. మన రాష్ట్ర ఆర్థిక విధానంతో పాటు, ఏవి అయితే సరిగా వాడలేదో. కేంద్ర ప్రభుత్వం కూడా అదే చేస్తున్నది. దుర్వినియోగం ఎంత ఉందో, దాన్ని దీన్ని కలపి,ఒక All India Committee వేసినట్లయితే, States కు, వాళ్లకు ఉన్న finances యొక్క position బైటపడుతుంది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం పెద్ద నేరస్థుడు అవుతాడు. రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న నేరస్థులు అవుతాయి. ఆర్థిక విధానాలను గురించి చెపుతున్నప్పుడు మనకు రావలసిన డబ్బు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటోంది. ఉదాహరణకు మనకు income tax వుంది. రెండు taxes వస్తాయి. ఒకటి corporation tax రెండు corporation tax. 1950 సంవత్సరంలో 132 కోట్లు వుంటే ఈనాడు 290 కోట్లు అయింది. Corporation tax

40 కోట్లు వుంటే 1950 లో ఈనాడు 350 కోట్లు అయింది. Income tax 75% pool కు వస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి హెచ్చు income వుంది_దానిలో మనకు రాకుండా వాళ్ళు బిగబెట్టుకు కూర్చుంటే ఒవర్ డ్రాఫ్ట్సు తీసుకుంటున్నారు అంటే తీసుకోక ఏమౌతారు. అందువల్ల నేను మనవిచేసేది provincial autonomy అని ముందు పట్టుపడదాము State, Central relationship లో మొట్ట మొదట నుంచి accounts వుండి కూడా రాలేదు. అందుకు constitution ను amend చెయ్యనక్కరలేదు. Income Tax Act కు amendment చేస్తే సరిపోతుంది. Food Corporation ఎట్లా ఏర్పడింది. Food Corporation ను ఎవరు ఏర్పాటు చేసుకోవాలి అని వచ్చింది. ఆంధ్ర ఊరుకుంది. మద్రాసు refuse చేసింది. దాని office ఎక్కడ వుంది మద్రాసులో వుంది. అందువల్ల దాని మీద income tax వుంది. ఇతర taxes చాలా వున్నాయి. Tax అన్నీ కూడా pool కు వచ్చేప్పటికి మద్రాసు account లోకి పోతాయి. అమ్మకం అంతా కూడా మన దగ్గర జరుగుతుంది. అందువల్ల లాభం వారికి వస్తోంది. Food Corporation వచ్చి నందువల్ల financial గా వచ్చిన నష్టం మనకేనని మనవిచేస్తున్నాను. ఆఫీసులు, ఆఫీసర్స్ ఢిల్లీలో వున్నారు. Board మాత్రం మద్రాసులో వుంది. Board ఎక్కడ వుంటే అక్కడకు finance account వస్తుంది. మద్రాసు చేసినటువంటి పని, అందువల్ల మనం నష్టపడుతున్నాం. ఇది కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నష్టం. మనం appropriation బిల్లు తెస్తాం. అప్పులు తెచ్చిన వాటికి యింత వరకు sanction లేకుండా చేస్తున్నాం. Constitutional provision లో మనం అప్పులకు శాసనం చెయ్యాలని వుంది. మన వాళ్ళు ఏమంటున్నారు. మాకు appropriation బిల్లులు తెస్తున్నాం మనకు అది సరిపోతుంది అని appropriation బిల్సు చాలా వున్నాయి. Demands Bills ఎందుకు ? ఎందుకు accounts? Estimates Committee కూడా చెప్పింది taxes ఎందుకు అని; ఏఏ అప్పులు తీసుకు వస్తున్నామో వాటికి ఒక శాసనం తీసుకు రావలసిన అవసరం వుంది. అది constitutional ప్రకారం తీసుకురావలసిన అవుసరం వుంది. నాల్గవ ప్లాను అన్నారు. అది పోయింది Annual Plans తెస్తాం అన్నారు. Plan లేదు. Annual Plans, రెండు అయినాయి ఎప్పటి నుండి start ఔతుంది. కేంద్ర ప్రభుత్వం financial policy fail అయింది మనంకూడా అట్లాగేఅయినాం.Resources లేకుండాపోతున్నాయి మనం ఎన్నో పన్నులు వేస్తున్నాం. ఎంత వసూలు చేస్తున్నాం దానిలో ఎంత evasion వుంది. తప్పించుకొనిపోయేవాడు పోతున్నాడు. ordinary man కడుతున్నాడు. Building కట్టేటప్పుడు scheme of cost reduction అనే joint క్రింద 'Apart from the magnitude of the expenditure on construction, there is the problem of upward revision of estimates, which according to the detailed studies made by the Committee on Plan Projects, for different types of projects from 25% to as much as 300% to the original figures of the cost. Thus, there is the possibility of outlay on construction work swelling up while the resources assured for the Plan were at best stationery."

"Similarly in a Irrigation scheme, extra construction cost would mean either reduction in the return or increase in the water taxes." ఇప్పుడు మనం Betterment tax వేస్తామని చెప్పి projects కు ఎక్కువ డబ్బు ఖర్చుచేసి దానిప్రకారంగా proportinate గా వేసినప్పటికీ, inefficievery వల్లనో, అసమర్థతవల్లనో, టైములో చెయ్యలేకపోవడంవల్లనో Un-planned గా చెయ్యటం వల్లనో భారం సామాన్యరైతు తీసుకుంటున్నాడు. Taxes ఎక్కువ అయినాయి. evasion కూడా ఎక్కువ అయింది. కాల్డార్ చెప్పాడు-ఎప్పుడైతే evasion ఎక్కువైపోతుందో tax payer, consumer సమాజంలో ఆర్థిక భారాన్ని మోస్తాడు. బియ్యం ధరలు వున్నాయి. ఇది un-curel child-ఎవరు కన్నారో తెలియదు. కేంద్రాన్ని అడిగితే ఇది state ది అంటున్నారు. State ని అడిగితే centre ను అడగండి అంటున్నారు. అనాధ బాలిక బజారులో ఏడుస్తూ వుంటే-దానిచూసి బజారులో అంతా ఏడ్చినట్లుగానే ధరల control విషయంలో తమదికాదు బాధ్యత అంతా మీదే అంటున్నారు. నాకు జ్ఞాపకం వస్తుంది. కలకత్తాలో తిండిలేక చచ్చిన 60 లక్షల శవాలు బజారులో పడివుంటే శవాలు ఎవరు తీసివెయ్యాలని ప్రశ్నవచ్చి centre కు corporation కు తగాదా వచ్చింది. Corporation అన్నది centre ను మీరు తిండి పెట్టలేదు కనుక చచ్చారు మీరే తీసి వెయ్యాలి అన్నది. Centre అన్నది 'మీ వూళ్ళో చచ్చారు కనుక మీదే బాధ్యత' అని. చివరకు centre subsidy యిచ్చి శవాలను తీసి వెయ్యడం జరిగింది. Centre state relationship లోధాన్యం ధరలను గురించి చెప్పుతున్నప్పుడు భారత దేశంలో పండే పంట ఎంతో తెలియడం లేదు. యితర దేశాలనుంచి తెప్పిస్తున్నాం అంటున్నారు, ఎప్పుడు దీనినుంచి బయట పడతామో తెలియదు. అందువల్ల నేను మనవి చేసేది production ఎక్కువగా economy గా వుండేట్లునూ, ధరలు ఎక్కువ లేకుండా చేస్తేను అప్పుడు production ఎక్కువ ఔతుంది. Production cost ఎక్కువ అయితే consumer కి ధర ఎక్కువ ఔతుంది. ఆదాయాన్ని centre తీసుకుంటే యిక state ప్రతిఘటించకుంటే ఎట్లా జరుగుతుంది. Austerity drive ను గురించి చెపుతున్నారు. మన గవర్నరు గారిక్ తోట వెయ్యడానికి charged account లో revised estimates లో 65 లక్షల రూపాయలు గార్డెనుకు కావలసివచ్చింది. అన్నిచోట్ల తగ్గించండి అని చెపుతున్నారు. Public Works Heading లో వుంది. దానిలో గార్డెను కోసం 65 లక్షల రూ॥లు పెట్టారు. అన్నీ తగ్గించ మంటారు ఎందుకు తగ్గించాలి. Voted ఔతుందేమోనని చెప్పి charge లో వేస్తున్నారు వారు. ఆదర్శం ఎక్కడనుండి వస్తుంది. మోటారు బస్సులు వేలం వెయ్యాలని చెపితే ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామని చెప్పారండి కౌన్సిల్‌లో. దీని ప్రమాదం మీకు మనవి చేస్తున్నాను. మొట్టమొదట అంతా కలిసిరారు. పోట్లాడుకుంటారు. తరువాత అంతా adjust చేసుకొని నీవు ఈ line తీసుకో. నేను ఈ line తీసుకుంటాను అని ధరలను over down చేసి competition లేకుండా పోతుంది. లాభాలు సంపాదిస్తారు. మనం nationalize చేశాం. Efficient గా నడవడం లేదు అంటున్నాం. దాని over load తీసుకువచ్చి లాభంవచ్చింది అంటున్నారు. ఇదివరకు లాభం రాకపోవడానికి; ఇప్పుడు వచ్చిందని చెప్పడానికి కారణం. Charged expenditure ను ఇంత

వరకు revenue account లో వేశారు ఇప్పుడు capital account లో వేశారు. అందువల్ల అట్లా జరిగింది. Scrap క్రింద ఏమిటంటే బస్సు 6 సం॥రాలనుంచి నడవడం లేదు. అట్లా 25 బస్సులు వేశారు. ఇప్పుడు అవి తెలంగాణా area లో చక్కగా నడుస్తున్నాయి. ఇది mismanagement. తిరుపతి నుంచి మద్రాసుకు ధరలు తగ్గినాయి. గుంటూరునుండి హైదరాబాదుకు ధరలు ఎక్కువ అయినాయి. మనం ఆరు పైసలు వసూలు చెయ్యమంటే-stages అని పేరుపెట్టి రోజుకు ఒకరేటు వసూలు చేస్తున్నారు. ఇది R.T.C. వారు చేస్తున్న mismanagement. చివాట్లు తిన్నప్పటికీ చెప్పక తప్పదు. Efficient గా నడపలేక అసమర్ధతగల ప్రభుత్వం ఉండబట్టి దాన్ని Corporation గా పెట్టి autonomous body గా చేసినందున వారిని ఏమీ అన డానికి వీలులేకుండా వుంది. మొత్తం మనం 11 కోట్లు యిచ్చాము. account లేదు. Electricity Board అని పెట్టి autonomy చేశాము. యింతవరకు లెక్కలేదు. దీనికి ఎవరు జవాబు దారి ఔతారు. autonomous body గా యిస్తున్నాం. ఎవరెవరు ఎంత ఖర్చు పెడుతున్నారో అడగలేము. రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ విషయంలో 6 లక్షల రూపాయలకు తెల్లవారేటప్పటికి ఎట్లా agree అయినారని అడుగుతున్నాను. దాని chairman తో రహస్యంగా మాట్లాడి చేసినపని కాదా: Estimates committee లో చూడండి, Public Accounts Committee లో చూడండి 6 లక్షల రూ॥లు తెల్లవారేప్పటికి ఎవరికీ తెలియకుండా mismanage చేసి accounts చూడండి అంటే అవతల కేంద్ర ప్రభుత్వం గొంతు పిసుకుతుంది. ఇట్లా Financial Department mismanagement చేస్తోంది. రావలసిన డబ్బు 'రియంబర్సు' చెయ్యడానికి ఆలస్యం చేస్తోంది. Central Government over draft యివ్వం అని అంటారా: Deficit finance పనికిరాదని మనందరికి చెప్పి అక్కడ మొరార్జీ దేశాయ్‌గారు 300 కోట్ల రూపాయల deficit budget ను ప్రవేశ పెట్టారు. ఎక్కడనుంచి తీసుకువస్తారు ఈ డబ్బు. Deficit finance ఒక ప్రక్క, inflation ఒక ప్రక్క, ధరలు ఒక ప్రక్క పెట్టి. ధరలను control చేయకుండా ప్రజలను వదలివేస్తే ఈ రాజ్యం ఏమి అవుతుంది. ఈ వేళ దేశంలో serious crisis వచ్చింది. Defence సంగతుల్లో Indo-Pakistan crisis వచ్చినప్పుడు ఖర్చు చేయండి వద్దనలేదు. దాని తరువాత వచ్చినటువంటి డబ్బు అంతా ఎక్కడ సర్దారు? ఆ పేరు చెప్పి బ్రతకడానికి ఆ వసూలు చేసింది లెక్క చెప్పకుండా ఎందువల్ల వుంచారని అడుగుతున్నాను. తరువాత యీ వేళ Centre-state relationship చాలా ప్రధానంగా వుంది. Centre ఈ వేళ Foreign affairs, finance, కావాలంటే coordination of plan తీసుకుని మిగిలినవి states కు వదలి వేయాలని మన ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. Business salesmen వ్యవహారంగా చేసుకుంటె మంచిదే, యిది చేయరు, అది చేయరు. అక్కడనుంచి డబ్బురాదు, అది ఎట్లా వుంది అంటే అత్తగారి, కోడలి తగాదాలా వుంది. చేస్తే చేసేరంటారు. చేయకపోతే చేయలేదంటారు అందువల్ల defined గా states కు సర్వాధికారులు లేకపోతే మనం చేసే పనిలేదు, ఆర్థికంగా అధికారం లేదు. Administrative గా అధికారం లేదు. ఏ పని కావాలన్నా అక్కడ Planning Commission ఒకటి వుంది. అందువల్ల నేను మనవి చేసేది మన accounts బట్టి ఎంత దుర్వినియోగం అవుతున్నది ఆలోచిస్తే మనం యిచ్చినటువంటి.

అప్పులకు లెక్కలేదు. అసలు మనం ఎంతమందికి అప్పులు యిచ్చాము. అసలు మనుష్యులు వున్నది లేనిది తెలియదు. అందువల్ల appropriation లో ఏమి ఆలోచిస్తున్నారు అని అడుగుతున్నాను. ఆ list యివ్వరు ఎప్పుడు. ఎగగొట్టెవారంతా confidential అంటారు. యివి అన్ని Accounts లో వున్నటువంటి పొరపాట్లు. తరువాత ombudsman ను పెట్టాలని చాలామంది అడుగుతున్నారు - నేరాలు విచారించేందుకు వందల కొలది కాగితాలు వస్తాయి. మనం orders యిస్తాము. ఆ యిచ్చినటువంటి orders ను ఒకసారైనా అమలు జరిపినట్లు కన్పించడంలేదు, అందువల్ల దానికి కావలసిన Ambits వున్నట్లయితే ఒక G. O. యిస్తే అది అమలు జరిగింది లేనిది తెలుసుకుంటాడు. శాసనసభలో కనుక్కుందామంటే జవాబు రావడం లేదు. తరువాత యిప్పుడు retrenchment సంగతి ఆలోచిస్తున్నాము. ఈ retrenchment problem ను మొదటి నుంచి మనవి చేస్తున్నాము. సంస్కృతంలో సామెత వుంది. ''ఋణం కృత్యం ఘృతం పీత్వం'' అని. అంటే డబ్బు వస్తోంది గదా అని నేయి త్రాగండి అని. మనం కూడా ఏమి చేశాము Central Government డబ్బు అప్పు యిస్తోంది గదా అని ఊరికే పూరికే offices పెంచి వేశాము. కాని offices లో పనిలేదు. వెనక్కు లాగుదామంటే human problem వచ్చింది. ఉదాహరణకు Industries Department నుంచి, అక్కడ Directors, Joint Directors, Deputy Directors అని వున్నారు. పూరికే promotions మాత్రం వస్తున్నాయి. ఇక్కడ industrial development మాత్రంలేదు. అట్లాగే పంచాయితీరాజ్ department కూడా పెరిగిపోతున్నది. అట్లాగే Public Relations Office వుంది. ఆంధ్రప్రదేశ్ పుస్తకంవుంది. అది ఎవరు తెస్తున్నారు. ఎన్ని పుస్తకాలు తెస్తున్నది తెలియదు. కాని 150 పుస్తకాలు అమ్మకపోతే జీతములో cut చేస్తామంటున్నారు. ఈ విధంగా వున్నటువంటి వాటికి డబ్బు ఎంతయిచ్చారో తెలియదు. ఈ విధంగా డబ్బును అనవసరంగా ఎక్కువ ఖర్చు చేస్తున్నాము. తరువాత Sales tax పెరిగింది రూ. 36 కోట్లు అయ్యింది. యిది రూ. 36 కోట్లుకాదు. మనకు చాలా తెలివైన Sales Tax Commissioner గారు వున్నారు వారే First Member గారుకూడా వారు ఏమి చేస్తున్నారు.. గ్రామాలకు వెళ్ళి మేము లెక్క వేశాముగనుక మీరు అదనంగా ఒక్కొక్కరూ 4 లక్షలు, 7 లక్షలు యివ్వండి అంటున్నారు. అది ఎప్పుడు తీసుకుంటున్నారు. మార్చి నెలలో తీసుకుంటున్నారు. మార్చి నెలలో తీసుకుని మార్చి నెలాఖరున లెక్కలు చూపిన తరువాత refund రావాలి గనుక మీ 2 లక్షలు యిచ్చి వేశామంటున్నారు. కనుక మన Accounts లో ఆదాయం పెరిగినట్లు అవుతుంది. అసలు చూసినట్లయితే వెనక్కు పోతోంది. ఈ వ్యవహారం చెప్పుకుంటే వినేటటువంటి వాడులేడు. క్రిందటి సారి చెపితే ముఖ్యమంత్రిగారు ఆరోజున విచారణ చేయడానికి ప్రయత్నించారు. యింతలోపున implex Assembly వచ్చింది మేము వెళ్ళిపోయాము. అందువల్ల మన finances యీ విధంగావుంది అంటే ఎట్లా నమ్మమంటారు. ఈ రోజున మన finances planning, Administration ఈ మూడు కూడా crisis లో వున్నాయి. ఈ crisis ప్రభావం ప్రజలమీద పడింది. అందువల్ల ప్రజలు బాగుపడాలంటే ప్రాజెక్టు కావాలి. మనకు ఏ ప్రాజెక్టులేదు. ప్రాజెక్టులకు డబ్బు

యివ్వదు. తరువాత మన Steel plant విషయంలో అనుమానంవచ్చించి. గవర్నరు గారి speechలో చాలాజాగ్రత్తగా మాట్లాడారు. Steel plant విశాఖపట్టణంలోపెట్టమని అడుగుదామని అనుకొంటున్నారా లేక steel plant యిస్తే చాలనుకుంటున్నారా?అవి రెండు రహస్యాలు, అసలు యిది ఎగురవేసి ఒకచిన్న plant కాకినాడలో పెడదామని వుంది. అందువల్ల నేను మనవిచేసేది యిదివరకు ఏవిధంగా అయితే విశాఖపట్టణంలో పెట్టమని ఆందోళనచేశామో అట్లాగే యిప్పుడుకూడా విశాఖపట్టణంలో take-upచేయమని అడగమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, తరువాత నాగర్జునసాగర్ ప్రాజెక్టుకు అప్పులు యిచ్చినటు వంటివారు ఈ అప్పులు తిరిగియిమ్మని అడుగుతున్నారు. ఆ అప్పుల ప్రయోజనం యింకారాలేదు. కాని మొట్టమొదట యిచ్చిన డబ్బుఒకటి, యిప్పుడు అడిగేదిఒకటి చెప్పేది ఒకటి, అందువల్ల నేను మనవిచేసేది మొట్టమొదట ఏ understanding లో యిచ్చారో ఆ understanding లో వారికి ఆ డబ్బు తిరిగి యివ్వాలని కోరుతున్నాను. తరువాత sloping వుంది. Irrigation department వారు ఒక slope, Agricultural department వారు ఒక slope పెడుతున్నారు. తరువాత ఆర్థిక, రాజకీయ విధానాల్లో industrial development కావాలంటే, ఈ వేళ retrenchment చేసేటప్పుడు highest Officers లో చేయండికాని క్రింది officers లో చేయవద్దని చెపుతున్నాను. మొట్టమొదట Finance Department ను re-organize చేస్తే మన రాష్ట్రింపైకి వస్తుంది. ఆ Finance Department అట్లాగే వున్నట్లయితే మన రాష్ట్రిం ఆర్థికంగా బయటపడలేదు. మద్రాసులో Finance Secretary గారు ఏ time లో పడితే ఆ time లో adjust కాగలిగాడు. అట్లాంటి dynamic man ఈ Accounts ను బయటపెట్టగల మనిషి ఒకరువుంటేనే ఈ రాష్ట్రానికి గతివుంది లేకపోతే ఈ అంతపొంతని లేని ఆర్థిక పరిపాలన అంతం కాకపోతే లాభంలేదు. 4వ ఎన్నికల్లో పడ్డాం. ఈ దేశానికి ఏదైనా మేలు చేస్తారా అని ఎదురుచూస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం తన asset చేసుకుని ఆంధ్ర ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ వెంకట రామనాయుడు:—అధ్యక్షా ! శ్రీకాకుళం జిల్లాచాలా వెనుకబడి వున్న జిల్లా, ఆ జిల్లాలోనే పార్వతీపురం తాలూకాలో ఎన్నో Channels నీటి వనర్లు వున్నాయి. కాని దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రతి పాదించిన budget లో లేకపోవడం చాలా విచారిస్తున్నాను; పార్వతీపురం తాలూకాలో నాగావళి Channel పై కుడి, ఎడమ కాలువలు వున్నాయి. అవి పార్వతీపురం తాలూకాకు మాత్రం ఉపయోగంగాలేవు. ఆ తాలూకాలోని చాలా తక్కువ గ్రామాలకు ఉపయోగపడుతున్నాయి. అందువల్ల పార్వతీపురం తాలూకా అభివృద్ధి కావాలంటే జంజావతి ప్రాజెక్టునునిర్మించాలి. దాన్ని నిర్మాణము గురించి హామీలుకూడా యిచ్చారు. Investigation కూడా జరిగింది. కాని యింతవరకు పని ప్రారంభించబడలేదు. అక్కడ 2 సంవత్సరాల నుంచి వర్షాలు లేక పంటలుపోయి రైతులు చాలా బాధపడుతున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఆ ప్రాజెక్టు పనిని ప్రారంభించవలసిందని మనవి చేస్తున్నాను. తరువాత సాలూరు తాలూకాలోవున్నటువంటి మరొక్క ఫిర్కాను పార్వతీపురం నియోజకవర్గంతో చేర్చినారు. అది చాలా వెనుకబడ్డప్రాంతం.

అక్కడ నీటివనరు ఎక్కువవున్నాయి. ఆ ఫిర్కాలో వున్నటువంటి గ్రామాలకు తక్కువ డబ్బులో ఎక్కువ మైనరు ఇరిగేషను పనిచేయవచ్చును. అందువల్ల ప్రభుత్వం తప్పకుండా అక్కడ మైనరు ఇరిగేషను పనిని చేపట్టాలని దానివల్ల అక్కడి గ్రామాలు అభివృద్ధి కావడానికి వీలు వుంటుందని కోరుతున్నాను. తరువాత పార్వతీపురం తాలూకాలో అనేక రాజకీయ పార్టీలు వున్నాయి. ఒకే పార్టీలు విభిన్న అభిప్రాయాలు గల వ్యక్తులు వున్నారు. 5 సంవత్సరాల నుంచి అక్కడ స్థాపించబడిన సహకార భూమి తనకా బ్యాంకుకు ఎన్నికలు జరగలేదు. 3 సార్లు ఎన్నికలు ప్రారంభమయి ఆగిపోయినవి. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. 5 సంవత్సరాల నుంచి Special Officer పరిపాలిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకుని 4,000 మంది సభ్యులుగల సహకార భూమి తనఖా బ్యాంకుకు ఎన్నికలు జరుపవలసిందని కోరుతున్నాను. తరువాత Additional Sub-Court గురించి అక్కడ వున్నటువంటి న్యాయవాదులందరూ విజ్ఞప్తి పత్రాలను పంపించారు. ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పడం జరిగింది. నేను మనవి చేసేది ఏమిటి అంటే పార్వతీపురం తాలూకా చుట్టుప్రక్కల వున్న తాలూకాలన్నింటికి ముఖ్యమైన కేంద్రం కాబట్టి ఆ Additional Sub-Court ను అక్కడే స్థాపించాలని కోరుతున్నాను. తరువాత శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా కాబట్టి దాన్ని గుర్తించవలసిందని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధనేకుల నరసింహం (ఉదయగిరి) : అధ్యక్షా, ప్రణాళిక నిర్మాణంలోను ప్రాజెక్టు నిర్మాణంలోను జరుగుతున్నటువంటి అవకతవకలు ప్రభుత్వానికి చక్కగా తెలుసు. తెలిసినప్పటికీ సరిదిద్దుకోడానికి వారి సిద్ధాంతము అడ్డు పడుతున్నది. వారు సిద్ధాంతం పేరుతోను గాంధీజీ పేరుతోను కాంగ్రెసు ముసుగు వేసుకుని దేశంలో వున్నటువంటి సాధారణ ప్రజలయొక్క జీవితాలతో చెలగాటము ఆడుతున్నారు. ఆ చలగాటంలో వారు ఏదరికి చేరుతారో ఎక్కడ నిలుస్తారో అనేది ఆలోచించక పోవడం బాధగా వుంది. ఈ 20 సంవత్సరాల పరిపాలనలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన వ్యయం ఎంత ? యితర దేశాలనుంచి ఎంత అప్పు తెచ్చుకున్నాం ? ఆ ప్రాజెక్టుల నిర్మాణంవల్ల ఎన్ని ఎకరాలు సాగు చేసుకున్నాము ? ఎన్ని ఎకరాలు సాగు, చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము ? అనేటటువంటి విషయాలలో వారు ప్రజల ముందుకు రాలేక పోతున్నారు. ప్రజలను ఒప్పించ లేకపోతున్నారు. ప్రజలలో చెలరేగిన ఈ అసంతృప్తిని పోగొట్టడానికి మిత్రులు, గవర్నరులు సోమవారం,శనివారం ఒకప్రొద్దు వుంటుంటే మీరు ఎందుకు ఒక ప్రొద్దు వుండరు అని అడుగుతున్నారు, ఒక ప్రొద్దు వుంటే ఆహారకొరత తీరుతుందని కూడా చెపుతున్నారు. తినడానికి బియ్యం లేకపోతే పండ్లు, పాలు, గ్రుడ్లు, మాంసం తినమంటున్నారు. శేరు బియ్యం ఒకరూపాయి పెట్టి కొనుక్కొలేని ప్రజలు పాలు, పండ్లు. మాంసం కొని తినమంటే ఎట్లా సాధ్యం అవుతుందని అడుగుతున్నాను. యిటువంటి హితోపదేశాలు మనం ప్రజలకు చేస్తున్నామంటే అది ఆత్మ విధ్వంసక విధానమని మనవి చేస్తున్నాను. ప్రజలకు యింత గంజి, బియ్యం supply చేయలేక చిలుక పలుకులు పలుకుతూ

యితర దేశాలనుండి ధాన్యం తెప్పించుకుంటుంటే అవి పుచ్చిపోతూంటే సముద్రంలో ముంచి వేస్తున్నారని తెలుస్తున్నది. యింత అసమర్థతో యిలా వున్నప్పుడు ఎందుకు యితర దేశాలనుండి ధాన్యం కొనుక్కోవాలి. ఎందుకు ప్రజలను అడ్డంపెట్టి తెచ్చిన అప్పుతో ప్రజలకు ఆహారాన్ని సవ్యంగా అందించ లేకపోతున్నారు. మీ సిద్ధాంతాలను మార్చుకోకుండా ప్రతిపక్షాలు చెప్పినవి మొండి పట్టుదలగా వున్నవని చెప్పడం అలవాటుగా వుంది. యిది ఏట్లా వుందంటే పూర్వకాలం ఉదయగిరి రాజ్యాన్ని ఒక మహమ్మదీయుడు పరిపాలిస్తూండేవాడట. ఆ ప్రభువు దారిన పోయే ప్రజలను పిలిచి నా పళ్ళు ఎట్లా వున్నాయని అడిగేవాడట. ఆ ప్రజలు నీ పళ్ళు తెల్లగా వున్నాయంటే నా పళ్ళు గొగ్గిరి గొగ్గిరిగా వుంటే తెల్లగా వున్నాయని చెపుతారా అని 10 రూపాయలు జుర్మానా వేసేవాడట. ఎవరైన ప్రజలు నీ పళ్ళు గొగ్గిరి గొగ్గిరిగా వున్నాయని చెపితే నా పళ్ళు తెల్లగా వుంటే గొగ్గిరిగా వున్నాయని చెపుతారా అని 10 రూపాయలు జుర్మానా వేసేవాడట. అట్లాగే ప్రభుత్వం వారు చెప్పేది అంతా న్యాయం ధర్మం, నీతి అనుకున్నట్లయితే ప్రతిపక్షాలు చెప్పే సలహాలు వినవలసిన అవసరం లేదు. 20 సంవత్సరాల నుంచి చేస్తున్న ఈ పరిపాలనలో సంతృప్తి చెందినటువంటి పద్ధతిలో మీరు పరిపాలనా వ్యవస్థను నడిపించ గలిగారా అని అడుగుతున్నాను. మీరు కష్టపడి పండించే రైతులను, వర్తకున్ని పేదవాన్ని దొంగగా మీరు అనుకున్నప్పుడు యిక దొరతనం చేసేది ఎవరు ? ఈ శాసన సభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులా లేక ప్రభుత్వమా దొరతనం చేస్తున్నది. తరువాత అమాయకులైన ప్రజలనుండి ఓట్లు కాజేయడానికి చేసిన ఉపన్యాసాలను ఎందుకు మీరు అమలు జరపరని అడుగుతున్నాను. ఏ రైతు అయినా మీ పరిపాలనలో సంతృప్తి చెందాడా ? ఏ రైతుకైనా మీరు న్యాయం కలుగజేశారా ? రైతుకు కావలసిన ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వారికి కావలసిన జీవిత అవసర వస్తువులు supply చేయడానికి ఎందుకు ముందుకు రాలేకపోతున్నారని అడుగుతున్నాను. కాని వారు పండించే ధాన్యం పై మాకు అధికారం అజ్మాయిషీ వుండాలి. కష్టపడి పండించి రైతు ఈ దేశంలో దొంగగా గుర్తించినంతకాలం ఈ దేశానికి మోక్షం, ముక్తి లేదని గుర్తించవలసిన అవసరం వుంది. ఈ దేశంలో కష్టజీవులకు, రైతులకు, చేతివృత్తులవారికి, గ్రామాలలో వుండే ప్రజలకు మీరు తగినటువంటి ప్రాతినిధ్యం యివ్వకపోతే వారు చాలా కష్టపడి పని చేస్తారు. వారు శ్రమించకపోతే కష్టపడకపోతే ఈ దేశానికి ముక్తి మోక్షం లేదనే విషయం ప్రభుత్వానికి తెలుసు. తెలిసి కూడ వారి విద్యుక్త ధర్మాన్ని గమనించకుండా వారిని దొంగలుగా చిత్రించడంతోపాటు, ఢిల్లీలో వున్నటువంటి ప్రణాళికా పెద్దలు చెపుతున్నటువంటి ఆలోచనల ప్రకారం పార్టీ సిద్ధాంతాలతో పని చేయాలనే తత్వంతో పోతున్నారే గాని మరొక విధానం కాదని నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా తమ తప్పులు తెలుసుకుని సక్రమమైన పంథాలో ప్రభుత్వ రథాన్ని నడిపించకపోయినట్లయితే మునుముందు పెద్ద సంక్షోభం ఏర్పడుతుందని, దానికి ప్రజలే జవాబు చెప్పవలసి వస్తుందని మనవిజేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—అధ్యక్షా, మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత యీ ప్రభుత్వం సాధించినదేమిటంటే—కె. జి. బియ్యం

రూపాయిన్నరకు అమ్మడం. దీనికి కారణమేమిటి ? ప్రభుత్వ పరిపాలనా విధానమే. శ్రీకాకుళం జిల్లాలోకొన్ని పనులు చేయించారు అవి ఎట్లా వున్నయో ఒక్కసారి గమనించండి. సంకిలి బ్రిడ్జి ఓపనింగ్ కాకముందే పోయింది. నతారిక ప్రాజెక్టు కూడా అట్లాగే అయిపోయింది. ప్రస్తుతం కలెక్టరాఫీసు వున్న భవనం వర్షం పడితే కారుతున్నది. తోటపల్లి రైట్ చానెల్ తీశారు. నీరు పారదు. వంశధార ప్రాజెక్టు ఫౌండేషన్ వేస్తామని పరిశీలనకొరకు అయిదులక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. కట్టిన ఇళ్లు వున్నాయి. అందులో కుక్కలు నక్కలు కాపుర ముంటున్నాయి. ఈ విధంగా డబ్బు దుర్వినియోగం చేస్తూ ప్రజలకు ఏ మాత్రం కూడా ఉపయోగం లేనివిధంగా ఖర్చు చేస్తూ ప్రతి సంవత్సరం డెఫిసిట్ అంటూ వుంటారు. ఎందుకు యీవిధంగా చేస్తున్నారు? కష్టార్జితం అయిపోతే జాగ్రత్తగా ఖర్చు పెడతారు. ప్రజల డబ్బుగదా. కావాలంటే డెఫిసిట్ అంటూ పన్నులు వేస్తూ వుంటారు. ఇది మన విధానం. అహంకారపూరితమైన యిటువంటి దుర్నిర్ణయాల వలన ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరగడం లేదు. వంశధార ప్రాజెక్టు నాలుగవ ప్రణాళికలోనైనా ఒక రూపాన్నివ్వవలసినదిగా కోరుతున్నాను. 62 ఎలక్షనుకు ముందు నందివాడవద్ద నాగావళి ప్రాజెక్టుకు ఫౌండిషన్ స్టోన్ వేశారు. దాని అతిగతీ కనుకున్నవారు లేరు ఆ తరువాత. ఎలక్షన్సు రాగానే ఫౌండిషన్ స్టోన్స్ వేయడానికి బయలుదేరుతారు. ఆ తరువాత వాటి ప్రసక్తే వుండదు. ఇది చాలా విచారించవలసిన విషయం.

హరిజనులకు ఇండ్ల స్థలాలు యిచ్చే విషయం వుంది. చాలాచోట్ల అలాట్ మెంటు జరుగుతున్నది. కాని లాభమేమిటి ? వారు కట్టుకోలేని స్థితిలో వున్నారు. అందువలన ఆ స్థలాలన్నీ బీడుపడి వున్నాయి. పంటలు పండించుకోడానికి రైతులకూ ఉపయోగపడడం లేదు. ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో వీరు వుండడం వలన వీరికి ఉపయోగపడడం లేదు. అందువలన ప్రభుత్వం కొంత గ్రాంటుకు యిచ్చి వారు యిళ్లు కట్టుకునేటందుకు సహాయపడవలసినదిగా కోరుతున్నాను. రోజు రూపాయి రూపాయిన్నర, రెండు రూపాయలు సంపాదించుకునేవారు కె.జి. బియ్యం రూపాయిన్నర పెట్టుకుని కొని వారింక ఏమి పెట్టి ఇళ్ళు కట్టుకుంటారు ? అందువలన యీ సహాయం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక ఇళ్లు కాలిపోయినవారిలో శిస్తుకట్టేవారు వుంటే వారికేమీ యివ్వనవసరం లేదనే జి.ఓ. వుందంటున్నారు. 30 సెంట్లు భూమి వున్నరైతు ఇల్లుకాలిపోతే మళ్లీ కట్టుకునే పరిస్థితిలో వుంటాడా ? అందువలన, రైతుయొక్క ఆర్థిక పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టుకుని యీ విషయం ఆలోచించాలి.

పంచాయితీ పరిపాలన వుంది. 1962 లోనో 63లోనో పీటిని విడదీయడానికి ఒక ఆక్టు చేశారు. ఒక్కొక్క పంచాయితీ క్రింద పది గ్రామాలకు పైగా వున్నవి. ఈ వసూళ్లన్నీ ప్రెసిడెంటు నిర్వహించడం కష్టంగా వుంది. చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ విషయం కూడా పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. ఇంక, పంటలు ఏవిధంగా పండినది విలేజ్ ఆఫీసర్సు లెక్కలు పంపించారు. స్వతంత్ర పార్టీ సభ్యులు, ఇతర అపోజిషన్ పార్టీల సభ్యులు అప్పట్లో ఉక్కు ఫ్యాక్టరీ సందర్భంగా

రిజైన్ చేశారు. చీపురుపల్లి తాలూకాలో పంట పూర్తిగాపోయింది. అప్పుడు డెప్యూటీ తహసిల్దారు మొదలైనవారు గ్రామాలకువెళ్లి గ్రామాధికారులతో మీరీవిధంగా పంటలు పూర్తిగా పోయాయని లెక్కలు వ్రాస్తే గవర్నమెంటు కష్టపడుతుంది కాబట్టి ఆరణాల పంటయినా వ్రాయండి అని అవన్నీ చింపేసి వేరే లెక్కలు తయారు చేశారు. పంటలు పోయినా, తహశీల్దార్లు, కలెక్టర్లు యీ విధంగా జోక్యం కలిగించుకుని గ్రామాధికారులు తయరుచేసిన లెక్కలను చింపేసి వేరే లెక్కలను ప్రభుత్వానికి పంపిస్తూవుంటే దీనినేమనాలని నేను అడుగుతున్నాను. ఇంక ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని అడుగుతున్నాను. ఇంక యీ విషయాలను గమనించేవారెవరని అడుగుతున్నాను. ఇలా వుంది మన పరిపాలనా విధానం.

ఇంక సర్వే సెటిల్మెంటు జరిపారు. ప్రభుత్వం యింకా ప్రజాస్వామ్యం అనీ, సోషలిజమనీ ఉపన్యాసాలు చెబుతున్నది కాని, వారు ఆచరణలో దానిని చేసేశారు. సర్వేవారు ఒకరి భూములు ఒకరికి వ్రాసేశారు. శిస్తులుకట్టే సమయం వచ్చేటప్పటికి ఒక్కొక్కరికి యాభై, వంద రెండువందలు యీ విధంగా వేసేశారు. ఎవరు కట్టాలో తెలియడంలేదు. ఇది చాలా విచారించవలసిన విషయం. అందువలన, తిరిగి రీ సర్వే జరిపించి సక్రమంగా చేయవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక, ఎరువుల పంపిణీ విషయమున్నది. ఎకరానికి 25 కెజీలు అంటారు. అధికోత్పత్తి చేయమంటారు. ఎట్లా సాధ్యమవుతుంది ? మంత్రాలకు చింతకాయలు రాల్తాయా ? ఎరువులు వెయ్యాలి; దుక్కి దున్నాలి, సరిగ్గా ఉడ్పులు ఊడ్చాలి, అప్పుడు పంట అధికంగా పండుతుంది. ఎరువులు లేకుండా పంట ఎక్కువ పండించాలి. ఎక్కువ పండించాలి అంటే పండుతుందా ? అని అడుగుతున్నాను. పంపిణీకి కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు యిస్తున్నారు. అక్కడ క్రెడిట్ లేదు. ఎక్కడనో అప్పుతెస్తాడు, దానితో ఆ బస్తాలు తెస్తాడు, ఇది మా సొసైటీ అంటాడు. బస్తాకు పది రూపాయిలకుపైన లాభం వేస్తాడు, అందులోనే వాడి ఖర్చులు, వాడి లాభం, హోల్‌సేల్ ఏజెంటుకు యిచ్చింది, వడ్డీ అంతారావాలని చూస్తాడు. ఇది లాభంలేదు. అందువలన తాలూకాకు మూడు నాలుగు ముఖ్యమైన సెంటర్సులో అగ్రికల్చర్ డిపార్టుమెంటుగాని, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్‌గాని డిపోస్ ఏర్పాటుచేసి ఎరువులు సప్లయ్‌చేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక సూపర్ బజార్ సుపర్ బజార్ అంటున్నారు యిదేమిటని చూడడానికి మేము వెళ్లాం. ఆ ముందురోజునే కిలో 2.50 పెట్టి బజారులో ద్రాక్ష కొన్నాం. అక్కడ మూడు రూపాయిలు యివ్వమన్నారు. ప్రజల డబ్బు వుంది గదండి, సొంపుగా ఒక మేడకట్టేశారు.

మిస్టర్ స్పీకర్:—ఆ ధర క్వాలిటీని బట్టి వుంటుంది.

శ్రీ చౌదరి సత్యనారాయణ :—బజారులో కొన్నదానికంటే యిక్కడ పండు చిన్నదిగా కూడా వుంది. ఆదర్శవంతంగా చేయాలంటే ప్రజలకు చవగ్గా అందజేయాలి. బజారులో కంటే ధరతక్కువగా వుండాలి. మంచి సరుకు అందజేయాలి.

మిస్టర్ స్పీకర్ :—పళ్లు, కూరగాయాలగురించి కాకుండా, పేటెంట్ ఆర్టికల్స్ ధరలు ఏవిధంగా వున్నాయో చూడాలి. పళ్లు, కూరగాయలు మొదలైనవి అయి నట్లయితే క్వాలిటీ డిఫర్ కావచ్చు. అందువల్ల పేటెంటు ఆర్టికల్స్ బజారులో ధర కంటె ఎంత తక్కువకు యిక్కడ దొరుకుతున్నాయో చూడాలి. అప్పుడు వ్యత్యాసం తెలుస్తుంది.

శ్రీ కె. గోవిందరావు :—ఒక్క మెడిసన్స్‌లోనే తేడా కనిపిస్తోంది. మిగతా వాటిల్లో చెప్పుకో తగిన తేడా కనబడుట లేదు.

మిస్టర్ స్పీకర్ :—అక్కడ మంచి సరుకు ఉండవచ్చును. క్వాలిటీని బట్టి, రుచిని బట్టి, freshness ను బట్టి ధరలలో తేడాలు ఉండవచ్చును.

న్యాయశాఖామాత్యులు (శ్రీ పి. వి. నరసింహారావు) :— ద్రాక్షలో కూడ Varieties ను బట్టి ధర తేడా ఉంటుంది.

శ్రీమతి టి. అనసూయమ్మ (తంబళపల్లి) :—తూకంలో తేడా ఉంటుంది. బయట మార్కెటులో అయితే అసలుకు $\frac{3}{4}$ weight మాత్రమే వస్తుంది.

శ్రీ చౌదరి సత్యనారాయణ :—మేము అన్ని రకాలు చూశాము. బట్టలు బయట కొన్నాము; సూపర్ బజారులోనూ కొన్నాము. బయట మార్కెటుకూ, ఇక్కడ ధరకూ తేడా కనిపించుట లేదు. ఇక్కడ యింతమంది ఉద్యోగస్థులనువేసి సూపర్ బజార్ స్థాపించి అమ్మేటప్పుడు బయటికంటే యిక్కడ లాభం ఏమిటి ? ఇటువంటివిపెట్టి బోలెడు డబ్బు ఖర్చు పెట్టి తప్పుడు పనులుచేసి డెఫిసిట్, అంటే ఏమి లాభం ? ఇటువంటివి చేయవద్దని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు)—అధ్యక్షా, నేను మొన్ననే మా విషయాల గురించి మనవిచేశాను. మా ఏజెన్సీ అంతకూడ కొండ మీద మెట్ట ప్రదేశములతో నిండి యున్నది. పల్లపు భూములు లేవు. దురదృష్టవశాత్తు గత రెండు సంవత్సర ములనుంచి సరైన వర్షాధారములేనందువల్ల నీటిపారుదల లేకపోవుటవలన పంటలు పాడైపోయినవి. ఇప్పుడు తిండి గింజలు కొరత అయి యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఏజన్సీ ప్రజలయందు ప్రత్యేకశ్రద్ధవహించి ప్రత్యేక నిధులనుంచి అయినా ధాన్యం కొని ఉచితంగా మంచి విత్తనాలను సప్లయి చేస్తారని మా ఏజన్సీ ప్రజల తరపున కోరుకుంటున్నాను. ఆ ప్రజలు కూలి పనులు చేసుకొని కాలక్షేపం చేసు కొందామన్నా పనులు లేకుండా ఉన్నవి. ప్లేయిన్సులో ప్రజలు ఏవో పనులు చేసు కొని బజారుకుపోయి వంట సామాను తెచ్చుకుంటారు. మా ఏజన్సీ ప్రజలు ప్రతి కుటుంబములేచిన తర్వాత అడవికివెళ్లి ఆకు, రొడ్డ తెచ్చుకుంటేనేగాని కాలక్షేపంకాదు. అడవికివెళ్లి అడ్డాకులుతెచ్చి ఆరపెట్టి, మెట్టలుగట్టి, పాడేరుకు తీసుకుపోయి, వారమున కొకసారి జరిగే సంతలో అమ్ముకొంటారు. కార్పొరేషన్‌కు అమ్ముకొని జీవనోపాధి చేసుకొంటారు. ఇప్పుడు ఏజన్సీ ప్రజలు కూలి పనులులేక యిబ్బందులు పడుతున్నారు. వారికి మంచి విత్తనాలు సేకరించి ఉచితముగా సహాయము చేస్తారని మనవిచేస్తున్నాను. వారు పూర్వంనుంచి కొండల ప్రాంతంలో నివాసులైయున్నందుకు రెండు మూడు

ఏళ్ళ క్రితం సర్వే అయినది. కాని యింతవరకు ఆ భూములకు పట్టాలు యివ్వలేదు. తొందరగా పట్టాలు యిప్పించే ఏర్పాట్లు చేస్తారని మనవిచేస్తున్నాను. మాకు సరైన రవాణా, టపాల్ సౌకర్యాలు లేవు. మా ఏజన్సీలో పాడేరు మెయిన్ విల్లేజ్‌గా యున్నది. అక్కడనుంచి head-quarter area మాడుగుల 24 మైళ్ళ దూరమున యున్నది. అందులో 18 మైళ్ళ దూరము ఘాట్ సర్వీస్, పాడేరువరకు బస్సు వెళ్లుతుంది. దోవలో రాయిగాని చెట్టుగాని పడిపోతే బస్సు ఆగిపోతుంది. టపాల్స్ విషయములో చాలా యిబ్బందులు ఉన్నవి. పాడేరులో తాలూకా ఆఫీసు, చిన్న మెడికల్ ఆఫీసు, సమితి ఆఫీస్, రెవిన్యూ ఆఫీసు ఉన్నవి. మాకు అందుబాటులో ఉన్న మాడుగులవరకు టెలిగ్రాం ఆఫీసు ఉన్నది. అక్కడినుండి 24 మైళ్ళ దూరములో ఉన్న పాడేరులోకూడా టెలిగ్రాం ఆఫీసు పెట్టించి సౌకర్యం కలుగ జేస్తారని మనవిచేస్తున్నాను. మా నియోజకవర్గము యించుమించు రెండువేల చదరపు మైళ్ల కలిగియున్నది. పాడేరులో ఉన్న మెడికల్ ఆఫీసు సక్రమంగా పనిచేయడం లేదు. సరియైన ఆఫీసర్సునుపెట్టి దానిని విస్తరింపజేసి, కనీసం 12 beds తో హాస్పిటల్ ఏర్పాటు చేస్తారని విన్నవించుకొంటున్నాను. ఆంధ్ర స్టేట్‌లో పాడేరు నియోజకవర్గం చాలా చివరలో ఉన్నది. ఇంతవరకుఉన్న మా ఎం. ఎల్. ఏలు; ఎం పి. లు యీ విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారో లేదో లేక మా· దురదృష్టముకొద్ది ప్రభుత్వం యాక్షన్ తీసుకొనుటలేదా, తెలియకుండా యున్నది. మా ప్రాంతం ఒరిస్సా బార్డరువద్ద యున్నది.

పాడేరుకు 8-10 మైళ్ళు దాటిన తరువాత తెలుగు మాట్లాడరు. నా తెలుగు వారికి అర్థంకాదు. మనకు అటు ఒరియా బార్డరుకు మధ్య నది ప్రవహిస్తున్నది. అక్కడ మాచ్‌ఖండ్ ప్రాజెక్టు నిర్మాణం చేశారు. ఎలెక్ట్రిసిటీ ఉత్పత్తి జరుగుతోంది. అక్కడ తయ్యారయ్యే విద్యుచ్ఛక్తి మా ఏజన్సీ ప్రాంతం అరుకు ఏరియామీదుగా శృంగవరపుకోట, విశాఖపట్టణం తీసుకువెళ్లతారు. అరకు మా పాడేరుకు 24 మై॥ దూరములో ఉంటుంది. కనుక అంత దగ్గరలోఉన్న మా పాడేరుకుకూడ ఎలెక్ట్రిక్ కరెంటు తెచ్చిపెట్టుతారని మనవి చేస్తున్నాను. అక్కడ గిరిజనులు, హరిజనులు ఉంటున్నప్పటికీ యీ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినప్పటినుంచి హరిజన్సుకు స్పెషల్ ప్రిఫరెన్సు ఇచ్చారుగాని, గిరిజనులకు లేకుండ ఉన్నది. హరిజనులకు ఆల్ ఇండియా లెవల్‌లో మినిష్టర్సుగాని ఉద్యోగస్థులుగాని కొంతమంది అయినా ఉన్నారు. గిరిజన్సు విషయంలో ఎవరు పైకి వచ్చినట్లు లేదు. నేను చెప్పిన విషయాలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని మా ఏజన్సీ ప్రజలను సౌకర్యములు చేకూరుస్తారని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా అక్కడఉన్న తిండి కొరతను తీర్చుటకు బియ్యమున్నా, ప్రత్యేక నిధులనుంచి అయినా కొంత ధాన్యం కొని ఉచితముగా విత్తనాలకు సహాయం చేయాలని విన్నవించుకొంటున్నాను. మా ఏరియాలో ఉన్న కోఆపరేటివ్ సొసైటీ ద్వారా అయినా బియ్యము రవాణా చేయించి ప్రజలకు ఉపాధి కల్పిస్తారని మనవి చేస్తున్నాను. ఇంతేకాకుండా తిండి కొరతకూడ ఉంది. మా ఊళ్ళో చిన్న కోఆపరేటివ్ సొసైటీఉంది. దానిద్వారా బియ్యం సప్లయిచేయించి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, మనకు విశేషంగా మానవ సంపద ఉంది. మనకున్న మానవ సంపదను సంపూర్ణంగా ఉపయోగించుకొన్నప్పుడు మన జాతీయ సంపదకూడ పెంచుకోడానికి అవకాశం ఉంటుంది. మనకు చాలా రంగాల్లో నిరుద్యోగం వ్యాపిస్తున్నది. ప్రధానంగా చదువుకొన్నవారిలో నిరుద్యోగం పెరుగుతున్నది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి హైస్కూల్సులో ఏటేటా ఒక లక్షమంది ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు వెడుతుంటే, అందులో 45 వేల మంది పాస్ అవుతుంటే, 55 వేల మంది తప్పుతున్నారు. రైతు కుటుంబంలో ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదువుకొన్న కుర్రవానికి నికరమైన ఉద్యోగం లభించకపోతే, అతడు పశువులకు గడ్డివేయటానికికూడ సిద్ధపడడు; పాలు తీయటానికికూడ సిద్ధపడడు. చేనేత పారిశ్రామికులలో ఎవరైనా చదువుకొన్నవారు—ఏస్.ఎస్.ఏల్.సి. తప్పినా, ప్యాసైనాకూడ—ఉంటే, వారు ఒక ఫోగు పెతకటానికికూడ పనికిరారు. ఈ విధంగా ఎస్.ఎస్.ఎల్.సి. లోపు చదివిన వారిలో, ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసైనవారిలో ఉద్యోగాలు దొరకనివారు యీ నాడు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉంటారు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజెస్ ఉన్నవి, వాటిలో రిజిష్టర్ చేయించుకొంటున్నాము సంఖ్య తేలుతున్నదని—చెప్పవచ్చును. అందులో ఉన్న సంఖ్య సరైనదికాదు. ప్రొఫెషనల్ కోర్సులు చదుపుకొన్నవారిలో కూడ—ఒక్క మెడికల్ కోర్సు చదువుకొన్నవారికి డాక్టర్ ఉద్యోగాలు వస్తున్నవి. ఇంజనీరింగ్ చదివి ఉద్యోగంలేక ఖాళీగా ఉన్నవారు. ఉన్నారు. బి.యస్ సి. ఎగ్రికల్చర్ 65 లో పాసైనప్పటికీ, ఇంతవరకు ఉద్యోగాలు దొరకటం లేదు. పాలిటెక్నికల్‌లో ఇంజనీరింగ్, మెకానికల్ చదివినవారు వేల సంఖ్యలో ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. ప్రభుత్వం ఏదో నెత్తిమీదకు వచ్చిన తర్వాత, ఉపద్రవమైన పరిస్థితి ఏర్పడిన తర్వాత ఆలోచించేదానికంటె— ముందుగనే ఇవాళ మన రాష్ట్రంలో చదువుకొన్న వారిలో వివిధ రంగాలలో ఏవిధంగా నిరుద్యోగంఉన్నది, యీ నిరుద్యోగ నివారణకు ప్రభుత్వం అనుసరించవలసిన విధానం ఏమిటీ, దానికి అనుగుణంగా మన ఎడ్యుకేషన్ విధానాన్ని తిరిగి ప్లాన్ చేసుకొనవలసిన అవసరం ఉన్నదా లేదా, అన్నది ప్రభుత్వం తీవ్రంగా పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలు ఉన్నవి. వీటన్నింటిని సమిష్టిగా వీకర్ సెక్షన్స్ అని అంటూ ఉన్నాము. వీరిని అభివృద్ధి చేయడానికి కొన్ని పథకాలు ఉన్నమాట యదార్థమే. అయితే వీరికి సహకార సంఘాలుపెట్టి, వారి ఆర్థిక పరిస్థితి బాగుచేయాలని చాలా కాలంగా ఆలోచనలో ఉన్నది. ఇవాళకూడ కొంత అందుకు ప్రయత్నం జరుగుతున్నది. ఇవాళ వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీటికోసం 1920 లో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి గుంటూరు, నెల్లూరు—యీ నాలుగైదు జిల్లాలలో ఒక వెయ్యి ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలు అని-పెట్టారు. ప్రభుత్వం తాలూకు భూములు ఏవైనా ఉంటే, ఆ భూములు వాళ్లకు కౌలుకు ఇవ్వటం, లేక వారికి పట్టాలు ఇచ్చి, వారికి నికరమైన వృత్తి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ఎపుడో 1920 సం. నుండి ఏర్పడిన దాదాపు వెయ్యి సంఘాలలో ఇవాళ కనీసం 250 సంఘాలకైనా నికరంగా భూమి కౌలుకు ఇవ్వటంగాని, లేక ఆ భూములు పట్టాలకు ఇచ్చిన సందర్భాలుగాని లేకుండా ఉన్నవి. లేబర్ కాంట్రాక్టు సొసైటీలు పెట్టారు. దీనిని కేంద్ర ప్రభుత్వం వారు చాలా ప్రోత్సాహమిస్తున్నారు. దీనికి ఎంతో సహాయం చేస్తామంటున్నారు.

ఈ కాంట్రాక్ట్స్ అన్నీ దళారీల చేతులలోకి పోతున్నాయి. పెట్టుబడిదారీ విధానాన్ని మనం ప్రోత్సహిస్తున్నాము. ఈ పెట్టుబడిదారీవిధానానికి స్వస్తి చెప్పాలనే ఆలోచనతో అక్కడి ప్లానింగ్ డిపార్టుమెంటువారు, సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు వత్తిడి చేస్తే, యీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసయిటీలు పెట్టారు. ఆ విధంగా పెట్టిన సంఘాలు ఇప్పటికి దాదాపు 300 వున్నవి. ఈ 300 సంఘాలలో 30 వేలమంది పైగా సభ్యులు వున్నారు. వీరికి ఏదో కన్ సెషన్ యివ్వాలని కూడ మన రాష్ట్ర ప్రభుత్వం ఒక జి. ఒ. పాస్ చేశారు. పదివేల రూపాయలలోపు వర్క్ అంటే, దానికి టెండర్స్ పిలవకుండా, ఆ సంఘాలకు యివ్వాలని జి. ఒ. పాస్ చేశారు. కాని, గత సంవత్సరం లెక్కలు చూస్తే. 28 లక్షల రూపాయల పనిపాట్లు మాత్రమే ఈ సంఘాలకు లభించాయి తప్ప, అంతకుమించి లభించలేదు. అంటే ఒక సంవత్సరంలో ఒక సభ్యునికి 95 రూపాయల పని మాత్రమే లభించింది. కాబట్టి మన ప్రభుత్వం చేసిన ఉత్తరువులు ఎందుకు అమలు జరగటంలేదో ఆలోచించవలసిన అవసరం ఉంది. రిక్షా పుల్లర్స్ సొసైటీలు ఉన్నవి. వారికి షెడ్స్ కావాలంటే, ట్యాక్స్ కావాలంటే, పలికే నాధుడు ఎవడూ లేడు. ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నవి. ఆ సంఘాల వారికి కావలసిన అవసరాలు తీర్చటానికిగాని, ఆ సంఘాలను క్రమంగా అభివృద్ధి చేయటానికిగాని సరయిన పథకాలు లేవు. అందువల్ల యీ వీకర్స్ సెక్షన్స్ సొసైటీస్ తాలూకు ప్రయోజనాలు, వారికి యివ్వబడే కన్ సెషన్స్ యివి సరిగా అమలు జరుగుతున్నాయా, లేదా — అనేది చూడటానికి, జిల్లాలెవెల్ లో, జిల్లాకలెక్టర్, కోఆపరేటివ్ డిప్యూటీ రిజిష్ట్రార్, పి. డబ్ల్యు. డి. అథారిటీస్, పంచాయతీ అథారిటీస్ — ఇలాంటి వారితో ఒక కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుచేసి, వారికి యిచ్చిన సదుపాయాలు అన్నీ పూర్తిగా ఇంప్లిమెంట్ చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని అర్థిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు తమకు నా కృతజ్ఞత తెలుపుతున్నాను,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇందాక నేను చెప్పింది గవర్నర్ గారి యింటికి వాడుకొనేది 65 వేల రూపాయలు ఇందాక 65 లక్షలు అన్నట్లు వినబడింది, 65 లక్షలుకాదు, 65 వేల రూపాయలు; 65 వేల రూపాయలు ఖర్చుపెట్టటం కూడ ఎక్కువే.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, మళ్ళీ చాలా విషయాలుగురించి సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. ఆదిలాబాద్ జిల్లా విషయం. విశాఖ జిల్లాలోని మాడుగుల ప్రాంతంగురించి, అక్కడ ఉన్న బాక్ వర్డ్ నెస్, అక్కడ కావలసిన అవసరాలుగురించి రామకుమారిదేవిగారు, తదితర గౌ. సభ్యులుచెప్పారు. చిట్టినాయుడు గారు నాగావళి విషయం. ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాలనుగురించి చెప్పారు. చాలా సంతోషము. మంచి చక్కని ఉపన్యాసం చేసినారు. ముఖ్యంగా ప్రగడ కోటయ్య గారు చెప్పిన విషయం ఆలోచించవలసిన విషయమే. వీకర్ సెక్షన్స్ కు- ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీలవారికిగాని, వాషర్ మెన్ సొసైటీలవారికిగాని, ఎందుకు ప్రభుత్వ ఉత్తరువులు అమలు కావటంలేదు? మన ప్రాజెక్టులు ఎగ్జిక్యూట్ చేసేచోట్ల యీ లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలవారికి ఎక్కువ సహాయం చేయాలనే దృష్టి మనకు ఉన్నది. అదికూడ ఎందుకు ఇంప్లిమెంట్ కావటంలేదని వారు అంటున్నారు. వారు చెప్పినట్లు

ఏదయినా ఒక కమిటీ వేసి ఆలోచించవలసిన విషయం ఉన్నదని నేను కూడ ఒప్పుకొంటున్నాను. దానినిగురించి కొద్దిరోజుల్లో మిత్రులతో మాట్లాడి - దాని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని మనవిచేస్తున్నాను. గోపాలకృష్ణయ్యగారు సెంటర్ విషయం చెప్పారు. వారితో నేను ఏకీభవించినా, ఏకీభవించకపోయినా, ఒక మాట మాత్రం అవసరము.

The state's resources must be consistent with the responsibilities which the State Government has towards its people. It is not a question of power; it is a question of an agency having adequate resources to fulfil its commitments to go through its avocations. ఇది చాలా అవసరము. నేను యిదివరకే మనవిచేశాను. కాన్‌స్టిట్యూషన్‌లో ఏవో కొన్ని పెట్టారు. అపుడు ఈ ప్లానింగ్ కమీషన్ లేదు. ఇపుడు స్టేట్స్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అన్నీ అప్పుడు దృష్టిలో లేవు. అందుకని ఇది ఏదో ఒకరికి అధికారమా?—ఈ అధికారం అనేటటువంటిది—

It is not sharing of power; it is sharing of responsibility, and to meet that responsibility, you must have necessary resources.

My attempt has always been, Sir, to say that peopleis work in this country must be carried on efficiently. That is the primary obligation of all Governments and to carry this people is work through some agencies, there are Central Government, State Government and local agencies. There are responsibilities also fixed. Consistent with the responsibilities, the financial obligation should be readjusted This is the plea that I have made before—not now, Sir, but more than six or seven months ago—and if I do so again it is not with a view to grabbing any power. There is no question of power here; it is a question of delivering the goods. Which agency can deliver the goods in the quickest time possible and in the most efficient manner possible? That is the first question. If there are things which the Central Government feels they can discharge quickly, all right, let them have it; I have no objection. If there are certain things which the State Government will have to tackle or discharge their responsibilities, the State Government must have the necessary wherewithal. Therefore, Sir, that is my view-point. As I have already said before and I say it again, I want the Centre to be strong, very strong–there is no doubt about that—to keep intact the integrity of this country. To give this country security, they must have necessary power, more than the necessary power; I have no doubt in my mind about it. But strength does not lie, as I have said elsewhere, in merely asking the State Governments to run to Delhi every now and then for every small thing. The strength of a country or the strength of a Government lies in how quickly and how efficiently you carry through the work so that the benefits could reach the poor in the shortest time possible. That is the point and towards that end all of us must work. It is not a question of conflict. There is no conflict here. What is the conflict? There is no Centre–State conflict. There is no conflict at all. The only idea is to readjust our responsibilities and reasources.

Thank you.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1967, be read a first time".

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move.

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1967, be read a second time".

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1967, be read a second time".

The motion was adopted.

CLAUSES 2 & 3

Mr. Speaker :- The question is :

"That Clauses 2 and 3 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 and 3 were added to the Bill.

SCHEDULE

Mr. Speaker :- The question is :

"That the Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

CLAUSE 1

Mr. Speaker :- The question is :

"Clause I do stand part of the Bill."

The motion was adopted.

That Clause I was added to the Bill.

LONG TITLE

Mr. Speaker :- The question is :

"That Long Title do stand part of the Bill."

The motion was adopted.

Long Title was added to the Bill.

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1967, be read a third time"

Mr. Speaker :—The question is ;

"That the Andhra Pradesh Apropriation (Vote on Account) Bill, 1967, be read a third time."

The motion was adopted.

## THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1967.

Mr. Speaker :- The question is :

"That the Andhra Pradesh Appropriation Bill 1967, be read a first time."

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation Bill, 1967, be read a second time."

Mr. Speaker :- The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1967, be read a second time."

The motion was adopted.

### CLAUSE 2

Mr. Speaker :- The question is :

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

### SCHEDULE

Mr. Speaker :- The question is :

"That the Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

### CLAUSE 1

Mr. Speaker :— The question is :

" That Clause I do stand part of the Bill "

The motion was adopted.

Clause I was added to the Bill.

### LONG TITLE

Mr. Speaker :— The question is :

" That Long Title do stand part of the Bill. "

The motion was adopted.

Long Title was added to the Bill.

Sri K. Brahmananda Reddy :— Sir I beg to move :

" That the Andhra Pradesh Appropriation Bill, 1967, be read a third time. "

Mr. Speaker :— Motion moved.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, ఆలూరులో మంచినీరులేక చాల అవస్థలు పడుతున్నారు. It is a matter of urgent importance. దాదా 24 గ్రామాలకు మంచినీళ్లు కరువు అయినాయి. ఇప్పుడే letter వచ్చినది. ముఖ్యమైన

విషయం; యిదివరకుకూడ చాల బాధపడ్డారు కొన్ని కోట్ల రూపాయలు Appropriation Bill ద్వారా p ss చేయించుకున్నారు. 40 లక్షల scheme దానిలో include చేసి మంచినీటి వసతి కలిగించాలని చెపుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నిన్న గోవిందదాస్‌గారు చెప్పినారు. నిన్న legislative council లో గౌరవసభ్యులు raise చేసినారు. I had n opportunity to know what it is in a detailed manner yesterday. 29 గ్రామాలకు రూ. 58,50,000 కు scheme తయారుచేసి కేంద్రప్రభుత్వానికి పంపించినాము. ఆ ప్రాంతంలో ప్రతిసంవత్సరము మంచినీళ్ళు లేకపోవడము, కొన్నివేల రూపాయలు ఖర్చుపెట్టి లారీలలో నీరు కొంతవరకైయినా supply చేసే ఏర్పాటు ఉన్నది. గత కొన్ని సంవత్సరాలుగా supply చేస్తూ ఉన్నాము. పోయినసంవత్సరం ఎక్కువగా ఖర్చుపెట్టవలసి వచ్చినది. ఫరవాలేదు. గత మూడుఏండ్లలో రూ. 1,30,000 లు ఖర్చుపెట్టినాము .That is nothing much. మేము కేంద్రప్రభుత్వాన్ని press చేస్తున్నాము. నిన్న మా మినిస్టరుగారు చెప్పిన statement. ను బట్టి నాకు తెలిసినది ఏమిటంటే — కేంద్ర ప్రభుత్వం నుంచి డిప్యూటి డైరక్టరుగారు వచ్చినప్పుడు వారితో మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చినారు. We will try to expedite. But the point is it becomes very difficult under the existing situation to meet that expenditure from our own resources. We appreciate the hardship caused to the people there and we will try to persuade the Government of India to agree to the scheme. It is very important. I fully realise the urgency of the matter, let alone the importance and, therefore, the Government will leave no stone unturned to help this scheme go through.

శ్రీ పి. సుబ్బయ్య :— Temporary గా లారీలతో Water supply చేస్తారా ?

Sri K. Brahmananda Reddy :— That of course we will have to go through.

Mr. Speaker :— the question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1967, be read a third time."

The motion was adopted.

Mr. Speaker :— The House is adjourned to meet again at 8-30 a. m. tomorrow morning.

The House then adjourned till Half-past Eight of the Clock on Saturday, the 1st April, 1967.

---